మెషినరీ
కళాత్మక నరీ, చాక్ స్టిక్ మోల్డు, బిస్కట్లు, కళర్ల కట్టింగ్, మొదలైన వాటికి మేము మెషినరీ తయారు చేయుదుము మీకు కావలసినవాటికి వివరములను తెలుపండి.
జాబులు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.
Record Engineering Works,
1st Pathan Street, Bombay 4

ఆంధ్రపత్రిక

317312

చెరకు దిండు మెషినరీ
కొరకు మమ్ము సంప్రదింపుడు
రాం నారాయణ్ బెనర్జీ అండ్ సన్
పోర్ట్ ప్రొప్రయిటర్లు:
మదన్ మోహన్ బెనర్జీ పుత్రులు
సదానంద బెనర్జీ అండ్ బ్రదర్సు,
40, మరుమూరన్ పాత్ బారక్‌పోర్ 24 పరగణాలు, చెరకు గడలు, దిండు మెషినరీ, వాటి భాగములు తయారుచేయు పేర్కొనిన స్థలమ సంస్థ
బయట ఆర్డర్లు శీఘ్రముగాను శ్రద్ధగాను గమనింపబడును

The Andhra Patrika, Madras. | Regd No. M 1118 Vol 35 No. 303 SATURDAY 5th FEBRUARY 1949 వెల ఒక అణా | Founder: K. Nageswara Rao

మోక్షం కొరకు మాతృదేశానికి గియానా భారతీయుల యాత్ర

డర్బాన్, ఫిబ్రవరి 3. గంగా నదిలో పాపములను కడిగివేసుకొని, ఆ పైని తమ మాతృదేశమునందు మరణించి మోక్షప్రాప్తి నొందు ఉద్దేశముతో బ్రిటిష్ గియానాను 800 మంది వృద్ధభారతీయులు భారతదేశమునకు తిరిగి వెళ్లుచూ, నేడు డర్బానులో మకాముచేసిరి.

వీరందరు బ్రిటిష్ గియానాలోని చెరకుతోటలలో పనిచేయుటకు గాను దాదాపు అర్ధశతాబ్ది క్రితము భారతదేశమునుండి వచ్చినవారు.

ప్రస్తుతము భారతదేశము ఆహార కొరతలు మొదలగు అనేక ఈతి బాధలలో నున్నది. కనుక ఇప్పుడు మాతృదేశమునకు తిరిగి రావద్దని ఈ వృద్ధులకు భారత ప్రభుత్వము సలహా నిచ్చినది

కాని వీరు, తమ్ము లోగడ ప్రభుత్వము గియానాకు సంపు సందర్భమున జరిగిన కార్మిక ఒడంబడికలో ఇట్టి పునరాగమనమునకు అనుమతి యొసంగబడునని వాగ్దానము చేసియున్నదనియూ, అందుచే తాము రాకతప్పదనియూ తెల్పిరి

"భారీ ఎత్తున నీటిపారుదల సౌకర్యాలు కలిగించడం అవసరం"

ఆహారకొరతను తీర్చడానికి అదొక్కటే మార్గమని శ్రీజయరాం దాస్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: నేడు అధినివేశ శాసనసభలో అధికాహారోత్పత్తి ప్రయత్నములు విఫలమగుటకు గల కారణములు విచారించి, ఈ ప్రయత్నములు సఫలమొనరించు సూచనలు చేయుటకుగాను ఒక కమిటీని నియమించవలెనని డా॥ మనమోహనదాసు అనధికార తీర్మానము ప్రతిపాదించగా దానిపై చర్చ జరిగెను. ఈ చర్చ రేపు కూడ సాగగలదు.

మాంసాహారము సరళరాహిత్యము హోటళ్ళలో, భోజనగృహములయందును పరి అన్నము నిషేధించవలెనని అల్ కె. ధ్యా మరియొక తీర్మానము ప్రతిపాదించెను

డా॥ మనమోహనదాసు తన తీర్మానమును ప్రతిపాదించుచు ఇట్లు చెప్పెను "భారత ప్రజానీకమునకు ఆహారమందచేయుటకు మన్య భారత ప్రభుత్వము పెద్దనియున్నది. జనసంఖ్య పెరుగుచున్నది కావున మనుష్యుయు తీవ్ర తరమగుచున్నది. జనాభా లెక్కలను బట్టి 1931 నుండి 1941. వ్రాటికి ఇండియా జనసంఖ్య కోట్లు పెరిగెను జనసంఖ్య హెచ్చినంగుగా ఆహారోత్పత్తి హెచ్చలేదు ఆహారోత్పత్తి ఉద్యమము కొంతచినను సమస్యను పరిష్కరించజాలదు. కావున, సాధ్యమైనంత త్వరలో యాకు ఆహార స్వయంపుష్టి సాధ్యపడుటకుగాను ప్రభుత్వము, తగిన చర్చలు ఆధునిక శాస్త్రపద్ధతులపై పని ప్రారంభింపవలెను. ఆహారోత్పత్తి పెంచదలచిన పేదరైతుల కష్టములు తొలగించుటకు చర్యలు చేయవలెను."

డా॥ కె నిధ్యా తన తీర్మానమును సమర్థించుచు ఇట్లు చెప్పెను "మాంసాహారులు హోటళ్ళలో వరి అన్నము తినినచో, వరి అన్నము పైమాత్రమే మనవారికి ఏటా కనీసము రెండు మిలియన్ల టన్నుల బియ్యము అందును. మంచి సూచన మరియైనచేయు ఈ సూచనను తాను వేయకాని ఏడాదొకటి ఆరంభించుటకు. సర్వత్రా మంత్రులును, ప్రజలు సహకారమగుట కనిపించుచు ఫలితము కనిపించదు ఆహారోత్పత్తి హెచ్చించుటకు ప్రభుత్వము చర్యలు సాగించవలెను అధికోత్పత్తి ఉద్యమమేమైనదో స్వయం రాష్ట్రీయ సమస్య అనియు, జీవనతిగల పంజాబు, సింధు దేశము కోల్పోయెననియు లేదు ఈవిషయమంద రెచ్చి చెప్పవలసినపాకు ఇదేనా? పలసినది, ఈ 18 నెలలకాలలో ఉత్పత్తి హెచ్చించుటకు చేసెనను నది సభ్యులు విపక్షము ప్రభుత్వమువారు అర్థంలైన నివేదికలను, అంకెలు ఈ 18 మాసములలో గల బంజరుభూమి పాగు మేము తెలియుగోరు విషయమై అప్పటప్పట చర్చలు చేసినచో రాష్ట్ర

(పేజీ చూడుడు)

చాంగ్ కైషేక్ సతికి అమెరికాలో ఉద్యోగం

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 3. చాంగ్ కైషేక్ సతి, అమెరికాలో యేదైన ప్రయోజనకరమైన వ్యాపృత్తియందు ప్రవేశించుటకు ప్రయత్నించుచున్నది అమెరికన్ పౌరసత్వమును సంపాదింపవలయునని ఆమెకు అభిలాష యున్నది

ప్రస్తుతము కొలది వారములుగా ఇంటికొరకు ప్రయత్నించుచున్నది, బోస్టన్ న్యూయార్కుల మధ్యనున్న వెలెస్లీ మహిళా కళాశాలయందు ఉద్యోగమును స్వీకరించుటకు ఆలోచించుచున్నది.

సంధి సంప్రతింపులకు చైనా కమ్యూనిస్టుల సమ్మతి

పీపింగ్‌కు రేపే ప్రభుత్వ రాయబారవర్గ ప్రయాణం

షాంఘై, ఫిబ్రవరి 4: ఆక్టింగ్ జనరల్ లీట్సంగ్‌జన్ 5 గురితో కూడిన ఒక శాంతి రాయబారవర్గమును నియమించియుండెను. ఈ రాయబారవర్గమువారు పంపిన లేఖకు చైనీస్‌కమ్యూనిస్టులు అనుకూలమగు సమాధానము పంపిరనియు, శాంతి రాయబారములను సాగించుటకై ఈ రాయబారవర్గమువారు ఆదివారము నాడు యిచ్చటినుండి పీపింగ్ వెళ్లెదరనియు పత్రికలు ప్రకటించినవి. ఈ వార్తలను యెవ్వరు ధృవపరుపలేదు.

తన రాయబారవర్గము పీపింగ్‌లో అనుసరింపవలసిన కార్యక్రమము విషయమై రాయబారవర్గ నాయకుడగు ఈరన్, (వయస్సు 78) జనరలీ స్వకీయ రాయబారితో చర్చించెనని వార్తలు తెలుపుచున్నవి (పి. టి. ఐ)

శాంతికి చైనాఅధ్యక్షుని తీవ్ర ప్రయత్నాలు

నాంకింగ్, ఫిబ్రవరి 3. కమ్యూనిస్టులతో సంధికుదుర్చుకొని వచ్చుటకై నాంకింగ్ నుండి ప్రజల తరఫున ఒక అనధికార రాయబారవర్గము పోమవారంనాడు నానంలో పీపింగులో దిగనిచ్చుటకు అనుమతి ఇవ్వనందున, రాయబారులు విఫల మనోరథులై మళ్లీ నుండి మరలివచ్చిరి.

ఏ విధానికి కిందని ప్రముఖ పౌరులతో ఇంకో రాయబార వర్గమును గూర్చి పీపింగుకు మళ్ళీ వెళ్లటానికి ప్రయత్నించవలసిందని తాత్కాలికాధ్యక్షుడు లీట్సుంగ్ కెన్ తనకు ఉత్తర్వు ఇచ్చెననీ, ఇందుకు తాను అంగీకరించాననీ, రాయబారవర్గము యొక్క నాయకుడు డా॥ పోర్టీస్ ప్రకటించెను

ప్రభుత్వం చేయుచున్న శాంతి విజ్ఞప్తులకు కమ్యూనిస్టు నాయకుడైన మావోత్సేటుంగ్ వద్దనుండి త్వరితంగా సమాధానం రప్పించడమే ఈ రాయబారవర్గం చేయవలసినపని డా॥ పోర్టీస్ పీపింగ్‌కు మళ్ళీ ఏ తేదీన బయలుదేరేదీ ఇంకా తెలియదు సంధిప్రయత్నాలను తీవ్రతరం చేయడానికి ప్రభుత్వ పక్షాన కృషి జరుగుతున్నదని తెలియుచున్నది.

యాంగ్ట్సీనదిని పాడుసునా కమ్యూనిస్టు సైన్యములతో ప్రతిఘటన సాగించుటకు ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నదని విశ్వసనీయంగా తెలియవచ్చెను కమ్యూనిస్టులు యాంగ్ట్సీనదిదాటివచ్చి నాంకింగ్

(8-వ పేజీ చూడుడు)

బ్రిటనుకు రష్యా 250 కోట్లపౌనులుబాకీ

యుద్ధాత్పూర్వపు ఋణం

లండన్, (కెబుల్ ద్వారా) ద్వితీయ ప్రపంచ సంగ్రామమునకు పూర్వము జరిగిన లావాదేవీలలో సోవియెట్ రష్యా బ్రిటిషు ప్రభుత్వమునకు, బ్రిటిషువ్యక్తులకు మొత్తము 250 కోట్ల పౌనులకుమించి ఋణపడివున్నది ఈ ఋణమును ఇంకనూ రష్యా తీర్చవలసేవున్నది ప్రస్తుతము రష్యా ఆధిపత్యమునవున్న తూర్పు యూరప్ రాజ్యములనుండి ఇటీవిధమైన బాకీల క్రింద 9 కోట్ల పౌనులు బ్రిటనుకు రావలసి వున్నవి. (పి ఐ ఎస్)

రోడ్స్‌దీవిలో సంధి సంభాషణలు

ఈజిప్టుతో బాటు పాల్గొనవలసిందని మిగత అరబ్‌రాజ్యాలకు డా. బంచ్ ఆహ్వానం

రోడ్స్, ఫిబ్రవరి 3. ఇజ్రాయిల్‌తో జరుగుతున్న సంధిరాయబారములలో పాల్గొనవలసిందని మరో 6 అరబ్ రాజ్యములకు తాను ఆహ్వానమంపితినని ఐక్యరాజ్యసమితి తాత్కాలిక మధ్యవర్తి డా॥ రాల్ఫ్‌బంచ్ నేడిక్కడ ప్రకటించెను.

పదిరోజుల్లో సంధిరాయబారములు ఉపక్రమించుటకు సిద్ధముకావలసిందని ఈ ఆహ్వానములో విజ్ఞప్తిచేయడం అయినది. ఇజ్రాయిల్‌తో ఎవరికివారు ప్రత్యేకంగా సంప్రతింపులు జరపవలెనా లేక అరబ్ రాజ్యాలన్నీ కలసి రాయబారములు సాగించవలెనా అన్న విషయం అరబ్ రాజ్యాల అభీష్టానికే వదలివేయబడుతుందని బంచ్ విస్పష్టపరచెను.

కొత్తగా ఆహ్వానింపబడిన రాజ్యముల పేర్లు ఇవి —సిరియా, ట్రాన్స్‌జోర్డాన్, ఇరాక్, సౌదీ అరేబియా, లెబనాన్, యెమెన్ ఈజిప్టుతోబాటు ఈ 6 రాజ్యములు కూడా అరబ్ లీగులో సభ్యులే ఇజ్రాయిల్ ప్రతినిధులు కొత్తగా ఆహ్వానింపబడిన ఈ 6 రాజ్యములలో కూడా సంధి రాయబారములు జరుపుటకు సిద్ధముగా ఉన్నారు కాని అరబ్ రాజ్యములలో ఏదీ మధ్యవర్తి ఆహ్వానాన్ని స్వీకరించినట్లు ఇంతవరకూ వర్తమానం రాలేదు ట్రాన్స్‌జోర్డాన్‌రాజు అబ్దుల్లా ఇరాక్ రీజెంటు అయిన అబ్దుల్ ఇల్లాను గతరాత్రి ఎడారిలో ఒక సంకేత స్థలంలో కలుసుకొని సంధి రాయబారముల విషయం చర్చించెను మధ్యవర్తి ఆహ్వానాన్ని తక్షణమే స్వీకరించవలెనని అబ్దుల్లా ఇరాక్ రీజెంటుతో నొక్కి చెప్పెనని డెమాస్కస్‌లో చెప్పుకొనుచున్నారు.

మధ్యవర్తి ఆహ్వానం మొదట అరబ్‌లీగు రాజ్యాలన్నీ కలిసికట్టుగా ఒకే విధానం అవలంబించడం యుక్తం అన్న ఉద్దేశ్యంతో, సిరియా తోటి అరబ్ రాజ్యాలతో ఈ విషయమై సంప్రతింపులు జరిపిందని డెమాస్కస్‌లో ఒక ప్రభుత్వ ప్రతినిధి చెప్పెను

ప్రస్తుతం ఇక్కడ ఈజిప్టు ఇజ్రాయిల్‌లకు జరుగుతున్న రాయబారములగూర్చి ఆహ్వానపత్రంలో ఈ ప్రస్తావన వున్నది "ప్రారంభదశలో రాయబారములు చక్కచక్కా సాగిపోయినవి, కొన్ని ముఖ్యవిషయములపై ఏకాభిప్రాయంకూడా కుదిరింది.

(8-వ పేజీ చూడుడు)

రష్యాతో సమాలోచనలు అసంభవం

స్టాలిన్ సూచనలకు అచిసన్ సమాధానాన్ని సమర్థిస్తూ అమెరికా అధ్యక్షుని ప్రకటన

సోవియట్‌ప్రధాని వాషింగ్‌టన్ వస్తే అతిథిసత్కారానికి లోటేమీ ఉండదట

వాషింగ్టన్, ఫిబ్రవరి 3. ప్రపంచశాంతి ఒడంబడికగూర్చి చర్చించుటకై తానూ స్టాలినూ—తాము ఇద్దరుమాత్రమే—ప్రత్యేకంగా సమావేశం కావలెనన్న ప్రతిపాదనను అధ్యక్షుడు ట్రూమన్ నేడుతిరస్కరించెను పోలెండులోగాని జెకోస్లొవాకియాలోగాని, రష్యాప్రధాని మొన్న సూచించిన స్థలాలలో దేంట్లోగాని తాను ఈ పని మీద స్టాలిన్‌ను కలుసుకొనజాలనని అధ్యక్షుడు స్పష్టీకరించెను.

స్టేట్ కార్యదర్శి డీన్ అచిసన్ స్టాలిన్ ప్రతిపాదనలకు నిన్న ఇచ్చిన సమాధానం కూలంకషంగానూ సంపూర్ణంగానూ ఉన్నదనీ, అచిసన్ తనతో సంప్రతించిన మీదటనే ఈ ప్రకటన చేసెననీ అధ్యక్షుడు ట్రూమన్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పెను.

రష్యాతో ఈ విషయాలమీద విడిగా సంప్రతింపులు జరపడం అనేది అసంభవమని ట్రూమన్ స్పష్టీకరించెను ఐక్యరాజ్యసమితితో నిమిత్తంలేకుండా దానికి చెలువల రష్యా సంభాషణలు జరుపదలచినట్లయితే, మిగతారాజ్యాలు పాల్గొన్నా అమెరికామాత్రం పాల్గొనడమని అధ్యక్షుడు అనెను.

"1945 లో పాట్స్‌డామ్ సమావేశం జరుగుతున్న రోజులలో, స్టాలిన్‌ను వాషింగ్టన్‌కు ఒకసారి రావలసిందని ఆహ్వానించితిని. ప్రధాని స్టాలిన్ వాషింగ్టన్‌కు ఎప్పుడు విచ్చేసినా ఆయనను స్వీకరించి సత్కరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను మీఆహ్వానాన్ని అనుసరించి వాషింగ్టన్‌కు ఘలూనారోజున వస్తానని చెబుతూ స్టాలిన్ నాకు ఉత్తరంవ్రాయలేదు. ఇటువంటిఉత్తరం ఏదైనావస్తే వెంటనే మిస్టర్ ట్రూమన్‌ను పిలిచి, దానున్న ప్రముఖ అతిథిగౌరవం అతిథిభవనం సిద్ధం చేయించమని చెబుతాను" శాంతి ఒడంబడికపై సమాలోచనలు జరుపుటకు తానూ ట్రూమనూ 'సమావేశం' కావలెనని ప్రతిపాదించుచూ స్టాలిన్ ఈవారం ఒకవార్తా సంస్థ ప్రతినిధికి టెలిగ్రామ్ పంపియుండెను, ఈ టెలిగ్రాంలోని అంశాలగూర్చి వివరంగా వ్యాఖ్యానం చేయడానికి ట్రూమన్ నిరాకరించెను.

"స్టాలిన్ అలాస్కాకువస్తే, మీరాయనను ఆక్కడకువెళ్ళి కలుసుకుంటారా?" అని ఒక పత్రికా విలేఖరి ప్రశ్నించగా అందరూ గొల్లుమని నవ్విరి, అధ్యక్షుడు ట్రూమన్‌కూడా అందరితో కలిసినవ్వెను.

శాంతికొరకూ ప్రపంచసమస్యల పరిష్కారంకొరకూ భగవంతుణ్ని ప్రార్థించగలందులకై ఒక జాతీయ ప్రార్థనదినం ఏర్పాటు చేయకూడదా అని ఒక పత్రికా విలేఖరి ప్రశ్నించగా, ప్రత్యేకంగా ఒకరోజు ఎందుకూ, అన్నిరోజులూ అట్టి జాతీయ ప్రార్థనాదినాలుగానే పరిగణించబడవలెనని ట్రూమన్ సమాధానమిచ్చెను.

పాకిస్తాన్‌కు నైజాం ఇచ్చిన ఋణపత్రాలు

నకలుపత్రాలు జారీచేయడానికి శాసనం

శాసనసభలో సర్దార్ పటేల్ బిల్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4. ఈవేళ భారత అధినివేశ శాసనసభలో, రెండు కొత్త బిల్లులు ప్రతిపాదింపబడినవి మొదటిది హైదరాబాద్ ప్రభుత్వం లోగడ పాకిస్తాన్‌కు బదిలీచేసిన భారత ఋణపత్రములకు నకలు ఋణపత్రములను జారీచేయగల అధికారమును రిజర్వుబ్యాంకుకు కల్పించుటకు ఉద్దేశింపబడినది. దీనిని ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్‌పటేల్ ప్రతిపాదించెను

రెండవది. ఆర్థికశాఖా మంత్రి జాన్‌మత్తై ప్రతిపాదించిన బిల్లు.

నకలు ఋణపత్రములను జారీచేయుటకు రిజర్వుబ్యాంకుకు అధికారములు కల్పించుచూ, లోగడ భారత గవర్నర్ జనరల్ ఆర్డినెన్సు జారీచేసెను ఈ ఆర్డినెన్సుకు శాసనరూపమిచ్చుటే సర్దార్ పటేల్ ప్రతిపాదించిన బిల్లు ఉద్దేశ్యం.

మరణసుంకముల విధి బిల్లు

సెలెక్టుకమిటీ నివేదిక సమర్పణకు మార్చి 4 దాకా గడువు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4. రాష్ట్రములలో, మరణసుంకములను విధించుటకు వసూలుచేయుటకు, కేంద్ర ప్రభుత్వమునకు అధికారము కల్పించుటకు ఉద్దేశింపబడినవి బిల్లుపై సెలెక్టు కమిటీ నివేదికను సమర్పించుటకు మార్చి 4 వ తేదీ వరకూ గడువు యిచ్చింపవలెనని, ఆర్థికశాఖా మంత్రి జాన్‌మత్తయి సూచించగా, అందుకు అధినివేశ శాసనసభ నేడు అంగీకరించెను.

సింధుప్రధాని రాజీనామా

కరాచి, ఫిబ్రవరి 4 సింధుశాసనమునకు ప్రధాన మంత్రిగానున్న నూర్ ఇల్లాబక్షీ నేడు తనపదవికి రాజీనామా నిచ్చి, రాజీనామా పత్రమును గవర్నరుకు దాఖలు చేసుకొనెను

సౌందూర్ సంస్థానపు ఖనిజసంపద

మాంగనీస్, ఉకు, పోతఇనుము తయారీ చేయవలెనని భూగర్భశాఖ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3: బళ్లారి జిల్లాలోని సౌందూర్ సంస్థానంలో అపారమైన ఇనుము, మాంగనీస్ గనులు ఉన్నవనీ, కాని ఇంతవరకూ జలోద్భవ విద్యుచ్ఛక్తి లభించక పోవటంవల్ల వృథాగా పడి ఉన్నవనీ జియలాజికల్ సర్వే(భూగర్భ పరిశోధన) వారి నివేదికవలన తెలుస్తున్నది.

ఈ గనులలో లభ్యమవుతున్న ఇనుము, మాంగనీసులతో మాంగనీస్ ఉక్కు, పోతఇనుములను తయారు చేయించుటకై కర్మాగారాలను నెలకొల్పటం అవసరమనీ, కొన్ని ముడిపదార్థాలను మైసూర్, హైదరాబాదులనుండి తెప్పించుకుని భారీఎత్తులో రంగుల పరిశ్రమనుకూడా నెలకొల్పవచ్చునని ఆనివేదికనూచించినది

సౌందూర్‌లో ఇంకా లభ్యమయే మాంగనీస్‌మట్టి మొత్తం 25 లక్షల టన్నులు ఉంటుందని అంచనా వేయబడినది ఈ గనులు 1905 సం॥ నుంచీ పని చేయబడి ముడిమట్టి యూరపుకు ఎగుమతి చేయబడుతున్నది 1927-46 సం॥ల మధ్య 17 లక్షల టన్నుల ముడిమట్టి ఆ విధంగా ఎగుమతి అయినది ఇక్కడ లభించగల ఇనుపమట్టి 18 కోట్ల టన్నులు ఉంటుందని అంచనా వేయబడినది. ఇవిగాక బంగారు, రాగికూడా ఇక్కడ స్వల్పంగా కనిపించినవి ఈ లోహాలేగాక ఎర్రరంగుగా ఉపయోగపడే సిసభస్మము, ఎరుపు, పసుపురంగులుగా ఉపయోగపడే ఓకర్ మన్ను (ఇనుప భస్మాలు కలిగినది) కాల్కటపా (పలురంగుల చలవరాళ్లు, బ్లడ్‌స్పార్ మొదలైన స్ఫటికాలు, సుద్దమొ॥) వంటి ఇతర పదార్థములుకూడా ఈ సంస్థానంలో విశేషంగా దొరుకునని జియాలజికల్ సర్వే తెలియబరచినది

దేశంలో పోతఇనుము వస్తువుల అవసరం చాలా ఎక్కువగా ఉన్నందువల్ల, ఇక్కడి ఇనుముతో పోతఇనుమును తయారుచేయు కర్మాగారము నొకదానిని నెలకొల్పవలెననీ, విదేశాలకు ముడి మాంగనీసును పంపగా వారు మాంగనీస్ ఉక్కును తయారు చేస్తున్నారు కనుక ఆ రెండూ సమృద్ధిగాగల ఈ ప్రాంతంలో మాంగనీస్ ఉక్కు కర్మాగారాన్ని కూడా నెలకొల్పరాదనీ ఆ నివేదిక సూచించినది.

అరాచకము, కమ్యూనిజంనుండి ఇండోనీషియా సంరక్షణ

డచ్‌దురాక్రమణకు చర్చిల్ సమర్థన

లండన్, ఫిబ్రవరి 3. "అరాజకం, కమ్యూనిజం అనే పెనుభూతాల బారినుండి ఇండోనీసియాను రక్షించి సత్రమాభ్యుదయం లభించునట్లు చేయుటకు డచ్చివారు పట్టుదలతో కృషి చేస్తున్నారు" అని బ్రిటిష్ కన్సర్వేటివ్ ప్రముఖుడు విన్‌స్టన్ చర్చిల్ నేడు లండన్ గిల్డ్‌హాల్‌లో, 800 మంది డచ్చి, బ్రిటిష్ ప్రముఖులు పాల్గొన్న సమావేశములో ప్రసంగించెను చర్చిల్ ప్రపంచ శాంతికొరకై చేసిన కృషిని గౌరవిస్తూ డచ్చివారతనికి నేడు 'గ్రోటియస్' (హాలండుదేశపు శాంతిపతకం) బంగారు పతకమును ఈ సమావేశములో బహూకరించిరి

పశ్చిమ యూరపు సమాఖ్యను గురించి ప్రస్తావిస్తూ చర్చిల్ ఈవిధముగా వర్ణించెను "ఐక్య యూరపును నిర్మించుటకై స్థిర సంకల్పముతో కట్టిన మొదటిమెట్టే పశ్చిమ యూరపు సమాఖ్య ఈసమాఖ్య ద్వారా ఐక్య యూరపు ఉద్భవించి తిరిగి తన ఉన్నతినీ, వైభవాన్నీ సాధిస్తుంది. ప్రపంచ భద్రత అనేది ఎప్పుడూ ప్రాంతీయసంస్థలమీదనే ఆధారపడిఉండవలెనని నేను మొదటినుంచీ విశ్వసిస్తున్నాను"

Telegram "Santha" Factory. "Trichy"
"GENUINE RANGOON DIAMONDS"
ఒరిజినల్ శాంతావజ్రములు (రిజిస్టర్డు)

రాయల్ స్టారు వజ్రములు (రిజిస్టర్డు)
వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనించి పంపబడును.
ప్రొప్రయిటరు
వి. పి. నరసిమ్మలునాయుడు, పరాబు అంగడి,
పెద్దబజారు — తిరుచినాపల్లి.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ మాఘ శు॥ సప్తమి
1949 సం॥ ఫిబ్రవరి 5 శనివారం
శ॥ సప్తమి రా 12-49 అశ్వి ప 4-18 వర్జ్యం రా 12-48 ల 4 28 క.
శు॥ అష్టమి ఫిబ్రవరి 6 ఆదివారం
ఆ॥ అష్టమి॥ రా 2-18 భరణి 6-32 క.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ మాఘ శు॥ సప్తమి
శనివారం

ఆహారధాన్యముల కొరత

వ్యవసాయ అభివృద్ధికి అవిరళముగ ధనము వ్యయపరచి, నీటిపారుదల సౌకర్యములను అధికము చేయుటకు పెద్ద ప్రాజెక్టులను శీఘ్రముగ నిర్మించినగాని భారతదేశ ఆహారసమస్య పరిష్కారము కాదని భారతప్రభుత్వ ఆహార శాఖామంత్రి శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం మొన్న అధినివేశ శాసనసభయందు చేసిన ప్రకటన క్రొత్త విషయములను వెల్లడింపలేదు. ఇట్టి ప్రకటనలు చేయుటకు అధికారులు క్రిందటి పది సంవత్సరములుగ అలవడిరి. కాని ప్రజలు మాత్రమీ ప్రకటనలను వినివినుగుచెందిరి. "సర్వత్రా మంత్రులు కార్యదర్శులు సమావేశమగుట కన్పించుచున్నదిగాని, వాటి ఫలితము కన్పించుట లేదు వ్యవసాయము రాష్ట్రీయసమస్యయనియు, మంచి నీటి వసతి గల పంజాబు, సింధురాష్ట్రములను దేశము కోల్పోయెననియు చెప్పిన ప్రయోజనము లేదు. ఈ స్థితి గతులు అందరికి తెలిసినవే ప్రభుత్వమువారు ప్రజలకు చెప్పఫలసినదీ ఇదేనా?" అని శ్రీ ఆర్. కె. సిద్ధా అధినివేశ శాసనసభ ఆహారపరిస్థితిని చర్చించు సందర్భమున చేసిన విమర్శ సామాన్య ప్రజల యభిప్రాయమునే వెల్లడించెను

ఇతరవిషయములం చెట్లున్నను ఆహారవిషయములో ప్రభుత్వము యథార్థపరిస్థితులను గ్రహించి ఒక నిర్దుష్టవిధానమును అనుసరింపకున్న పరిస్థితు లేవిధముగ విషమించిపోగలవో వంగరాష్ట్ర క్షామము మరపునకు రాని విధముగ హెచ్చరించియుండెను ప్రపంచవ్యవహారములందు భారతదేశమునకు గౌరవస్థానమును సంపాదించుటగాని, పరిశ్రమల నభివృద్ధిచేసి, పరమాణు పరిశోధనలు జరిపి భారతదేశమును అగ్రరాజ్యశ్రేణిలో చేర్చుటగాని, రైలు ప్రయాణములను వృద్ధి చేయుట, ప్రయాణీకులకు అదనపు సౌకర్యములు కల్గించుటగాని, విమాన యానమునకు పీలుగ దేశమంతట వైమానికస్థావరములు నెలకొల్పుటగాని, ప్రజల ప్రధానసమస్య పరిష్కారమైనతర్వాత జరుగవలసిన పనులు దేశగౌరవము ఇనుమడించుటవలన, మూడవశక్తిగ రైలు పెట్టెలందు ప్రయాణీకులవిశ్రాంతికి సదుపాయములు ఏర్పడుటవలన ప్రజల క్షుద్బాధతీరదు. భారతప్రభుత్వ ఆయవ్యయ అంచనాలలో ఈ ఆహారశాఖకు గాను నూటికి ఒక రూపాయి కేటాయింపబడినదని జయరాందాస్ దౌలత్‌రాంగారు వెల్లడించిరి దీనినిబట్టి కేంద్రప్రభుత్వమీ సమస్యకు తగినంత ప్రాధాన్యము నిచ్చుటలేదని స్పష్టమగుచున్నది.

భారతప్రభుత్వము ఆధునిక పద్ధతులపై వ్యవసాయమును చేయించి సాగుకు లాయిక్కీ అయిన లక్షలాది ఎకరములను పంటకు తెచ్చిన పదిహేను సంవత్సరములలో ధాన్యోత్పత్తి రెట్టింపు కాగలదని 1943 వ సంవత్సరములో కేంద్రప్రభుత్వ వ్యవసాయశాఖవారు ప్రకటించిరి. అయిదు సంవత్సరములు గడచెను, కాని ఉత్పత్తి యథాప్రకారముగనే యున్నది. బంజరుల సాగుకు ఇప్పుడె ప్రభుత్వము ఉపక్రమించినది. భారీ ఎత్తున నేద్యమును ప్రోత్సహించుచున్నదేమరొక అయిదు సంవత్సరములకు గాని ఈ పథకమువలన చెప్పుకొనతగిన ఫలితములు లభింపవు. అధికాహారోత్పత్తి కార్యక్రమము ప్రారంభమై ఆరు సంవత్సరములైనది ఇందుకు అయిదు కోట్ల రూపాయలు ఖర్చుయినవి ఈ సంవత్సరము ఈ అయిదుకోట్ల రూపాయలకు 7 లక్షల టన్నుల ధాన్యము మల్లినదని ఆహారశాఖామంత్రి ప్రకటించెను. మొదటి అయిదుసంవత్సరములకంటె ఈసంవత్సరము పరిస్థితి సంతృప్తికరముగ నుండవచ్చును. కాని ఈ ప్రణాళికలనుగురించి జరిగిన ఆర్భాటమునకు ఈ ఫలితము లు లు తగియుండలేదు.

సాగుసౌకర్యములు కల్గించు విషయములో ప్రభుత్వము నకు ఒక ఖచ్చితమైన విధానము లేకపోవుటే ఈ పరిస్థితులకు ప్రధాన కారణము. కేవలము వర్షముపై ఆధారపడి సాగగుచున్న భూములకు నీటిపారుదల సౌకర్యములు కల్గించి, అధికాహారోత్పత్తికి దోహదముచేయుటా లేక, నీటిపారుదల సౌకర్యములుండి ప్రస్తుతము ఒకే పంట పండుచున్న భూములందు, రెండు, మూడు పంటలను పండించి ఆహారకొరతను తీర్చుటా యను విషయములో ప్రభుత్వములు ఒక నిశ్చయమునకు రాలేదు. ఏ విధానమువలన ఎక్కువ ప్రయోజనము ఉండునో ప్రభుత్వము గ్రహింపలేకపోయెను రెండు, మూడు పంటలను పండించుటవలన భూమి నిస్సారమగుచున్నది. నూతుల సహాయముతో వ్యవసాయము చేయుట గిట్టుబాటుకానివ్యాపారము విద్యుచ్ఛక్తి సప్లయిఅయినగాని ఇట్టి సాగులాయికే గాదు

ప్రస్తుతము బంజరులుగ నున్న భూములను సాగుకు తీసుకొని వచ్చిన, వాటికి తగిన సిరుసప్లయి లేకున్న ఆపథకముపై చేయువ్యయమంతయు వృథాయగును. సస్యాభివృద్ధి పథకములు పలప్రదమై ఆహారసమస్య పూర్తిగ పరిష్కారముకావలెనన్న, ఇప్పటికైనను ఇతర కార్యక్రమములను నిలిపి అయినను "ఇరిగేషను ప్రాజెక్టు"లకు ప్రాధాన్యమునిచ్చి, పరిశీలన పూర్తియై ఉన్నప్రాజెక్టులన్నింటిని వెంటనే ప్రారంభింపవలెను.

అట్లుగాక నేటి పరిస్థితులకు "కంట్రోలు, డీకంట్రోలు" కారణములని, ఉత్పత్తిదారులు సహకరింపనందున ధాన్యసేకరణ తృప్తిగ జరుగనందున ఇతరదేశములనుండి దిగుమతిచేసుకొనవలసి వచ్చుచున్నదని విచారించినవారికి ప్రయోజనము ఉండదు ఆహారశాఖామంత్రి ఈ విషయమును గ్రహించుట శుభసూచకము. భారతప్రభుత్వమిప్పటికంటె ఎక్కువ శ్రద్ధ వాస్తవికదృష్టి ప్రదర్శింపవలెను.

టోరీలు, ముస్లింలీగర్లు

"పుటకతో వచ్చిన బుద్ధి పుడకలతోగాని పోదు." ఈ లోకోక్తి ఎంత సత్యమో బ్రిటన్‌లోని టోరీ నాయకులూ, భారత దేశంలోని ముస్లింలీగ్ నాయకులు, అవకాశం లభించినప్పుడల్లా మునకు దృష్టాంతపూర్వకంగా ఋజువు చేస్తూ ఉన్నారు. నాలుగు రోజులక్రితం భారత ముస్లింలీగ్ కార్యవర్గం నగరంలో సమావేశమై "ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలి" అని తీర్మానించింది. వీరిది కేవలం అరణ్యరోదనమే అవుతుంది. ప్రత్యేక నియోజకవర్గాలను రద్దు చేయడానికి రాజ్యాంగసభ తీర్మానించింది. విరు ఏం చేసినా ఆ నిర్ణయం మారదు. ఆవిషయం ముస్లింలీగ్ కార్యనర్గానికి తెలియందికాదు చాలామంది ముస్లిం ప్రముఖులు ఈ నిర్ణయాన్ని హర్షించారని, స్థానాలను ప్రత్యేకించటం కూడా పోవాలని వారు ఆందోళన చేస్తున్నారని ఇస్మాయిల్ ప్రభృతులకు తెలియకపోలేదు కాని ఈవిధంగా తీర్మానించడంవల్ల "జిన్నా వారసులు" గ తాము చేయవలసిన పనిని చేశామను తృప్తినిమాత్రం వీరు పొందవచ్చు ముస్లింలీగ్ రాజకీయ వ్యవహారాలనూ విసర్జించి "మతము, సంస్కృతి" సంరక్షణకు కృషిచేయాలని చాలామంది ముస్లిం ప్రముఖులు సలహా ఇచ్చారు. పాలానానాజాబ్ ఖాయకత్వాన ప్రత్యేక సంస్థ ఇందుకొరకు ఏర్పడింది వారొక కార్యక్రమాన్ని నిర్ణయించుకొని పని చేస్తున్నారు.

కాని ముస్లింలీగ్‌వారు, ఆ పని వారు చేస్తున్నారుకదా అనే కావచ్చు, మతాన్ని, సంస్కృతిని వదలివేసి రాజకీయాలపైనే తమ దృష్టిని, సంస్కృతిని కేంద్రీకరిస్తున్నారు. ఈ ప్రయత్నాలు ఏమీ ఫలించవు పైగా వీరు సంస్కృతి, భాష విషయంలో చేయగలిగిందేమీ లేదు. వీరికి ఇరుగు పొరుగున ఉన్నవారి భాష, సంస్కృతి, ఏమో వీరి భాష, సంస్కృతి అవే. వాటి రక్షణకు ప్రభుత్వమే పూనుకొంటున్నది. ఇంక మతం విషయంలో ముస్లీలు న్నారు ఇమాంలు న్నారు వారిని కాదని మతవిషయాల్లో వీరు చేయగలిగింది లేదు కనుక వీరు తమ ప్రస్తుత స్థానాలను, నాయకత్వాన్నీ నిలుపుకోవాలంటె రాజకీయాలే శరణ్యం. క్రమంగా మత రాజకీయాలు అంతర్ధానమవడంతో వీరి సమస్యా, వీరివల్ల ఇతరులకు ఏర్పడే సమస్యా అన్నీ పరిష్కార మౌతవి. అందుకైనా ఎంతో వ్యవధి అవసరం లేదు

ఇంక విరి బ్రిటిష్ మిత్రులు చర్చిల్ ప్రభృతులు సంప్రదాయాన్ని నిలబెట్టుటకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. తమ సామ్రాజ్యం ఎలాగో పోయింది కనీసం ఇతరుల సామ్రాజ్యాన్నిఅయినా సంరక్షించి, సామ్రాజ్యవాదాన్ని నిలపాలని ప్రయత్నిస్తున్నారు కనుకనే బ్రిటిష్ మాజీ ప్రధాని యావత్తు ప్రపంచమూ దురాక్రమణ అని ఖండించిన డచ్ పోలీసు చర్యలను సమర్థిస్తూ "అరాచకంనుండి, కమ్యూనిజం నుండి నెదర్లాండ్స్ ఇండోనేషియాను రక్షించుచున్నద"ని లోకం ఏమనుకుంటుందో అన్న సంకోచంకూడా లేకుండా ప్రకటించారు. ఆయనమనస్తత్వమే అలాంటిది. లేకపోతే కామన్సు సభ పాలస్తీనా సమస్యను చర్చించుతూ ఉంటే ఈ టోరీనాయకుడు "బ్రిటిష్ ప్రభుత్వం హైదరాబాదు నవాబుకు చేసిన వాగ్దానాలను పాలించినట్లుగాక' ట్రాన్స్‌జోర్డాన్ రాజు అబ్దుల్లాకు ఇచ్చిన వాగ్దానాలను సవ్యంగా, సంతృప్తికరంగా పాలించాలి" అని హెచ్చరించడంలో ఔచిత్యం ఏముంది?

వీరిందరికీ అవసరాలే ప్రధానంగాని ఔచిత్యంతో పనిలేదు అదృష్టవశాత్తు రెండవ ప్రపంచ యుద్ధంతో వీరి శకం పరిసమాప్తమైంది వీరిశకం ముగుస్తున్నందువల్లనే రెండవ ప్రపంచయుద్ధం 1946 లోనే పరిసమాప్తమై ఉండవచ్చును కూడా!

కెరన్లపై విమాన దాడి

ఇన్సన్‌లో కొంతభాగం తిరిగి బర్మాసేనల వశం

రంగూన్, ఫిబ్రవరి 4 ఇన్‌సీనుపట్టణములో బర్మాప్రభుత్వసైనికులు కెరన్లపై చాలా ప్రాంతాలు నుండి తిరిగివేసిరని వార్తలు వచ్చినవి ఈ పట్టణము రంగూనకు 11 మైళ్ళదూరమున నున్నది

కాని జేనన్‌లో తిరుగుబాటుదార్లు యింకను లొంగిపోలేదని, యుద్ధము సాగించుచున్నారని అధికార ప్రతినిధి యొకడు చెప్పెను జెనిన్ రంగూనుకు పశ్చిమమున 70 మైళ్ళదూరమున నున్నది ఇది బియ్యపు రవాణాకు ప్రసిద్ధిజెందిన రేవు గతఆదివారము ప్రభుత్వసేనలు దీనిని పట్టుకొనిరని వార్తలు వచ్చెను.

ప్రజల నాలంటీరుసంస్థకు జెందిన 'వైట్ బాండు' సభ్యులు ఈ రెండు పట్టణములలోను ప్రభుత్వసేనలతోకలిసి పోరాడుచున్నారని చెప్పుచున్నారు

ప్రభుత్వమువారు గానించిన ఒకప్రకటన ననుసరించి కెరెన్లమధ్య బర్మాలో రంగూనుకు 120 మైళ్ళదూరమునన్నున్న థైల్వేపట్టణమగు పేన్నీ గానును ఆక్రమించుకొనినిటంగూ, పయోపట్టణములు యింకను కెరెన్లకళేబరమున నున్నవి

తిరుగుబాటుదార్లపై విమానదాడి

రంగూన్, ఫిబ్రవరి 3 బర్మాప్రభుత్వసైన్యములు నేడు కారెన్ తిరుగుబాటుదారులపై పెద్దయెత్తున దాడిచేసి ఇన్సైన్ పట్టణములో అధికభాగమును తిరిగి వశపరుచుకొన్నవి కారెన్లనగరమునుండివెనుదిరిగి పారిపోవుచున్నారు కారెన్లు నిర్మించుకున్న స్థావరములపై బర్మావిమానదళములు బాంబులు కూడా ప్రయోగించినవి వైట్‌బాండ్ సభ్యులు 2 వేల మందిబాకా ప్రభుత్వానికి యుద్ధంలో సాయపడుతున్నారు కారెన్లు గతరాత్రి ఇన్సైన్ జైలు తలుపులు బద్దలుకొట్టి, లోపల ప్రవేశించి అక్కడ ఉన్న ఖైదీలలో పలువురిని కాల్చి చంపిరని వార్త వచ్చింది నగరంలోవున్న 3 వజ్ర మరలను గిడ్డంగులతో సహా తగులబెట్టిరని, 10 వేల టన్నుల బియ్యం బుగ్గిపాలైందనీ తెలియవచ్చినది

ఈపట్టణమునుండి సాధారణ పౌరులందరూ ఇదివరకే ఖాళీచేయబడినారు మధ్య బర్మాలో రంగూనకు ఉత్తరంగా 120 మైళ్ళదూరంలో ఉన్న పెన్వెగాన్ అను రైలుపట్టణమును కారెన్లు ఆక్రమించుకొనిరని నేటిరాత్రి ప్రభుత్వము ప్రకటించెను రంగూన్ మాండలే రైలు మార్గం మీద టూంగూ పియూలమధ్య పోరాటం జరుగుతున్నదని గాని వేరనిగాని ప్రకటనలో ఏమీ చెప్పలేదు అయితే ఈ 2 పట్టణములు ఇంకా కారెన్ల ఆక్రమణలోనే వున్నవని ప్రకటన స్పష్టంచేసింది రంగూనుకు పశ్చిమంగా 70 మైళ్ళ దూరంలో ఉన్న బ్రాస్ రేవుపట్టణం కారెన్లను అరికట్టడానికి వైట్‌బాండ్ సభ్యులు ఉపయోగించబడుచున్నారని ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది

క్రికెటు చివరిటెస్టు

బొంబాయి, ఫిబ్రవరి 4 భారతీయులు ఎస్టు ఇండీస్ జట్టుకు చివరి క్రికెట్ టెస్టు బొంబాయిలో ప్రారంభమైనది లోగడ నాలుగు టెస్టులలో వారిరిగానే యీసారికూడ ఎస్టుఇండీస్‌వారే టాసు గెలిచి బాటింగ్ యెడుకు పెట్టిరి ఆట ఉదయం 10 గం॥ 45 ని॥ కు ప్రారంభమైనది 12 గం॥ 15 ని॥ లకు లే, వాల్కాట్‌లు 7, 11 పరుగులుచేసి ఫడ్కార్ బౌలింగులో అవుటయిరి ఇప్పటికి వెస్టు ఇండీస్ స్కోర్ మొత్తం 60 పరుగులు, స్టాల్‌మయిర్, వీక్సుబాటింగు చేయుచున్నారు

మధ్యాహ్నం 2-50 గంటలకు వెస్టిండీస్ కీపరు ఎక్కెట్ల కోల్పోయి మొత్తం 137 పరుగులూనర్చినది వీక్స్ అవుటైనాడు

విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు

సమర్థతతో పనిచేస్తున్నవన్ని నెహ్రూ ప్రకటన

విమర్శలకు ప్రధాని జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 "ప్రభుత్వోద్యోగులను న్యాయముగా విమర్శించుట సబబే తమ బాధ్యతలలో సంభవించిన పరివర్తనకు అనుగుణముగా తమ్ము తాము సరిదిద్దుకొనుటకు వీరంతా జేశక్తితో ప్రయత్నించుచున్నారు కనుక అయిన దానికానిదానికి నిశితముగా విమర్శించుటవలన ప్రభుత్వోద్యోగులలో స్థైర్యము నడలుట వారు ఆత్మ విశ్వాసమును కోల్పోవుట తటస్థించునుగాని దేశమున కెవ్విధముగాను ప్రయోజన కారిగాదు" అని భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ, అధినివేశ శాసనసభలో ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనను విమర్శించుచూ ఒక రు వేసిన ప్రశ్నకు సమాధానముగా ప్రకటించెను లండన్‌లోని భారతప్రభుత్వ హైకమీషనర్ కార్యాలయ సిబ్బందిని, పారిస్‌లోని రాయబార కార్యాలయ సిబ్బందిని, విమర్శించుటకు, యీ ప్రశ్న ఉద్దేశించెను

లండన్‌లోని భారత హైకమీషనర్ కార్యాలయ సిబ్బందిని సమర్థించుచూ భారతప్రధాని పండిట్ నెహ్రూ యిట్లనెను

"భారతహైకమీషనర్ కార్యాలయముపై మోపబడిన ఆరోపణలు, హైకమీషనర్ కార్యాలయములో 150 లక 170 మంది బ్రిటిష్‌వారున్నారని, వీరిలో 1947 ఆగస్టు తరువాత భారతప్రభుత్వపు కొల్వునందు సమ్మతించక స్వదేశమునకు మరలివచ్చిన బ్రిటిషువారుసగూడా కలరని, (2) ఇంగ్లాండుతో, భారతప్రభుత్వపు కొనుగోలు ఏజెంటో బ్రిటిషు వ్యక్తియని, ఈయన భారతీయ నామధేయముగల ఒక కంపెనీకి డైరెక్టరని, రాబర్ట్ కెమిన్‌ఘ్, పాటర్, ఇంఘామ్‌పేర్లు ఉద్ధరింపబడినది (3) ఇంగ్లాండ్‌లో మన విద్యార్థులకు ఏ సౌకర్యములు, ముఖ్యముగా, లండన్లులోను, యూరప్‌లోనూ ఫ్యాక్టరీలలో శిక్షణ సౌకర్యములు — కల్పింపబడుటలేదని, యీ ఆరోపణలలో ప్రతి ఒక్కటిగూడా నిజమైనదిగాదు. యిని అపోహాపూర్వకమైనట్లివి వీటిని నురిలో నే నిక్కడ ప్రస్తావించెను

లండన్‌లో భారత హైకమీషనర్ కార్యాలయమున 150 లేక 170మంది బ్రిటిష్‌వారున్నారు అయితే, 1947 ఆగస్టు తరువాత భారత ప్రభుత్వపు కొల్వు పట్టి పని నివారు రెవరూలేరు వీరిలో చాలామంది దీర్ఘకాలముగా అక్కడ భారత ప్రభుత్వోద్యోగములందున్నవారే కేవలము జాతిభేదముకు పురస్కరించుకొని వీరిని బర్తరఫ్ చేయుట సహేతుకము, సముచితము, సాధ్యముకానిపని ఇటువంటి దేశములలో నున్న భారత రాయబార కార్యాలయములలో భారతీయులనే నిబ్బందిగా నియోగించుట ప్రభుత్వ విధానము లండన్ హైకమీషనర్ కార్యాలయంలో, భారతీయ సిబ్బంది 1947 ఆగస్టు నాటికి యిప్పటికీ నెట్టింపు చేయబడినది

ఇంగ్లాండ్‌లో భారత ప్రభుత్వపు కొనుగోలు ఏజెంటో బ్రిటిష్‌వ్యక్తి యని చేసిన ఆరోపణకు ఎక్కడా ఆధారము లేదు ప్రభుత్వాస్తుల నిల్వల డైరెక్టర్ జనరల్ ద్వారా కొనుగోలు జరుగును ఈయనో భారతీయుడు మా కూలుగా కోనగోల్ల విషయములో లెండర్ దరఖాస్తులు విక్రేతల నుండి తీసుకొనును

ఎవరు ఎంత ఎక్కువ చదువుపాయమైన మరియును సూచించిన, వారివద్ద కొనుగోలు జరుగును కెమికల్సుకు భారత హైకమీషనర్ కార్యాలయముతో ఎట్టి సంబంధము లేదు ఇంఘామ్, ప్రఖ్యాతి గడిసిన ఇంజనీరు విశిష్టమైన సాంకేతిక విద్యా పరిజ్ఞానము కలవాడు ప్రజోపయోగం కొరకు ఈయన పరిజ్ఞానమును వినియోగించుట జరిగెను ఆయన హైకమీషనర్ కార్యాలయమునకు సలహా నొసగి ఇంజనీరు అయినప్పటికీ అధికార రీత్యా ఆయనను హైకమీషనర్ కార్యాలయముతో సంబంధ మేమీ లేదు పాటర్ భారతదేశమునకు ఎస్టుపుగా ధన్యవాదాలు చేసెను అయినో, నిర్మితమైన నిబంధనలు సరించి నీ యీ పద్ధతి జరిగెను

ఇంగ్లాండ్‌లో విద్యార్థుల విషయము ప్రభుత్వము విస్తరించెను ఆరోపణలూడా నిరాధారమైనవి ప్రభుత్వ స్కాలర్‌షిప్ గలిగిన విద్యార్థులకు, ప్రైవేటులు విద్యార్థులకు సౌకర్యమైనంతగా సౌకర్యము చేయబడుచున్నది విద్యార్థులు రాగానే వారిని కలుసుకొని, తత్కాలికముగానైన లేక శాశ్వతముగానైన వసతి సౌకర్యములను కల్పించుటకు యేర్పాట్లు చేయబడెను ఈ విధముగా, 1,09 మంది విద్యార్థులకు 1947 ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సౌకర్యము కల్పించబడెను 1948 లో 610 మంది విద్యార్థులకు వారు కోరుకొన్న సంస్థలలో ప్రవేశములు లభించెను 200 మందికి వారు కోరుకొనినవిగాక, యితరసంస్థలలో ప్రవేశము లభించెను 800 మందికి తగినయోగ్యత లేకపోవుటచే ప్రవేశము లభించలేదు 140 మంది, నిరీక్షణపట్టీలో ఉన్నారు

మన హైకమీషనర్, విద్యార్థుల యోగక్షేమములనుచూచుటకే ఎక్కువ కాలమును వినియోగించును

పారిస్‌లో మనరాయబారి కార్యాలయమున, సంకేతాతురశాఖ భారతీయేతరుని అధీనములో నున్నదని ఒక ఆరోపణ ఇది నిజముగాదు. అక్కడ మన రాయబారి కార్యాలయమునకు కావలసిన సిబ్బందిగాని, వసతి సౌకర్యముగాని దొరుకలేదు. తత్కారణముగా సమర్థముగా పని జరుగుట లేదు. దీనిని అభివృద్ధి చేయుటకు ప్రయత్నించుచున్నాను

మన రాయబారి కార్యాలయములు పుట్టి సంవత్సరము గడచినదోలేదో, చిరకాలముగా స్థిరపడిఉన్న మిగతా దేశముల రాయబారి కార్యాలయముల ప్రమాణములో ఎట్లు పనిచేయగలవు అయినా, నేనిదివరలో పదేపదే చెప్పినట్లు, మన రాయబారవర్గములు మొత్తముగా చూచేయెడల, బాగుగా పనిచేయుచున్నవని అనవచ్చు. పారిస్‌లో నున్న భారత రాయబారవర్గమునకు, విశ్వరాజ్యసమితితో యేపనిలేదు సమితిలో మన ప్రతినిధి వర్గము, సమితికి సంబంధించి యుండును భారతదేశము తరపున విశ్వరాజ్యసమితిలోగాని, దాని ఉపసంఘములలోగాని మాట్లాడు అధికారము ఒక్క యీ ప్రతినిధి వర్గ సభ్యులకు మాత్రమే ఉన్నది. పాలస్తీనా సమస్యపై చర్చ సందర్భములో, భారత ప్రతినిధి ఎ రూ మాట్లాడలేదని శ్రీ శరచ్చంద్రబోసు చేసిన ప్రకటన సరిగాదు విశ్వరాజ్యసమితి రాజకీయ సంఘములో భారత ప్రతినిధి సెటల్వాడ్ 48 డిసెంబర్ 1 న మాట్లాడెను ఇదిగాక, పాలస్తీనా సమస్యపై చర్చలో భారత ప్రతినిధి వర్గం పాల్గొనినట్లు

దౌలత్‌రాం హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

ముల సహాయముతో ప్రభుత్వమువారు సాగించుచున్నపని తేటపడలేదు, కేంద్రప్రభుత్వమువారి ఆ దేశములను ఎవరు ఆక్రమించరు పుట లేదో వ్యక్తముకాగలదు ఇది విమర్శనార్థము చేయు విమర్శకాదు. ప్రజల పట్ల గల బాధ్యత నిర్వర్తించుటకే ఈ విమర్శచేయబడుచున్నదని ప్రభుత్వము గ్రహించవలెను"

మన మోహనదాసు తీర్మానమున కొక సవరణ ప్రతిపాదించుచు, పండిట్ రాకూరుదాస్ భార్గవ, ఆహారధాన్యములు పంపించుట పవిత్రవిధి అని ప్రతి రైతుకును, భూస్వామికిని తెలియజెప్పుటకు ప్రభుత్వము ప్రయత్నించవలెనని సూచించెను బార్గవ సవరణయందీ కిందిఅంశములుకూడ నున్నవి తమ రాష్ట్రప్రజల ఆహారావసరములను తామే సాధించుట ప్రతి రాష్ట్రప్రభుత్వముయొక్క విధి అని తెలియజేయవలెను ఉత్పత్తి అధికము చేయు ప్రోత్సాహము కలిగించుటకు ధాన్యము గిరలు న్యాయముగా నిర్ణయించవలెను రైతుల అవసర వస్తువులుకూడ న్యాయమైన ధరలకు అందించవలెను. భూములు బీడుపడి యుండకుండునట్లు చేయుటకుగాను రాష్ట్ర ప్రభుత్వములు జమీందార్లను గురించియు భూమి కౌలు పద్ధతిని గురించియు స్పష్టమైన మార్గము లనుసరించవలెను బంజర్లు సాగుచేయుటకు సాధనములు సమకూర్చవలెను కొత్తకౌలులు, కౌలు, గుట్టకౌలులు మొదలైనవి నిర్మించి నీరుగడ్డలు హెచ్చించవలెను పంచిఎగువు, పనువు, విత్తనము, పేలరకము నాగస్థ, ట్రాక్టర్లు చవకగా అందించవలెను"

మోహినీకుమార్ నాథ్, బసంత సునూరదాసుగార్లుకూడా సవరణలు ప్రతిపాదించిరి

ఆహారమంత్రి వివరణ

తీర్మాన మపై ప్రసంగించుచు ఆహారమంత్రి జైరామ్‌దాస్ దౌలత్‌రామ్ ఇట్లనెను "దేశములోని ఆహార పరిస్థితిని సరిగా అర్థము చేసికొనవలెను ఆహారసమస్య పెద్దదిగాని పరిష్కరించి వీలులేదు ఆహారపరిస్థితి చక్కబడవలెనన్న అధికముగా డబ్బు ఖర్చుచేసి పెద్దగా నీటి వాగుదు ఏర్పాట్లు చేయవలెను రాష్ట్రప్రభుత్వములు ధాన్యసేకరణ అధికము చేసినట్లయ్యి, ఆహారధాన్యములు దిగుమతి చేయకతప్పదు గత సంవత్సరము ప్రభుత్వము షుమారు 80 లక్షల టన్నుల ఆహారధాన్యము దిగుమతి చేసెను. అప్పుడు గారు కంట్రోలు విధానమును క్రమముగా ఎత్తివేయుచుండిరి కనుక అంతకుమించి దిగుమతులు చేసికొనవలసిన అవసరములేకపోయెను తిరిగి కంట్రోలు ఏర్పరచగానే దిగుమతులు హెచ్చించవలసివచ్చెను రేషను కార్డులుగలవారికి ధాన్యము దిగుమతి భారము ప్రభుత్వముపై పడెను. 8 నెలల క్రితము ప్రభుత్వము 8 కోట్ల ప్రజలకు ఆహారమందించుచుండెను ఇప్పుడా సంఖ్య 7 కోట్లకు పెరిగినది సంవత్సరాంతమునకి 14 కోట్లకు పెరుగవలదు. దీనికి తోడు గత 2 సం॥ లో జనసంఖ్య 80 లక్షలు పెరిగెను

రాష్ట్రములలో ధాన్యసేకరణ ఈ విధముగా సాగుచున్నది మద్రాసు మాటికి 28 8 పాళ్లు, బెంగాలు 14 9 పాళ్లు, బొంబాయి 6 5 పాళ్లు, సి పి 8 7 పాళ్లు అసాము 15 పాళ్ళు, ఒరిస్సా 6 4 పాళ్లు, యు. పి 4 8 పాళ్లు, బీహారు 2.6 పాళ్లు, ఈ అంకెలనుబట్టి చూచిన, రేషనింగు జయప్రదముగా జరుగుచుదిగుమతులు తగ్గించవలెనన్న ధాన్య సేకరణ హెచ్చి, వివిధరాష్ట్రముల సేకరణలో వ్యత్యాసము లుత్పన్నవలసియుండును

అధికాహారోత్పత్తి ఉద్యమము ప్రారంభించలేదని కొందరు నిమర్శించిరి కాని ఇప్పుడు సాగుబడిచేయుచున్న భూమి ప్రమాణాలనూ, దేశముయొక్క ఆవసరములనూ పోల్చినా అధికాహారోత్పత్తి ఉద్యమము అతిస్వల్పమైనది

ఆహారధాన్య విధాయక సంఘమువారు 9 లక్షల టన్నుల ధాన్యముల ఉత్పత్తికొరకు అధికాహారోత్పత్తి ఉద్యమము నిర్ణయించిరి. ఈ ఉద్యమముకింద 7 లక్షల టన్నుల ఆహారధాన్యము ఉత్పత్తిఅయ్యెను 5 కోట్ల రూపాయలు మాత్రమే వ్యయమయ్యెను దీనికన్నియో ప్రతిబంధకము లుండెను కావలిసిన రసాయనిక ఎరువులకొరకు ఇండియా అంతర్జాతీయ ఆహారసంస్థ నాశ్రయించవలసివచ్చెను వారు ఇండియా కోరినదానిలో సగముమాత్రమే మంజూరు చేసి, అందులో ఇండియాలో దొరుకు మొత్తముకూడ చేర్చిరి. క్రియకు మనము కోరినదానిలో మూడవవంతు మాత్రమే మనకు పైనుంచి లభించెను. నాణ్యతకు కావలిసిన ఉక్కు మనకు కావలిసిన దానిలో అయిదింట రెండువంతులు మాత్రమే లభించెను. ఒకరాష్ట్రములో 6 వేల బావులు త్రవ్వుటకుగాను సాధనములను రవాణా చేయుటకు 800 వాహనములు వాగ్దానమునేసి 10 మాత్రమే అందించుట జరిగెను ఇట్టి పరిస్థితులలో సహితము 7 లక్షల టన్నుల ఆహారధాన్యములు అదనముగా పండించబడెను నీటిపారుదల కొరకు చేసిన పెద్ద ప్రణాళికలు కొనసాగి దేశములో నీటికొరత సమస్య కడిచి, పెరుగుచున్న జనసంఖ్యకు అధికాహారము ఉత్పత్తికానిచో ఇప్పటి స్థితిలో మార్పు కలుగదు.

మనము మన ద్రవ్యమును, అంగబలమును, ప్రావీణ్యతను వ్యవసాయముకొరకు కాక ఇతరత్రా వినియోగపరచుచున్నట్లు కనిపించుచున్నది ఈవిధానమును మార్చుకొనవలెను మన బడ్జెటు ఖర్చులు నూరింట ఒకవంతుకంటె తక్కువగా సాయముకొరకు ప్రతీక్షించుచున్నామ్ వ్యవసాయ ప్రణాళికలకు ఉన్నతిని మిచ్చి వానికొరకు ఎక్కువ డబ్బు వెచ్చించవలెను మాంసాహారము లభ్యమవుతోట్లలో బియ్యముగాని, గోధుమగాని ఉపయోగించుకుందున్నట్లు చూచునని విద్వాంసులు చేసిన సూచన ప్రత్యేక తరగతికి చెందిన హోటళ్లు అమలుజరుపచ్చుగాని అన్ని తరగతి హోటళ్లకు వర్తింపజేయుట అసాధ్యము

ప్రొ॥ రంగా మాట్లాడుచు, మనలోని వ్యవసాయము అధికముగా నుపై ఆధారపడియున్నదని కను, పొరుదలగత ప్రాంతములను దేశము కోల్పోనియు, ఇతర ప్రాంతములో నీటిపారుదలలు అభివృద్ధికాలేదనియు, హోనేంద్ర కాలములో ప్రారంభించి నీటిపారుదల నిర్మాణములన్నిటిని వెంటనే పరంభించవలెనని ప్రభుత్వమువారు వ్యవసాయ సంస్థలొకటి స్థాపించి, రైతులచే చేసి, వారిచేత ప్రత్యేక పంటలు పండించవలెననియు, ఇట్టి ప్రయత్నము జరుగలేదనియు, టీహారు, రాష్ట్రములు తమకు అవసరమైనవి క్రమముగా తామే పండించుకొనవలెననియు చెప్పెను

దేశములోని ఆహారపరిస్థితి సన్నది కనుక ప్రభుత్వము పట్ల అధిక శ్రద్ధవహించవలెనే కాక పద్ధతిపై వ్యవసాయము కనుకూలమైన చట్టము లు ననియు, శ్రీమతి లేఖ కాకా

విశ్వనాథ దాసు ఇట్లనెను "ఆహారధాన్యముల దిగుమతి 150 కోట్ల రూపాయలు యున్నమాటలు కాదు క్రామిక, గ్రామిక, రవాణాదారులు పనిచేసినచో రైతులు అతి అధికాహారసాధ్యమగును. అధికశ్రమ రిని మాన్పుకొని రైతులకు లేదు. పేదరయితులకు సహాయము చేయుటలేదు. ముల కాలములో 100 ఖర్చుతో బ్రిటను తన సగానికి సగము హెచ్చిస్తాయాలోమాత్ర మిట్లేవ్యాపారులను, మ పోయి ప్రభుత్వమున

(3- పే

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్ర. రి 4:

వేరుసెనగ; (581 పౌ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు) మెషీన్ (సేల్సుటాక్సుతో సహా) బజారు (కొత్తది) రు. 148-8-0
150-0-0

వేరుసెనగనూనె. ఎక్సుపెల్లర్ (టాల్‌కోల్) (సేల్సుటాక్సుతోసహా) రు. 320-0-0

ఆముదం బజారుడెలివరీ ఎక్సుపెల్లర్ ఫర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది రు. 340-0-0

టెంకాయనూనె (39 పౌను గల డబ్బా) రు. 32-8-9 33-0-9

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు ఫరను 1-కి ఎవ్వర్డు బొమ్మ సేల్సుటాక్సుతో సహా రు 76-8-0 పెట్టి బంగారు తులం 118-4-0 కూపుబంగారు 115-8-0 వీరవెండి తులం 100-కి (రెడి) 187-0-0 పోర్టు తులం 1-13-0.

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఫిబ్రవరి 3:

మార్చి 32.63/32.63 మే 32.37/32.39 జూలై 31.25/31.25 అక్టోబర్ 28.72/28.72 డిశంబరు 28.49/నా. మార్చి 28.34/28.34 మే 28.18/నా. జూలై 27.58/27.58.

మిడ్లింగ్ హోజరు	33.62
మార్చి (గరిష్ఠధర)	32.65
(కనిష్ఠధర)	32.54

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం	వెల	32.55
నిన్న		32.64
ముగింపు	వెల	32.63
నిన్న		32.58

రెడియో ప్రోగ్రాములు

1949 ఫిబ్రవరి 5, శనివారం

విజయవాడ

357.1-మీటర్లు.

ఉ. 7.0 సుప్రభాతం. 7-10 తె. వా 7-20 గీతావళి, ఎస్. ఎస్. నారాయణరావు. తిరిగి సా 6-30 గ. లకు. 7-30 వెంకటరామకుమారి పాట. 8-0 ఇ. వార్తలు. 8-15 గాత్ర పాట. సా. 5-30 బొమ్మరిల్లు, పిల్లల కార్యక్రమం. అ దీపం—నాటిక, తోడేలు, మేక—కథ చిలకపలుకులు. మీ కథలు. నాటికలు-చెప్పుకోండిచూదాం. 6-0 ఇ వార్తలు. 6-10 స్థానికవార్తలు. 6-20 గీతావళి. 7-15 తె. వార్తలు. 7-30 ఉభయకుశలోపరి. 7-45 కె. బి. సుందరాంబాళు పాటకచేరి. 9-0 ఇ. వార్తలు. 9-15 ఆంధ్రదేశ-జానపదాలు. 9-30 గీతావళి. 9-40 గీతా ఆర్కెస్ట్రా.

మదరాసు (2)

ఉ. 7-20 రికార్డులు. 7-30 డి. సుబ్రమణ్యం మెడెయిల్. 8-15 టాకీ రికార్డులు. 8-30 బాలానందం. 1-0 మహిళామండలి. శిల్పము, ప్రసంగం. ఫిజేలు. తేనెపట్టు ప్రసంగం. 1-30 ఇ. వార్తలు. 1-40 తెరగానం. 2-5 తె. వార్తలు. 4-0 పిల్లలకు ఇంగ్లీషులో. 5-30 తంగమ్మ రామారావు కథ. 6-30 గ్రామస్తుల కార్యక్రమం. మయూరభట్టు కవిత. రథసప్తమి, ప్రసంగం. విశేషాలేమిటి. 7-30 ఆశాజ్యోతి. టి. గోపిచందు కథ. 7-45 కె. బి. సుందరాంబాళు పాటకచేరి. 9-15 ద్రవ్యోల్బణంగూర్చి, సి. ఆర్. శ్రీనివాసు ప్రసంగం. 9-30 రుక్మిణి స్వయంవరం. 9-45 ఆర్కెస్ట్రా. 10-0 శిష్టు సంగీతం.

* * *

1949 ఫిబ్రవరి 6 ఆదివారం

విజయవాడ

ఉ. 7-0 సుప్రభాతం. 7-10 తెలుగు వార్తలు. 7-20 గీతావళి, ఎస్. లక్ష్మణరావుగారి, పాటలు, తిరిగి రాత్రి 9-15; 7-30 పూలదండ—గీతావళి, పుష్పలావిక నాటిక, పూలబాసలు. 8-0 ఇ. వార్తలు 8-15 వాద్య త్రయి సా. 5-30 వీణ గానం. 6-0 ఇ. వార్తలు. 6-10 స్థానిక వార్తలు. 6-20 గీతావళి 6-30 గ్రామస్తుల కార్యక్రమం. (మదరాసునుండి) 7-15 తెలుగు వార్తలు. 7-30 గానసుధ. 7-45 వీణపాట. 8-0 ఎస్. పినాకపాణి, పాట. 9-0 ఇ. వార్తలు. 9-30 చాయావాణి.

మదరాసు (2)

ఉ. 7-20. జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం, రికార్డులు. 7-30. తారాపథం. 8-15. టాకీ రికార్డులు. 9. వాద్యం. 9-[illegible] కె. వి. జయం, అఖిల, పాటలు. ఇ. వార్తలు. 1-40. శ్రోతలు కోరి 2-5. తె. వార్తలు. 2-15. ఆటప్ర. పిల్లలకార్యక్రమం. 3. ఎం. ఎస్. పిల్లల అయ్యంగారు, పాటకచేరి, 4. రికార్డులు. 4-30. ఇ. వాద్యం. 5-30. ఆర్. కె. రామనాథం. 6-30. మస్తుల కార్యక్రమం - కాంభోజ కథ. బుర్రకథ. 7-30. వాచ వి. 5. వైకం సరస్వతం. 8-30. బి. కేశవత్రి, ఫిడేలు. 9-15. ఇ. వాద్యం. 9. సీతారాబాయి బృందం. 9-40. నరసింహులు, పాట. 10-10. పిల్లలు.

హైదరాబాద్ లోకమ్యూనిష్టుముప్పు నిర్మూలించుటకుభారతప్రభుత్వకృషి

ఖమ్మంమెట్టులో చెన్నరాష్ట్ర, నిజాం ప్రభుత్వోద్యోగులసంయుక్తసమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 4: హైదరాబాద్ సంస్థానంలోని నల్లగొండ, వరంగల్లుజిల్లాలలోను, వీటికి ఆనుకొని చెన్నరాష్ట్రంలో గల ఆంధ్రజిల్లాలలోను కమ్యూనిస్టు ఉపద్రవాన్ని సమూలంగా నిర్మూలించుటకుగాను కేంద్రప్రభుత్వం తగు శ్రద్ధవహించుచున్నది.

భారతప్రభుత్వప్రధాన ఇంటెలిజన్సు ఆఫీసరు టి. జి. సంజీవ పిళ్లెగారు యిప్పుడు హైదరాబాద్ వచ్చుట ప్రత్యేక ప్రాముఖ్యము కలదిగా పరిగణింపబడుచున్నది.

హైదరాబాద్ వ్యవసాయదార్ల సంఘంవారు యిటీవల ఢిల్లీలో భారతప్రధాన మంత్రి, ఉపప్రధాన మంత్రులవద్దకు రాయబారం వెళ్ళినప్పుడు కమ్యూనిస్టు ఉపద్రవాన్ని అణచుటకు భారతప్రభుత్వం తగు చర్యలు తీసుకొనగలదని వారు చెప్పియుండిరి.

హైదరాబాద్ వచ్చిన వెంటనే సంజీవ పిళ్లెగారు, హైదరాబాద్ మిలిటరి గవర్నరును, ప్రధాన సివిల్ పరిపాలనాధికారిని, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలును కలుసుకొనిరి. కమ్యూనిస్టు ఉపద్రవాన్ని నిర్మూలించుటకు తీసుకోవలసిన చర్యలనుగురించి చర్చించుటకుగాను ఖమ్మంలో నేడు ఏర్పాటు చేయబడిన చెన్నరాష్ట్ర ఉద్యోగుల, హైదరాబాద్ ఉద్యోగుల సంయుక్త సమావేశంలో పాల్గొనుటకుగాను సంజీవ పిళ్లెగారు ఖమ్మంమెట్టు వెళ్లుచున్నారు.

ఈసమావేశానికి హైదరాబాద్ మిలిటరీ గవర్నరు అధ్యక్షత వహించును. హైదరాబాద్ ప్రభుత్వం తరపున ప్రధాన సివిల్ పరిపాలనాధికారి, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ హోజరయ్యెదరు. చెన్నరాష్ట్ర ప్రభుత్వంతరపున ప్రభుత్వప్రధాన కార్యదర్శి, హోంశాఖ కార్యదర్శి, పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ హోజరయ్యెదరు. కమ్యూనిస్టు పీడను నిర్మూలించుటకుగాను కావలసిన పోలీసు, మిలిటరీబలము, కమ్యూనిస్టులు చూపు ఆశలను గైతులు ఎదుర్కొనవిధముగా ప్రచారంచేయుట, కమ్యూనిస్టులు ఒకప్రాంతంనుండి వేరొకప్రాంతమునకు జొరబడకుండా అరికట్టుట మొదలగు విషయాలనుగురించి చర్చ జరుగును.

నల్లగొండ, వరంగల్లు కమ్యూనిస్టు పీడను తొలగించుటకు పోలీసులు, మిలిటరివారు తగు కఠినమైన చర్యలు గైకొనుచుండగా, కమ్యూనిస్టులు ప్రక్కనున్న జిల్లాలలోకి నగరాలలోకి విస్తరించుచున్నారని యిక్కడకు వార్తలు వచ్చుచున్నవి. కొంతమంది కమ్యూనిస్టులు వాండెడ్ జిల్లాలోకి పోయినారని తెలియుచున్నది. కొంతమంది హైదరాబాద్ నగరంలోకూడ ప్రవేశించినారని తెలియవచ్చినది. కాని యీవార్తలు యింకా రూఢి కాలేదు.

కాంగ్రెస్ విభేదాలు

హైదరాబాద్ సంస్థానకాంగ్రెస్‌లోని రెండు పక్షములమధ్య జరుగుచున్న సంభాషణలఫలితాన్నిగురించి హైదరాబాద్ ప్రజలు ఆశతో ఎదురుచూచుచున్నారు. కాంగ్రెస్ కార్యవర్గాన్ని పునర్నిర్మించుట, పోటీ కాంగ్రెస్ సభ్యత్వాన్ని అసలు సంస్థలో కలిపివేయుట, విషయాలపై రెండు పక్షములవారికి యింకా ఏకీభావం కుదరలేదని ఢిల్లీవార్తలు తెలియజేయుచున్నవి. రెండు పక్షములవారు ఒక నిర్ణయానికి రాకుండా తిరిగి హైదరాబాద్ రావద్దని తెలియజేయుచు పండిట్ నరేంద్రజీగారు రామానంద తీర్థగారికి, జవార్దనరావు దేశాయ్‌గారికి తంతి పంపిరి. రెండు పక్షములవారు యింతవరకు పటేల్‌గారినే కాకుండా, సంస్థానశాఖ రాజకీయ సలహాదారు వి. పి. మీనన్, ఆర్. ఆర్. దివాకర్‌గార్లనుకూడ కలుసుకొనినట్లు తెలియుచున్నది.

నూనె మిల్లు కార్మికుల ఇబ్బందులు

బాట్లెవద్దకు రాయబారం

వరంగల్లు, ఫిబ్రవరి 1: హైదరాబాద్ సంస్థానంనుండి వేరుశనగ ఎగుమతిపై నిషేధం రద్దుచేయుటవలన సంస్థానంలోని నూనె మిల్లులలో పని ఆగిపోయి కార్మికులు నిరుద్యోగులగుచున్నారనీ, అందుచే వేరుశనగ ఎగుమతిపై నిషేధాన్ని తిరిగి అమలుజరుపవలసిందినీ, కోరుచు వరంగల్ బియ్యం, నూనె మిల్లుల మజ్‌దూర్ సభ కార్యదర్శి హైదరాబాద్ ప్రధాన సివిల్ పరిపాలనాధికారికి తంతిపంపిరి. నూనెమిల్లు కార్మికుల పరిస్థితులను గురించి బాట్లెగారికి స్వయంగా తెలియజేయుటకుగాను వీరు హైదరాబాద్ వెళ్లుచున్నారు.

ఖమ్మంమెట్టులో సర్వోదయదినం

ఖమ్మంమెట్టు, ఫిబ్రవరి 1: మొన్న సర్వోదయ దినసందర్భంగా యీ పట్టణంలో దుకాణములన్నీ మూసివేయబడినవి. ఉదయం ప్రభాతభేరి జరిగెను. పాయంకాలం పట్టణకాంగ్రెస్, హరిజన సేవకసంఘాల యాజమాన్యాన బహిరంగ సభ జరిగి, దీపప్రమాణం గైకొనుటమైనది. ఉదయం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి బాపూజీచిత్రపటమును ఆవిష్కరించిరి. యీ తాలూకా కొడుమూరు నుంచి శ్రీ ఊటుకూరి చంద్రమౌళిగారు తాము జైలులోనుండగా సంపాదించిన గాంధీజీ చితాభస్మమును వేళశాళములతో ఖమ్మం తీసుకొనివచ్చి మాద్దల్యమహోముని నదిలో నిమజ్జనంచేసిరి.

హరిజనవాడయందు గుట్టల బజారులో శ్రీ ముదుమల నర్సింగరావుగారు గాంధీజీ విగ్రహ ఆవిష్కరణ జరిపిరి. దీనితర్వాత పోటీ కాంగ్రెస్ ఆంధ్రరాష్ట్రసంఘ అధ్యక్షులు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు జాబ్లీపార్కులో గాంధీజీ విగ్రహ ఆవిష్కరణ జరిపిరి.

దేవాలయాల్లో హరిజనుల ప్రవేశం

మహాత్మాగాంధి ప్రథమవర్ధంతి సందర్భమున జహీరాబాద్ తాలూకాలోని దేవాలయాల్లోను, బావులలోను హరిజనులకు ప్రవేశ మొసంగబడినది.

మానుకోటలో గాంధీ నెహ్రూ విగ్రహముల ప్రతిష్ఠ

మానుకోట, ఫిబ్రవరి 1: ఈ పట్టణంలో గాంధీజీ ప్రథమ వర్ధంతి సందర్భమున గాంధీజీ, నెహ్రూ, నేతాజీగార్ల విగ్రహములు ప్రతిష్ఠింపబడినవి. ఈ ఉత్సవంలో వరంగల్లుజిల్లా కలెక్టరు మొదలగు అధికార్లు పాల్గొనిరి.

కమ్యూనిష్టుల అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 2: కరీంనగర్ జిల్లాలో ప్రత్యేక సాయుధపోలీసు దళంవారు, మిలిటరివారు కమ్యూనిష్టు స్థావరాలపై నిర్విరామంగా దాడులు కొనసాగించుచు కమ్యూనిష్టులను అరెస్టు చేయుచున్నారని వార్తలు వచ్చుచున్నవి. కోహెడ వద్దనున్న ప్రత్యేక సాయుధ పోలీసు దళంవారు 6 గురు కమ్యూనిష్టులను అరెస్టు చేసినారు. సముద్రాలవద్ద నున్న సాయుధపోలీసులు 5 గురు కమ్యూనిష్టులను అరెస్టు చేసిరి. అరెస్టయిన వారిలో ఒకని యింటిని సోదా చేయగా 4 కత్తులు, ఒక తుపాకీ, ప్రేలుడు పదార్థాలతో కూడిన ఒక పెట్టె రు. 595 ల రొక్కము దొరికినది.

హైదరాబాదులో ఇటీవలి కొట్లాటలకు మూల కారణం

మిలిటరీ గవర్నరుకు జ్ఞానక్షుమారిహెడా విజ్ఞప్తి

(స్వకీయవిలేఖరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 3: హైదరాబాదు సైనికులు, పోలీసులు నిష్పాక్షికముగనుండి, ముందు వెనుకలరయక అకారణముగ, కాల్పులు జరుపకుండ ఉన్నట్లయినచో" ఇటీవల ఇచ్చుట సంభవించిన అశాంతి ఆదిలోనే అంతరించి ఉండెడిదని శ్రీమతి జ్ఞానక్షుమారి హెడా మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ జయంతునాథ్ చౌదరికి ఒక జాబువ్రాయుచు తెలిపెను.

ఆమె ఆ జాబులో ఈ దిగువరీతిగ తెలిపెను: ప్రస్తుతం హిందువులు తాము విజేతలమను భావముతో ఉన్నను, సైన్యములోనూ, పోలీసుదళములోనూ ఇంకను ముస్లిములే అధికముగా నున్నందున తమకేమి భయములేదనే నమ్మకముతో చాలమంది ముస్లిములు వీలుదొరికినప్పుడల్లా హిందువులపై పగతీర్చుకొనే ఉద్దేశముతో ఉన్నట్లు కనపడుచున్నది. హైదరాబాదు పోలీసులు, సైన్యము పూర్తిగా మత తత్వవాదులు, రజాకార్ల అనుకూలురు అయిన వారితో నిండివున్నది. నవాజ్ జంగ్ తరచు చేయుచుండెడి ప్రకటనలు ఈ వర్గమువారికి, తాముమరల తలఎత్తరచ్చునను ఆశలు కలిగించు చున్నవనుటలో సందేహము లేదు. యక్కట్! పురంనుండి ధూళిపేట వరకు జరిగిన ఈ సంఘటనలు చూచిన, ఏ మాత్రము సందుదొరికినను ప్రస్తుత ప్రభుత్వమునకు అప్రతిష్ఠ తెచ్చుటకు, భారతప్రభుత్వమును అగౌరవపరుచుటకు దీర్ఘముగ యోచించి వేసిన పథకము ప్రకారమే ఇవి జరిగినట్లు అగపడుచున్నది. పైగా, చాలామంది రజాకార్ నాయకులు స్వేచ్ఛగా తిరుగుచుండుటయే గాక, ప్రభుత్వోద్యోగములలో కూడ నుండిరి. ఆదివారమునాటి ఘటనలపై ప్రభుత్వము చేసిన ప్రకటన పూర్వపు నిజాంప్రభుత్వం చేసినట్టిదిగనే ఉండెను. సమాచారము తెలియు ఆధారములు ఇప్పుడుకూడ వెనుకటివే అగుటచే ఆట్లుగాక మరొకవిధముగా నుండుటకు వీలులేదు కూడను - అందువల్లనే తప్పంతయు హిందువులమీదనే వేయబడినది.

మూలకారణం

అసలు ఈ అశాంతికంతటికి మూల కారణము ఇది: కొందరు కుర్రవాళ్ళు ఊరేగింపు జరుపుచుండగా, ముస్లిం కాందిశీకులు, వాళ్లను కొట్టిరి. ఇద్దరు కుర్రవాళ్లను తమ ఫిటరీములలో బంధించిరి. ఏదో ప్రమాదము జరుగవచ్చునను అనుమానముతో హిందువుల గుంపు ఆ ఫిటరీములకు నిప్పంటించెను. హైదరాబాదు సైన్యము ఈ గుంపును అక్కడనుండి చెదరగొట్టగలిగెను. కాని, ఆసమయమున గోలీగుడా రోడ్డుమీదుగా పోవుచున్న మరొక ఊరేగింపుపై, అకారణముగ కాల్పులు జరిపెను. లాఠీఛార్జి, టేర్ గాస్, లేదా గాలిలోకి ప్రేల్పుట ఇవి చాలు, ఆ కుర్రవాళ్ళను చెదరించి పారద్రోలుటకు.

అది అట్లుండ, అప్జల్ గంజ్‌లో తగలబడుచున్న మున్నావాల్ కొట్లో నిప్పు ఆర్పుటకు పోలీసులు ఎట్టి ప్రయత్నము చేయలేదు. పైగా ఒక సైనికుడు, ఇవ్వాళ తనులబడే హిందూ దుకాణం ఇదొక్కటే కాదు, ఈ రాత్రిలోగా ఇంకా ఎన్నో హిందూ దుకాణాలు భస్మీభూత మవుతాయి, అని ఉత్సాహముతో అనెనట.

కొట్లాటల రెండవరోజున శ్రీ టంగుటూరి ప్రకాశంగారు అశాంతికి తావలమైన ప్రదేశముల పరిశీలించుచుండ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘమునకు చెందిన కార్యకర్తలు తనులపట్ల బడెను. అందులో పోవుచున్న రామాచారిగారు కొట్టబడెను. అక్కడ డ్యూటీలో ఉన్న ఒక పోలీసును, నిప్పు ఎందుకు ఆర్పలేదంటే, 'ఆదివరో కాంగ్రెస్ ఆయనది' అని చెప్పెను. ఆ ప్రాంతం లోనే అనేకమంది ముస్లిములు దారిన పోయే వారిపై రాళ్ళు రువ్వుచుండుట కూడ ప్రకాశంగారు చూసిరి.

కనుక, ఇకమీద, ఇటువంటివి తటస్థించినప్పుడు ఇండియన్ యూనియన్ పోలీసులను, సైనికులను పంపవలెనని కోరుచున్నాను.

తక్షణమే చేయవలసిన పని

ఒక అనధికార ప్రముఖుడు 'ఆంధ్రపత్రిక' విలేఖరితో ఈ విషయమై మాట్లాడుచు, ప్రస్తుత ప్రభుత్వము తక్షణము చేయవలసినపని, సైన్యములోను, పోలీసు దళములోను గల ముస్లిములను వారి జనాభానుసరించి వుండే సంఖ్యకు తగ్గించుటయే నని, హిందువులను విరివిగా చేర్చుకొనుట ప్రారంభింపవలెనని తాత్కాలికముగ పరిసర ఇండియన్ రాష్ట్రాలనుండి ఎక్కువ మందిని పోలీసు దళములోనికి చేర్చుకోవలెనని అనెను.

ఇండోనీసియాపై డచ్చి దుశ్చర్య

హాలెండుకు భారత ప్రభుత్వాక్షేపణ

సమాధానము రాలేదని శాసనసభలో నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4: ఇండోనీసియాలో డచ్చివారు సాగించిన దుశ్చర్యపట్ల భారతప్రభుత్వము హాలెండుప్రభుత్వమున కేదైన ఆక్షేపణను తెలిపినదా, దానికి డచ్చివారు ఏమైన సమాధానమిచ్చిరా అని అధినివేశశాసనసభలో నేడు వేసిన ప్రశ్నకు భారత ప్రధానామాత్యుడు ఇట్లు సమాధానము చెప్పెను:

డచ్చి దురాక్రమణను తుదముట్టించుట అవసరమని భారతప్రభుత్వము అనేకసార్లు తన ఆందోళనను ప్రకటించివున్నది. ఇండోనీసియా ప్రజలకు సత్వరమే సంపూర్ణ స్వాతంత్ర్యము సిద్ధించుట అవసరమని కూడా భారతప్రభుత్వము కోరినది. డచ్చి ప్రభుత్వమునద్దమండి ఇప్పటివరకు ఏవిధమైన సమాధానమూరాలేదు." (యు. ప్రె.)

విజయం లభించే వరకూ పోరాడాలి

హోచమిన్ విజ్ఞప్తి

పారిస్, ఫిబ్రవరి 3: అన్నామ్ మాజీ చక్రవర్తి బావ్‌దాయ్ తిరిగి స్వదేశమునకు వచ్చుటకు ప్రయత్నములు చేయుటకుగాను ఇండోచైనాలో ఒక కమిటీ స్థాపింపబడినదని నేటిరాత్రి తెలిసినది. 6 వారాలలో అతడు తిరిగి వచ్చునన్న వార్తను అతని సహచరుడొకడు ఖండింపలేదు, ధ్రువపరుపలేదు.

విప్లవ నాయకుని ఉద్బోధ

ఇండోచైనాలోని ఫ్రెంచి సైన్యములపై భారీదాడి సాగించు వలసినదని వియత్‌నాం విప్లవ నాయకుడు, డా॥ హోచిమిన్ ఇట్లు ప్రజల నుద్బోధించెను.

"మీరు పదేబాధల నంతా మొందించుటకు, మన పితృదేశపు ఐక్యతను స్వాతంత్ర్యమును పాధించుటకు మనసేనలు చివరి వరకూ పోరాడ నిశ్చయించుకొన్నవి. మీరంతా ఐకమత్యంగా ఉండవలెనని, మన వీరుల ప్రోత్సహించుచు శత్రువును రూపుమాపుటకు సదా సిద్ధులై యుండవలెనని కోరుచున్నాను. ఫ్రెంచి ప్రాంతములలోని ప్రతి వియత్‌నాం పౌరుడు శత్రువుకుగోరి త్రవ్వువాడుగా తయారు కావలెను. మీ విముక్తి కొంత ప్రభుత్వము ద్వారాను, మిగిలినది మీ ద్వారాను జరుగవలెను."

1945 సెప్టెంబరు నుండి 1948 సెప్టెంబరు వరకూ వియత్‌నాం సేనలు 53,600 ఫ్రెంచి సైనికులను హతమార్చెనని, 45,000 మందిని గాయపరచెనని, 3 వేల మందికి పైగా తమలో చేర్చుకొనెనని తెలియుచున్నది.

ప్రత్యేకజిల్లా న్యాయవిచారణ సంఘాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 3: హైదరాబాద్ మిలిటరి గవర్నరు, వరంగల్లు, బీదర్, పర్భాని, జిల్లాలకు ప్రత్యేక జిల్లా న్యాయ విచారణ సంఘములను ఏర్పాటు చేసినారని గతరాత్రి ఒక ప్రకటన చేయబడెను. హైదరాబాద్ రక్షణ నిబంధనల కిందకు, ప్రజారక్షణ నిబంధనల కిందకు, ఆయుధ నిబంధనల కిందకు, వచ్చునేరాలను యీ విచారణ సంఘాలు విచారించును.

హైదరాబాద్‌లో కర్ఫ్యూ పొడిగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 2: హైదరాబాద్ నగరంలో జనవరి 30 నాటి కల్లోలంవలన విధించబడిన కర్ఫ్యూ ఫిబ్రవరి 4 వ తేదీవరకు పొడిగించబడినది. అయితే నేటినుండి కర్ఫ్యూ, రాత్రి 7 గం. నుండి, ఉదయం 5 గం. వరకు మాత్రమే అమలులో నుండును. బహిరంగ స్థలములలో 5 గురు లేక అంతకంటె ఎక్కువమంది సమావేశ మగుట, ఆయుధములు ధరించుట ఫిబ్రవరి 5 వరకు నిషేధింపబడినవి.

పంజాగుట్టలో కర్ఫ్యూ

అత్రాఫ్‌బల్దా జిల్లా మాజిస్ట్రేటుగారు పంజాగుట్ట, అమీరుపేట ప్రాంతాలలో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు కర్ఫ్యూ అమలు జరిపిరి. సాయంకాలం 6 గం. నుండి ఉదయం 5 గం. వరకు యిది అమలులో నుండును. బహిరంగ స్థలాలలో 5 గురు లేక అంతకంటె ఎక్కువమంది సమావేశ మగుట, ఆయుధములు ధరించుట గూడ యీ ప్రాంతాలలో నిషేధింపబడినవి. అసఫ్‌నగరం మల్లపల్లి ప్రాంతాలలో ప్రస్తుతం 12 గం. ల కర్ఫ్యూ అమలులో నున్నది.

10 ఔన్సుల రేషనుకి కష్టముండదు

మదరాసు, ఫిబ్రవరి 4: మదరాసు ఆహారశాఖ కార్యదర్శి ఎ. కుత్తాలింగం పిళ్లెగారు, ఢిల్లీనుండి నిన్న సాయంకాలం రాగానే, విలేఖరులు సందర్శింపగ, ఇండియా ప్రభుత్వంవారు మన రాష్ట్రానికి 4 లక్షల టన్నులు ఆహారధాన్యం యివ్వనిశ్చయించిరనియు, ఇది 10 ఔన్సుల రేషను కొనసాగించుటకు సరిపోవచ్చును. కాని 12 ఔన్సుల రేషను చొప్పున యివ్వుటకు 11 లక్షల టన్నులు తాము కోరియుంటిమనియు చెప్పిరి. ఇండియాలో వివిధ రాష్ట్రములయొక్క వాంఛలు అవసరాలు, కొరతలు బాహాటంగా వెల్లడిచేయుక రహస్యంగా నుంచుమని ఇండియా ప్రభుత్వంవారు కోరిరి. ఏమైన మనగిరాకీచూచి, సరకు అదనంగా గల రష్యా ఆస్ట్రేలియాలు సరఫరా చేయుచున్నవని, వారు తెలిపిరి.

చైనా కమ్యూనిస్టుల సమ్మతి

(1 వ పేజీ తరువాయి)

నాంకింగ్‌ను ఆక్రమించినా అధ్యక్షుడు లీట్సుంగ్ జెన్ రాజధానిని వదలిపెట్టిపోడని అనుకొనుచున్నారు.

హాంకోశేవుపట్టణానికి 112 మైళ్లు ఉత్తరంగా వున్న సియాంగ్ నగరమును ఒంటికంటి కమ్యూనిస్టు సేనాని జనరల్ లియూపోచెంగ్ స్వాధీనపరచుకున్నాడు. జనరల్ లియూపోచెంగ్ తన సైన్యముల యాంగ్టీనదిరంగమునుండి ఉపసంహరించి హాంకోమీద దండయాత్ర చేయడానికి తూర్పుదిశగా సైన్యములను పట్టించుచున్నాడు.

ట్సింగ్‌కియాంగ్‌నుండి కమ్యూనిస్టులు సాగించుచున్న పురోగమనము నిలువరించలేమని అధైర్యపడి, షాంఘైకు పశ్చిమోత్తరంగా 60 మైళ్ళ దూరంలో వున్న నాంటుంగ్ అనే పారిశ్రామిక కేంద్రం నుండి ప్రభుత్వ సైన్యములు ముందుగానే తప్పుకొనుచున్నవి.

బెల్ఫాస్ట్ అనే బ్రిటిష్ యుద్ధనౌక హాంకాంగ్‌నుండి నేడు షాంఘైకు వచ్చెను. యుద్ధం సమాప్తం అయిన తర్వాత 3 బ్రిటిషు యుద్ధనౌకలు షాంఘైలో కలిసి ఉండడం యిదే ప్రథమం.

రోడ్స్‌దీవి సంప్రతింపులు

(1-వ పేజీ తరువాయి)

కాని చివరిదశలో, భద్రతామండలి నవంబరు 4 వ తేదీన చేసిన తీర్మానాన్ని అమలుజరపడం విషయం చర్చకు వచ్చినపుడుమాత్రం అనేక అంశములపై ప్రధానమైన అభిప్రాయభేదములు పొడచూపినవి.

నెగెవ్‌లో పరిహద్దుల నిర్ణయంవిషయమై తాను ప్రతిపాదించిన రాజీసూచనలకు ఈజిప్టుప్రభుత్వం పంపిన ప్రత్యుత్తరమును బంచ్ పరిశీలించుచున్నాడు.

జెరుసేలమ్ మధ్యవర్తి సంఘం

జెరుసేలమ్, ఫిబ్రవరి 3: జెరుసేలమ్‌లోని ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిసంఘం ఈవేళ ప్రథమ పర్యాయం సర్వసభ్య సమావేశం జరిపింది. జెరుసేలమ్ పరిస్థితిగురించి నిపుణులు సమర్పించిన నివేదికను సభ్యులు పరిశీలించిరి.

అమెరికా ప్రతినిధి ఎత్రిడ్జ్ తాను రోడ్స్‌లో డా॥ బంచ్‌తో నిన్నజరిపిన సంభాషణలవైనాన్ని కూడా సభ్యులకు ఎరుకపరచెను.

ఈజిప్టు అధిక్షేపణ

కైరో, ఫిబ్రవరి 3: ఇజ్రాయిల్‌ను గుర్తించిన రాజ్యాలను అధిక్షేపించుచూ ఈజిప్టు విదేశాంగ కార్యాలయం నేడీప్రకటన చేసింది: "అరబ్బులపాలుకాలను మట్టగించి తమ దురాక్రమణ విధానాన్ని యథేచ్ఛగా సాగించుకొనుటకు యూదులకిది ఆసరా ఇచ్చుచున్నది. అరబ్‌రాజ్యాలతో చారిత్రికంగా పన్నిహితసంబంధం వున్న రెండుదేశాలు ఇజ్రాయిల్‌కు ఈ అంతర్జాతీయ గణనను సంపాదించిపెట్టినవి. ఈజిప్టుప్రభుత్వమునకు ఇది చాలా విచారజనకం అయింది. అంతర్జాతీయ రంగంలో నీతినియమాలకువున్న విలువ ఎంత స్వల్పమో ఈ ఉదంతం బాగుగా ఉదహరించుచున్నది.

పాలస్తీనా శాంతికై మధ్యవర్తి పథక పరిశీలన

రోడ్స్, ఫిబ్రవరి 4: పాలస్తీనా తాత్కాలిక మధ్యవర్తి డా॥ రాల్ఫ్‌బంచ్ శాశ్వత శాంతిస్థాపనకై తాను తయారు చేసిన పథకములో కొన్ని సవరణలను ప్రతిపాదించెను. ఇజ్రేలీ ప్రభుత్వమునకు చెందిన యూదు ప్రతినిధులు, ఈజిప్షన్ ప్రభుత్వ ప్రతినిధులుకూడ పథకమున సవరణలు అవసరమని కొన్నిసూచనలు చేసిరి. డా॥ బంచ్ సంస్కరించిన పథకమును గత అర్ధరాత్రి అనంతరం ఉభయపక్షములు ప్రాథమిక పరిశీలన ప్రారంభించిరి. రాల్ఫ్ బంచ్ ఆహ్వానముకు అరబ్ రాజ్యముల సమాధానము ఇంకనూ రాలేదు. ఏక్షణమున్న అయినను రావచ్చునని తెలియుచున్నది.

ఆహారసమస్యపై కేంద్రశాసనసభ చర్చ

(1-వ పేజీ తరువాయి)

కును వేరుగా సంబంధ మేర్పడవలెను. రైతుల అవసరములకు ఉక్కుదొరకలేదని మంత్రిగారు రవగానే సరికాదు. ఎక్కడిది, యెంత ఖరీదు అని అడగనిచో మంత్రిగారికి ఎంత ఉక్కయినను ఇచ్చుటకు నేను సిద్ధముగా నున్నాను. ఈ ఉక్కంతయు ఎక్కడ దాగియున్నదో కనుగొను బాధ్యత ప్రభుత్వముది."

శ్రీయుత మల్లరావు ఇట్లు చెప్పెను: "రైతులు కావలసిన పరిమాణాలు కంట్రోలుధరలకు లభించునట్లు చేయుటకు వివిధ ప్రభుత్వశాఖలు కలసి పాటు పడవలెను. అధికాహారోత్పత్తి ఉద్యమము పట్టణములలోనే సాగుచున్నది. పెద్ద ఎత్తున సహకారసేద్యమును ప్రభుత్వము ప్రోత్సహించవలెను. గ్రామీణులకొరకు వస్తువిక్రయ అరువు సంస్థ లేర్పరచి, గ్రామీణులకు కనీసరమగు వస్తువులను కంట్రోలుధరలకు అందించవలెను. తామే వ్యాపారము సాగించగలుగుచో ఫలసాయమంతయు తామే కొని ప్రభుత్వము మధ్యవర్తులకు స్వస్తి చెప్పవలెను. చౌకధరలకు ఆరోగ్యకరమైన భోజనములు ఏర్పాటు చేసి, వానిని ప్రభుత్వములు అన్నిచోట్ల అందునట్లు చేయగలిగినచో ప్రజలు స్వంత పాకములు మానెదరు. ఇందువలన ఆహార దుర్వ్యయము అరికట్టును."

ప్రాయోపవేశం చేస్తున్న స్వామిజీ స్థితి

చెన్నపట్నం, ఫిబ్రవరి 4: హిందూ మత ధర్మాదాయముల చట్టసవరణ బిల్లు శాసనసభలో ప్రవేశ పెట్టకుండా చేయుటకై 12 రోజులక్రిందట మంచి నీళ్ళైనా పుచ్చుకొనకనే నిరాహారదీక్షను ప్రారంభించిన స్వామి సత్యానంద సరస్వతిగారు దినము దినము మరింత బలహీనమగుచున్నారు. ఆయన బరువుకూడా క్రమేణా తగ్గుచున్నది.

నేడు అసెంబ్లీలో రాజన్‌గారు మతాధికారం మార్చేబిల్లును ప్రవేశపెట్టారు.

తుయనిరోధక ఇంజక్షనులు

మదరాసు, ఫిబ్రవరి 3: తుయనిరోగ నిరోధక ఇంజక్షనులను మదరాసు ప్రభుత్వము, కార్పొరేషను కలసి ప్రచారము చేయుదురని తెలియుచున్నది. ప్రపంచం ఆరోగ్యసంస్థ ఈ నెల 12 వ



రు. 500 బహుమతి

(గవర్నమెంటు రిజిస్టర్డు)

సెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనుము.

రంగులు వాడవద్దు. మా ఆయుర్వేద నువనన 'సెంట్రల్ మోహిని తైలము' వాడుడు. 60 ఏండ్లవరకు మీ నెరసిన వెంట్రుకలు నల్లగా మారును. కంటిచూపు బాగుపడును. తలనొప్పిని మాన్పును. వెంట్రుకలు కొద్దిగా నెరిస్తే రు2-8ల బుడ్డీ కొనండి. 3 బుడ్లు ఖరీదు రు 6-8; ఎక్కువగా నెరిస్తే రు 3-8 ల బుడ్డి వాడండి. మూడు బుడ్లు ఖరీదు రు 9/- తలంతా నెరిస్తే రు 5/-ల బుడ్డి వాడవలెను. మూడుబుడ్లు ఖరీదు రు 12/- ఇది ఫలనిచేయలేదని రుజువుచేస్తే రు 500/-ల బహుమతి. నమ్మకానికి రు 0-1-6 స్టాంపులు పంపి గ్యారంటీ తీసుకొనవచ్చును.

Shri Dinrakshak Aushadhalaya,
No. 53, P. O. Titaghar (24 Pargs)

నెరసిన వెంట్రుకలు పోగొట్టుకొనండి

రంగులో కాదు, మా ఆయుర్వేదీయ పరిమళ తైలము మీ తెల్లజుట్టును, స్వాభావికమైన నల్లదనముగలదిగా జేసి, మరల ఎన్నటికి తెల్లపడకుండచేయును. మెదడు దౌర్బల్యము, చికాకు, తలనొప్పి-మున్నగు వానిని కుదుర్చును. దృష్టి పాటవమును పెంపొందించును. నమ్మకము లేనిచో. మీ పొమ్ము వాపసు చేయుటకు పూచీ. కొద్దిగా నెరసినచో వెల రు. 2-8-0 ఇంకను మొక్కువగా నెరిస్తే 3-8-0. అంత నెరిస్తే 5-0-0

L N GUPTA PHARMACY
No. 132 P. O. Rajdhanawarr,
Hazaribagh.

వసంతకుసుమాకరం

మధుమేహము, రాచపురుపులు, జీర్ణ సుఖవ్యాధులకు అమృతము.

విదేశములయందు మా ఔషధము వాడి బడి ప్రఖ్యాతి గాంచినది. 1 తులి రు 25/-

పూర్ణ చంద్రోదయము.

తుయు, శుక్లనష్టము, మేహ ఉదుకులకు, బంగారము కలసియున్నది. 1 తులి రు 20/-

శ్రీ కృష్ణ ఆయుర్వేద ఫార్మసీ, ఏలూరు.

గనోక్వెల్
తిన్నిపెగరకు గంటలలోగుణము
ఈశ్వరపార్శ్వరెడ్డిమార్గ

సహకారసంఘములు వస్తూత్పత్తికి ప్రాధాన్యమివ్వవలెను

మంత్రి చంద్రమౌళిగారి ఉద్బోధ

అనంతపురంజిల్లా బాంకు రజతోత్సవము

అనంతపురం, ఫిబ్రవరి 2: అనంతపురం జిల్లా సహకారక కేంద్రబాంకు రజతోత్సవము నిన్న సహకారశాఖామంత్రి గౌ॥ శ్రీ కట్టూరి చంద్రమౌళిగారి అధ్యక్షతను జరిగెను.

బాంకు భవనము సుందర ప్రత్యేక నిర్మితమై, చక్కగా అలంకరింపబడిన పందిరిలో మండలోద్యోగులు, ప్రజాప్రతినిధులు, జిల్లాలోని ఐదువందల సంఘముల నుండి వచ్చిన ప్రతినిధులు, పురప్రముఖులు సమావేశమైరి. శ్రీ ఆనందరావుగారి జాతీయగీతాలాపముతో సభ ప్రారంభమయ్యెను.

జిల్లా బాంకు అధ్యక్షుడు శ్రీ పప్పూరి రామాచార్యులగారు అతిథులందరికి ఆహ్వానమొసంగుచు బాంకు యొక్క క్రమాభివృద్ధిని, దాని సంగ్రహచరిత్రను దాని యభివృద్ధికి పాటుబడిన పూర్వ అధ్యక్షుల కృషిని స్పష్టముగా నివేదించిరి. ప్రజాప్రభుత్వములో సహకారోద్యమము ఇతోధికముగ వృద్ధికాగలదని ఆశించుచు, పూర్వమువలె లాభములు లేక, సిబ్బందీ మొదలగు ఖర్చులు విపరీతముగ పెరిగిన ఈ కాలములో లావాదేవీ లెంత హెచ్చినను బాంకు సుస్థిరత కిది ప్రమాదహేతువని గ్రహించుటవసరమనియు, సహకార సంఘములు కేవలము ఋణదాన సంగ్రహసంఘములుగా మాత్రమేగాక మంత్రిగారు అనుకొన్నట్లు సకలార్థ సాధక సంఘములుగా నుండుటకనని ఆశించిరి. గవర్నర్ జనరల్ సి. రాజగోపాలాచారి, ప్రధాని రామస్వామిరెడ్డి, బి. గోపాలరెడ్డి, అవినాశలింగంశెట్టి, వేముల కూర్మయ్య మొదలగు రాష్ట్రమంత్రులు, సహకార సంఘముల రిజిస్ట్రారు, ఇతర జిల్లా బాంకు అధ్యక్షులు, అభిమానులు పంపిన శుభాకాంక్షలను చదివిరి.

రజతోత్సవ చిహ్నముగా బాంకు భవనముపై నిర్మింపదలచిన హాలుకు చంద్రమౌళిగారు శంఖుస్థాపన చేసిరి.

బాంకు ప్రారంభమున అధ్యక్ష కార్యదర్శులుగా నుండిన రా॥ సా॥. పి. ఆదిమూర్తిరావు, హట్ట శివరావుగార్ల ఛాయాచిత్రములను శ్రీ. కె. యస్. రాఘవాచార్యులుగారు బాంకు భవనమున ఆవిష్కరణ మొనర్చి, వారి గుణగణములను సేవాపరతను ప్రశంసించి, వారి ఆశీర్వాదబలమున బాంకు దిన దిన ప్రవర్ధమానమై ప్రజోపయోగముగ నుండగలదని ఆశించుచు ప్రసంగించిరి.

అధ్యక్షోపన్యాసము

తదుపరి సభాధ్యక్షులగు గౌ॥ చంద్రమౌళిగారు సహకారసంఘముల కార్యక్రమము వస్తూత్పత్తి పైనను, వాటిని విక్రయించి గిరాకీ యేర్పరచుటలోను కేంద్రీకరింపబడవలెననియు, వడ్డీ వ్యాపారమే ప్రధాన లక్ష్యముగా నుండరాదనియు తెలుపుచు ఇట్లుపన్యసించిరి.

"రజతోత్సవములో పాల్గొనుమని ఆహ్వానించిన గురుతుల్యులు శ్రీ. రామాచార్యులుగారికిని, బ్యాంకు పాలకవర్గము వారికిని కృతజ్ఞుడను. సహకారోద్యమము బ్రిటిషు పరిపాలకుల కాలమున ప్రారంభమైనట్లు పలువురు పొరబడుచున్నారు. సహకారములేక ఏ సంఘమును నిల్వజాలదనుట సువిదితము. ఈసిద్ధాంతము అనాదిగా ప్రచారములో నుండునదియే. ఇది శాశ్వతమైనను, ఆదర్శములు అమలుపరుచుటలో అవలంబించుమార్గములు మార్పుచెందుచువచ్చినవి. ప్రతిఫల సూన్యమను ఈపకారాభిలాష లేకున్నను బ్రిటిషువారు స్వప్రతిష్ఠాభివృద్ధి లక్ష్యముతో ఈసంస్థలు స్థాపింపకతప్పలేదు. కాలానుగుణ్యముగ చెడుగు నుంచి గూడ మంచి ఉద్భవించుట సహజమే. దృష్టాంతమునకు దుహాత్ముని అహింసాసిద్ధాంతి విజయముగా కొనవచ్చును. శాంతిధర్మ సంస్థాపనార్థము ప్రపంచసంగ్రామములు తప్ప అన్యమార్గములేదని చాటెన ఈనవయుగములో మహాపురుషుడు మహాత్ముడు తద్విన్నమగు అహింసామార్గమే సుస్థిర శాంతి స్థాపనకు, లోకకల్యాణమునకు మార్గమని, హిందూప్రాచీన జీవితవిధానాన్ని క్రోడీకరించి ఆధ్యాత్మిక విధానమును ప్రబోధించినపుడు, విద్యాధికులగు పట్టభద్రులు ఆ విధాన సఫలతను శంకించిరి. వ్యాఖ్యానించిరి. కాని తుట్టతుదకు ఆయా ధ్యాత్మిక శక్తియే విజయమొంది, సుస్థిర శాంతి కిదే మార్గమని పాశ్చాత్యనాగరక, శాస్త్రప్రవీణులుకూడ ఒకరొకరే గుర్తించుచుందురు గమనార్హము. సహకార సంఘముల ప్రధానలక్ష్యము స్వార్థరహితసేవ. సంఘ శ్రేయస్సమయమునగూడ ఈసహకార సిద్ధాంతమును అశాంక్షించుచున్నాము. శాంతి నిస్వగలదని యొక్కటియే. ఈసంఘములు బీదలకు కొందరికి ధనసహాయ మొనర్చినదివాస్తవమే గాని అది అత్యల్పము. ఏ వడ్డీ వ్యాపారము సంఘ నాశకమని హేయముగా భావించితిమో దానినే ప్రధానముగ పరిగణించుట వాంఛనీయముగాదు. కాన ఈ సంఘముల కార్యక్రమము విస్తరించుకొని వస్తూత్పత్తి వస్తువిక్రయము, వ్యవసాయము, కొరముట్లు ఎరువులు తయారుచేయుట మొదలగువాటికి ప్రాధాన్యమిచ్చి, ఆహారాది నిత్యజీవితావసరముల కొరతతీర్చి దారిద్ర్యనిర్మూలనకు ప్రయత్నించుట అతిముఖ్యము; ఈ కార్యక్రమము పట్టుదలతో నిర్వహించుటవసరము.

స్వరాజ్యము వచ్చినను, ప్రజలలో నిరాశాభావము ఈర్ష్య ప్రబలియున్నది. ప్రజలలోని దారిద్ర్య అజ్ఞానములను దుర్వినియోగ పరచుకొని స్వార్థపరులు రాజకీయ ప్రయోజనములకు ప్రయోగించుకొనుట విచారకరము. పర ప్రభుత్వములలో పాలక పాలితులు వేరు. నేడట్లుగాదు ప్రభుత్వము ప్రజాప్రతినిధులచే నిర్వహింపబడుచున్నది. ప్రజాసహకారము లేనిదే ప్రభుత్వము సాగలేదు. స్వయంకృషి, పోషకత్వము మన నాయకుడు నిర్మాణ కార్యక్రమములో బోధించెను. సహకార సంఘములీ కార్యక్రమ మనుసరింపవలెను. వ్యవసాయ సంఘములు, మార్కెటింగు సంఘములు వస్తువిక్రయ సంఘములు, వస్తూత్పత్తి సంఘములు విరివిగా అభివృద్ధియై వస్తూత్పత్తి కెక్కువ ప్రాధాన్య మివ్వగోరుచున్నాను, రాయలసీమ సహకార విచారణసంఘ నివేదికలోని అంశములను ప్రభుత్వము త్వరలో అమలుపరచగలదు."

పి. రామాచార్యులగారి వందన సమర్పణతోను ఫలపుష్ప వినియోగముతోను మంగళవాద్యములతో సభముగిసెను మంత్రిగారి గౌరవార్థము రాత్రి విందు జరిగెను.

తిరుచానూరు ప్రజల విజ్ఞప్తులు

గౌ॥ చంద్రమౌళిగారు తిరుపతినుండి తిరుచానూరికివల్లి ఒక బహిరంగసభలో పుపన్యసించిరి. స్థానిక పంచాయతీబోర్డు తరపున శ్రీమునికృష్ణ పెళ్ళిగారు స్వాగత పత్రమును సమర్పించిరి. ఈగ్రామంలో పోలీసుస్టేషను వెనుకనున్న బావినుండి, యంత్రసహాయముచేత నీరు చేదతోట్టిలో నింపుకొని కొళాయిలద్వారా మంచినీటి సరఫరా చేయవలెనని, వీధులకు విద్యుద్దీపములు వేయించవలెనని, ఒక వైద్యశాలను ఏర్పరచవలెనని, పంచాయతీబోర్డు ఆదాయమును అభివృద్ధిచేయుటకుగాను, ప్రస్తుతం తిరుపతి పురపాలకసంఘమునకుపోవు యాత్రికుల పన్నును పంచాయతీబోర్డుకు ఇప్పించవలయునని, ఈగ్రామమును తిరుపతి మునిసిపాలిటీలో చేర్చరాదని, అపత్రములో కోరబడెను. గ్రామకాంగ్రెసు తరపున ఒక స్వాగతమును శ్రీ శృంగారం సమర్పించిరి. బండ్ల కార్మికసంఘంవారు స్వాగతపత్రము సమర్పించుచూ, బస్సు సర్వీసు ఏర్పడినందుచేత తమబ్రతుకు తెరపు పోవుచున్నందున బస్సు సర్వీసులను నిల్పివేయవలెనని కోరిరి.

మంత్రి పుపన్యసించుచూ రైతులు కష్టపడి పంటలుచేసి వృత్తిని అధికము చేయవలయుననియు, అతి శీఘ్రములో పంచాయతీ బిల్లు శాసనసభలో పెట్టబడుననియు, అది చట్టమైన పిమ్మట, ప్రస్తుతం వుండే ఇబ్బందులను ఆయాసంస్థలే తీర్చుకొనవలసి వీలుంటుంపనియు చెప్పిరి. నీటివసతి గురించి చెప్పుచు, ప్రభుత్వ ఆర్థికస్థితి కూడ అధికముగా లేదు గనుక, ప్రజలబద్ధ విరోధమైనా, చందానో వసూలు చేసి, బోర్డు నుండియు కొంతిపెట్టి పనులు చేస్తే ప్రభుత్వంవారు కూడ తమకు సాధ్యమైన గ్రాంటును' ఇచ్చుటకు ప్రయత్నిస్తారు గాని, మొత్తము ప్రభుత్వంవారే ఇవ్వాలంటే అది జరగని మాటఅనిరి. తిరుచానూరు గ్రామమును తిరుపతి మునిసిపాలిటిలోపుకలువిషయమునుతాము ఇష్టపడే వినుచున్నారనియు, ప్రజలకు ఇష్టములేని పనులను చేయడం ప్రభుత్వంవారి పద్ధతి కాదు గనుక తిరుచానూరు ప్రజలకు ఇష్టములేక పోతే నిర్బంధం ఉండదనిరి.

శ్రీ వి. మునుస్వామి నాయుడు సభకు అధ్యక్షత వహించిరి. సభానంతరం మంత్రిగారు దేవస్థాన కమిషనర్ శ్రీ బి. వీరాస్వామి నాయుడుగారితో పద్మావతి దేవాలయానికి వెళ్లి దర్శనం చేసుకొని, తిరుమల వెళ్ళిరి.

రేణిగుంటలో గాంధి శిలావిగ్రహావిష్కరణ

తిరుపతి, ఫిబ్రవరి 1: మంత్రి చంద్రమౌళిగారు సర్వోదయ దినంనాడు రేణిగుంటలో మహాత్మాగాంధి శిలావిగ్రహమును ఆవిష్కరించిరి. ఆసందర్భపు సభకు శ్రీ టి. కె. టి. యస్. ఆర్. తాతాచారిగారు అధ్యక్షతవహించిరి. మంత్రిగారు మొదట నేటిదినం గాంధిగారి శ్రాద్ధదినం గనుక, స్వాగతపత్రము ఏమియు చదువద్దనియు, వాటిని తామే చదువుకొని గమనించెదరని చెప్పిరి. అంతుపై రేణిగుంటపంచాయితీబోర్డు తరపున శ్రీ యం. చెన్నారెడ్డి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున శ్రీ స్వామి రెడ్డిగార్లు స్వాగతపత్రములను సమర్పించిరి.

మంత్రిగారు ఉపన్యసించుచు మహాత్మగాంధి మన దేశమునకు చేసినసేవను పొగడి, వారి ఉపదేశములను చక్కగా ప్రజలు ఆచరణలో పెట్టవలయునని. హింసాతత్వం పుపయోగము లేదనిరి. ప్రపంచమంతా కూడ అహింసా విధానము యొక్క కొప్పళ్ళనిమూర్చ ఆశ్చర్యపడుచున్నారనిరి. మహాత్మాగాంధిగారు తొలి నుంచి స్వయంపోషకత్వం కావాలని చెప్పకొచ్చిరని, కనుక ప్రజలందరుకూడ, తమకు కావలసిన గుడ్డలను స్వయంగా నూలు వడికి తయారు చేసుకోవలయునని, గాంధీజీ చెప్పిన తదితర కుటీర పరిశ్రమలను కూడ అభివృద్ధి చేయవలెనని, ఈ ప్రకారము చేసినచో మనదేశానికేగాక, ప్రపంచానికే మంచిదనిరి. సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్‌వారు మంత్రిగార్కి విందు చేసిరి.

మధ్యాహ్నం మంత్రిగారు కాళహస్తి వచ్చిరి. కందాడుసుండే పాపానాయుడు పేటకు గోర్డులేక ప్రజలు యిబ్బంది పడుతున్నారని ప్రజలు చెప్పకొనిరి, దానికి కావలసిన స్థలముకూడ ఇస్తామని కాళహస్తి సుండి అప్పర్ క్లిక్కికూడ గోర్డులేక ఇబ్బంది గాయున్నది. ఈగోర్డు పెట్టుటకు కావలసిన ఏర్పాట్లు చేయుమని, మంత్రిగారు, స్థానిక ఉద్యోగస్తులకు సలహానిచ్చిరి.

ఏలూరు పురపాలక సంఘ సమావేశము

పరిపాలనా నివేదిక కాస్టింగ్ ఓటుతో, ఆమోదింపబడుట

ఏలూరు, ఫిబ్రవరి 1: ఈ పురపాలక సంఘ సాధారణ సమావేశమొకటి నిన్న సాయంకాలం అధ్యక్షుడు శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారి అధ్యక్షతను జరిగెను. అగ్రహారం మిడిల్‌స్కూలులో వ్యవసాయమున్నూ, హైస్కూలులో నేతిధూమున్నూ, ఈదర సుబ్బమ్మదేవి హైస్కూలులో ప్రసంగమున్నూ వృత్తి విద్య లక్ష్యంద ప్రవేశపెట్టుటకున్నూ, మహాత్మాజీ కంచువిగ్రహములను తెప్పించి ప్రతిష్ఠించుటకు రూ 2250/-ముంజూరు చేస్తున్నూ తీర్మానించిరి.

పురపాలకసంఘము 1947-48 పరిపాలనా నివేదిక మరల చర్చకు వచ్చెను. ఇదివరలో ఈ నివేదికను కౌన్సిలువారు పూర్తిగా, నిరాకరించిరి. దానిపై ప్రభుత్వమువారు దానిని కౌన్సిలువారి పునర్విమర్శకు పంపుచూ, పూర్తిగా నిరాకరించితిమనే తీర్మానమునకు బదులుగా, నివేదికయందు తమ కసమ్మతియగు విషయములను ప్రత్యేక తీర్మానరూపంగా నిరాకరిస్తూ తెలుపవలసిందని కోరిరి..దాని మీద నేటి సమావేశంలో శ్రీ కామరాజు వెంకటరావుగారు "కౌన్సిలుసమావేశంలో తోటిసభ్యుల గౌరవమునకు భంగము కలిగించుటవలన చైర్మన్‌గారిచర్యకు కౌన్సిలువారు తమ అసమ్మతి తెలుపుచూ, నివేదికను ఆమోదించడమైనదని తీర్మానము ప్రతిపాదించిరి. శ్రీ క. కన్నయ్యగారు బలపర్చిరి. ఓట్లు తీసికోగా 14 గురు అనుకూలంగాను, చైర్మన్‌గారితోసహా 14 గురు వ్యతిరేకంగాను ఓటుచేసిరి. ఆపైన చైర్మన్ గారు తమ కాస్టింగ్ ఓటునుకూడా వ్యతిరేకముగా యిచ్చుటవలన తీర్మానము వీగిపోయెను. దానిపై తీర్మానము వీగిపోయినట్లునూ, పరిపాలనా నివేదిక ఆమోదింపబడినట్లునూ, చైర్మనుగారు ప్రకటించిరి.

గుడివాడ పురపాలక సంఘ సమావేశం

గుడివాడ, ఫిబ్రవరి 1: ఈ పురపాలక సంఘ సమావేశం నిన్న శ్రీ గోనుగుంట సుబ్రహ్మణ్యశాస్త్రిగారి అధ్యక్షతను జరిగెను. స్థానికబోర్డు హైస్కూలు, మిడిల్ స్కూలు, రహదారి బంగళాలను స్వాధీనము చేసికొనుటకును, మహాత్మాగాంధి స్మారకనిధికి రూ 5000/-లు విరాళం యిచ్చుటకును, సం॥ 1951-52 లో పట్టణంలో నీటిసప్లయి స్కీము అమలుపరచుటకును తీర్మానించిరి.

తిరుపతిపురపాలకసంఘ సమావేశం

తిరుపతి, ఫిబ్రవరి 1: ఈ పురపాలక సంఘం నిన్నసమావేశమై, ఏనాది పాకిపని వగైరాలుచేయు సిబ్బందికి ఇండ్లు కట్టించుటకుగాను కావలసిన వివరములను తయారుచేసి సమర్పించమని కమిషనర్‌గారిని కోరుచు ఒక తీర్మానం చేసిరి. ఇందునిమిత్తం ఇదివరకే సరసింహతీర్థం వద్ద స్థలము ఏర్పాటుచేయబడి శ్రీ వి. పి. గిరిగారిచే శంకుస్థాపన చేయబడెను.

విద్యాభివృద్ధికొరకు అధికపనమందిరములు ఏర్పరచవలయుననియు, ఇందుకు కావలసిన వివరములను సంఘమువారికి సమర్పించవలెననికమిషనరుగారిని కోరుచు మరొక తీర్మానంచేసిరి. ఈ తీర్మానములకు శ్రీ ఆర్. పార్థసారథినాయుడుగారు ప్రతిపాదించిరి.

నర్సారావుపేట పురపాలక సంఘ సమావేశం

నర్సారావుపేట, ఫిబ్రవరి 1: ఈ పురపాలక సంఘసమావేశము జనవరి 29 న చైర్మన్ శ్రీ నాగసరపు కృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగెను. 1949-50 సంవత్సరపు బడ్జట్ ఆమోదింపబడినది. సదరు సంవత్సరపు ఆదాయము రు 147819/- ఖర్చు రు 159220/యీపట్టణమున కొన్ని సిమెంటురోడ్లు వేయుటనును, బస్సులు నిలుచుటకు షెడ్డు, కాన్పుల శిశుపోషణ కేంద్రములను స్థాపించుటకును దోర్పాట్లు గావింపబడినవి.

గాంధి స్మారకనిధికి విరాళములు

నిడుబ్రోలు

నిడుబ్రోలు, ఫిబ్రవరి 1: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగా, గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు చాపరాల కృష్ణబ్రహ్మం, కార్యదర్శి బాచిన సుబ్బారావుగార్లు, జనవరి 30 న ఇచ్చట గాంధి స్మారకనిధికి రు. 6807/-లు వసూలు చేసిరి. ఇందులో రూ. 5000/- లు చల్లపల్లి జమీందారుగారు ఇచ్చిరి.

ఈమని

తెనాలితాలూకా ఈమని పంచాయితీ బోర్డువారు గాంధి స్మారకనిధికి రూ. 1116/-లు విరాళమొసగిరి. వల్లభాపురం గ్రామంలో, గ్రామసేవాసంఘం వారు రూ. 178/- లు, తదితరులు రూ. 287/- లు విరాళమిచ్చిరి.

గూడూరు

గూడూరు పంచాయితీబోర్డువారు గాంధి స్మారకనిధికి రూ. 516/-లు విరాళమిచ్చిరి. కాంగ్రెస్ కార్యకర్తలు, నిధి వసూలు నిమిత్తం పాన్నలూరు వీరరాఘవ రెడ్డిగారు అధ్యక్షుడుగ, తన్నీరు రమణయ్యనాయుడుగారు కార్యదర్శిగ మరి 9 మంది సభ్యులుగ ఒకసంఘము నేర్పాటు చేసిరి.

సాలూరు

సాలూరు పంచాయతీ బోర్డువారు స్మారకనిధికి రూ. 500/- లు విరాళమివ్వ తీర్మానించిరి.

సూళ్ళూరుపేట

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు రంగాగారు జనవరి 27 న ఇచ్చటకువచ్చి బహిరంగసభలో ఉపన్యసించుచు, గాంధీ స్మారకనిధికి ప్రజలందరు విరివిగా చందా లివ్వవలెనని ఉద్బోధించిరి. సూళ్ళూరుపేట తాలూకా కాంగ్రెసు కమిటీవారు త్వరలో షుమారు రూ. 2,500/- పంపుతామని వాగ్దానముచేసిరి.

కుష్ఠ * బొల్లి

పైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స. క్యాటలాగుఉచితం. శ.బి. రెడ్డి, ప్రొప్రయిటరు. బి. రెడ్డి & కో. రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా.



చిర కాలం మన్నే ఫిలిప్స్ బైసికిళ్ళు

చిరకాలము మన్నేటట్లు తయారు చేయబడినది ఫిలిప్సు సైకిలే. అది మోటరోడ్లమీద సంభవించే గట్టి ఒడుదుడుకులకు లోగి, సంవత్సరాలకొలది నమ్మకముగా పనిచేస్తుంది. 50 ఏండ్లకుమించిన సైకిళ్లనిర్మాణ అనుభవముగలజనులచేనవీనపరికరములుగల ఫ్యాక్టరీలో ఫిలిప్సు సైకిళ్లు సంకల్పించబడి, తయారు చేయబడుతున్నాయి. సంవత్సరాలకొలది క్రమలేని సైకిలు ప్రయాసాన్ని అనుభవించాలని మీరు కోరుతున్నట్లయితే, ఫిలిప్సు సైకిలే కావలెనని నిమ్కర్షగా అడగండి.

ఫిలిప్స్

అందముగా కనుపడే సైకిలు-చిరకాలం మన్నేటట్లునిర్మింపబడినది.

J. A. PHILLIPS & CO. LTD., BIRMINGHAM, ENGLAND

రిజిస్టర్డు నెం. 8323

REGD. CHEETA 8323
TRADE MARK
SOAP
PALACE SOAP WORKS
PROPS. M. A. THEEN & CHILLY & SONS.
G. T. MADRAS.

No. 9, Acharappan St., G. T. Madras.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

(స్థాపితము: 1911;) "గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంక్"

మాహోంసేవింగ్సు అఫ్ అకౌంట్సు సాటిలేని సౌకర్యములనొసగును

వివరములకు దక్షిణ యిండియా బ్రాంచీలలో దేనికైనను వ్రాయుడు.

దక్షిణ యిండియా బ్రాంచీల జాబితా

ఆర్కోనం, అంబాసా, అత్తాయి, అంబాపముద్రం, బెంగుళూరు, బల్లారి, బెజవాడ, కాలికట్ కన్నమూరు చిదంబరం, చైనాబజారు (మద్రాసు), కాకినాడ, కొచ్చిన్, కోయంబత్తూరు, కుంభకోణం, కడప, ధారవారం, దోవ్ (ద్రోణాచలం), దిండిగల్, ఏలూరు, ఎర్నాకులం, ఈరోడ్, గుంటకల్, గుంటూరు, కరూర్, కొట్టాయం, కొత్తూర్, కోవిల్పట్టి, కుంటకోణం, కర్నూలు, మద్రాసు, మదురై, మంగళూరు, మౌంట్‌రోడ్ (మద్రాసు), నంద్యాల, పొల్లాచ్చి, పకరోడి, క్విలాన్, రాజమండ్రి, రాజపాలయం (రామనాడ్ జిల్లా), సేలం, పాత్తూరు, కాదేవల్లిగూడెం, కాదివత్రి, తంజావూరు, తేని, తిరువన్నేలి టౌన్, తిరువన్నేలి జంక్షన్ తిరువూర్, తిరువారూర్, తిరువణామల్లి, త్రిచూర్, బ్యూటికారిన్, ఉడుమలపేట, వెల్లూరు, విరుదువగర్,

బ్యాంకుయాజమాన్యం సర్వీసియరీ కంపెనీ ఎగ్జిక్యూటరీ మరియు ట్రస్టీ వ్యాపారమును చేయును.

మరణావస్థలో నున్నవాని ప్రాణము కాపాడబడెను.

"మహాశక్తిదాత యొక్క అద్భుతములు, కాంగ్రెసు సిపార్సులు.

"బాధితులెల్లరకు ఈ ఔషధమును సిఫార్సు చేయవలసినదిగా మా ఫాకకుల నెల్లను కోరుచున్నాము." కాంగ్రెస్, ఢిల్లీ.

గమనిక:-ఇచ్చట ప్రచురించబడిన యోగ్యతాపత్రముల అసలు ప్రతులను, షాజహాన్‌పూర్‌లోని మా ప్రధాన కార్యాలయములో ఎప్పుడైనను తనిఖీ చేసికొనవచ్చును.

వైద్యభూషణ పండిత తారాదత్త శర్మ, హెచ్. హెచ్. బహ్వాల్‌పూర్ నవాబుగారి మామగారైన బలి ఫాహయత్ మహమ్మద్‌ఖాన్‌గార్ల బహు ప్రయత్నములవల్ల కాలాటి పర్వతశ్రేణికి చెందిన మహాత్మా రత్నగిరిగారి ఈ అమృత రసాయనము. మిక్కిలి ముదుసలియైన ఒక గొల్లవానికి యేరీతిగా పునర్యౌవనప్రాప్తికి కారణభూతమైనది పత్రికా పాఠకులకు సువిదితము.

మేమే కాకుండా, ఈ ఔషధమును తయారుచేసి వాడిన ఇతరులుగూడ జీవితాశ వదలిన రోగికి విది యిచ్చినచో రెండు రోజులలో ఆరోగ్యవంతుడగుట కాగలదని ఏకగ్రీవముగ నంగీకరించిన విషయము. ఒకవారం రోజులలో దుఃఖవికాసము గులాబిరంగు దాల్చును 3 వారములలో దేహస్థితియంతయు ఆశ్చర్యకరమగు పరిణామమందును. ఒక మందలము తదనంతర రోగి పూర్ణారోగ్యవంతుడగుటయే కాకుండ కొన్నిశేర్ల తూకముగూడ పెరుగగలడు. ఇది వీర్యనష్టము, స్వప్నస్టలనము, రక్తహైన్యము, పుంస్త్వహీనత, అకాలలేమి, దగ్గు, జలుబు, తొడ్డుపడినెము, లివర్ ప్లీహ్న్.వ్యాధులు, అతి మూత్రము మున్నగు సకల పురుషవ్యాధులకు, ఛ్వాకోరియావంటి స్త్రీ వ్యాధులకు ప్రత్యేక ప్రసిద్ధౌషధము. దీనిని సేవించినచో మధురయౌవనము, దీర్ఘాయువు తప్పక కలుగును.

భారతీయౌషధములందు పోయిన నమ్మకమును తిరిగి ఈ మహాశక్తిదాత కలిగించినదని మద్రాసు, జాబావిల్లా, పెరియార్ డాం మాజంటెండెంటు అయిన పి. ఆర్. జె. ఎస్ ఏ. ఎం. ఐ. ఎస్. ఇ. గారు వ్రాయుచున్నారు 12 పౌనుల తూకము హెచ్చినదనీ, ఆరోగ్యము తనను, మిత్రులుగూడ గుర్తుపట్టజాలనంత అద్భుతముగా బాగుపడినదనీ మలయాలోని నోవాస్కాటియానుండి కె. ఐ. కుమారన్‌గారు వ్రాయుచున్నారు. రంగూనులోని కె. కె. దత్తగారు, చాలకాలముగా బాధించుచున్న మూలశంకవ్యాధిపోయి 8 పౌనుల తూకము పెరిగితీననియు. 10 ఏళ్ళకు పూర్వముకంటె యిప్పుడు తన యారోగ్యము చాల బాగున్నదనియు వ్రాసిరి బోపాలులోని మెసర్సు రాజక్ష బాల్మాకండ్. ఈ ఔషధము మృత్యువునోట నున్నవారిని బ్రతికించినదని వ్రాసిరి. గౌతానాలోని డాక్టర్ రామేశ్వర దయాళ్ వైద్యగారు, ఈ మందు ఎప్పుడూ వ్యర్థకాలేదనియు, 380 మంది రోగులకు పనిచేసినదనియు చెప్పుచున్నారు.

బారిల్లీలోని ఆర్. ఎస్. గారు, దీనివల్ల అతి మూత్రవ్యాధి శాంతించినదనియు, తానిప్పుడు 20 ఏళ్ళ యువకునివలె నుంటిననియు నుడువుచున్నారు. ఆఫ్రికాలోని ఆర్. ఎస్. సందర్ గారు ప్రపంచకములో దీనికి సాటియైన మందే లేదనుచున్నారు.

కాశ్మీర్ మాజీగవర్నరు కె. బి. నిహెచ్. హుసేనహమ్మద్, కలింపురి సంస్థాన్, రాజా బహదూర్, నాటర్‌రాజ కార్యదర్శి, సింహళములోని పురంపాలంగారు, మైసూరు సంస్థానపు ఎం. కృష్ణస్వామిగారు, గుంటూరుజిల్లా కోర్టులోని కె. గోపాలకృష్ణాగారు, దూలాలోని శా. అవినాశచంద్ర చక్రవర్తిగారు, బారిసాల్‌లోని సలిసీకాంత ఆయుర్వేద ఆచార్యగారు, శక్కాలోని లేడీ డాక్టరు సుశీలా సుందరీదేవి మున్నగు అనేకమంది ప్రఖ్యాతపురుషులు మహాశక్తిదాతను విశేషముగా పొగడియున్నారు.

దీనిపేరు, ప్రక్రియా విధానము, అసలు మాత్రము అన్నీకూడా మా పేర భారత ప్రభుత్వమువారిచే రిజిస్టరు చేయబడినవి.

పాఠకులెల్లరు, సందేహాలన్నీ వదలి, పూర్తి విశ్వాసముతో, మహాశక్తిదాతను మండలము రోజులు సేవించవలసినదిగా సలహానిచ్చుచున్నాము. మందు ఈక్రిందివిధముగా తయారైనది:—

20 తులాల అచ్చ ఉక్కురవ్వల (పొడి) ఒక తులము శుద్ధమైన తెల్లపాషాణము 1¼ మాష బీమసేనికపూరు. పుతకపుమారి రసములో బాగుగా నూరి, దానిని 6 శేర్ల, ఆవుపిడకలలో పుటము పెట్టుడు. మళ్ళీ దానిని 1 తులము హార్డ్ వర్కు, 1¼ మాష-బీమ సేనికపూర్‌తో కలిపి నూరి పై విధముగా చేయుడు. మూడవసారి దీనిని 1 తులము శుద్ధ పాదరసముతోను, 1¼ మాష బీమసేని కపూర్‌తోను కలిపి నూరుము. నాలుగవసారి, ఒక తులము అచ్చమైన అమ్లసరగంధకము, 1¼ మాషకపూర్ బీమసేని కలిపి పై రీతిగా చేయుడు. ఆ తరువాత అపై ప్రతి ప్రక్రియ నాలు పర్యాయములుగా మొత్తము 18 పుటములు పెట్టుము. దీనికి తరువాత అం

లిథో ప్రింటింగ్

అగ్గిపెట్టెలు, సబ్బులు, టీ, కాఫీ, సోడా, పరిమళద్రవ్యములు, మందులకు వాటికి వలయు అన్నిరకముల కలర్ లేబిల్సును, సినిమాలకును, తదితర పరిశ్రమలకు వలయు వాల్ పోస్టర్సును, షో కార్డులను, తక్కిన ముద్రణ చేయబడును.

ఈ క్రింది చిరునామాకు వ్రాసి వివరములు తెలిసికొనుడు.

THE CORONATION LITHO WORKS,
P. B. No. 2. SIVAKASI. S. I. R.

వచనమేసి ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయుడు

టెండరు

అనంతపురము జిల్లా బోర్డు ఆఫీసు

టెండరు మూలమున తెలియచేయడ మేమనగా 1949-50 సంవత్సరమునకు అనంతపురము జిల్లా బోర్డుకు కావలసిన స్టేషనరీసామానుల సీల్డు టెండర్లు 28-2-49 న లేదీ 3 గంటల తోపల పంపుకోవలెను. టెండర్లు ప్రకటన దరఖాస్తులైన ఫారంపంపబడును

చి. వీరేశ్వరలింగమూర్తి,
31-1-49 స్పెషల్ ఆఫీసరు.

టెండరు నోటీసు

ద్రాక్షారామ పంచాయతి బోర్డు, తూర్పు గోదావరి జిల్లా.

పంచాయతీబోర్డు రోడ్డు రోలర్ కొనుట కు సీలుడు టెండర్లు 10-2-49 లేదీ మధ్యాహ్నము 5 గంటలవరకు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారివద్ద తీసుకోబడును ఎస్టిమేట్లు మొత్తము రు 2,000/- వివరములు పంచాయతి బోర్డు ఆఫీసులో, ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును

మోచార్ల లక్ష్మణరావు, బి. యిసి.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

అడ్రెసు మార్పు

డా. దేశిరాజు ఆంజనేయులు, దంత వైద్యులు, గుంటూరు, అరండలోపేట 1-వ లైను, ఆచారి బ్యారక్సుకు మార్చబడెను.

కావలెను

డిపార్టుమెంట్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు

రూరల్ వాటర్ సప్లయి స్కీము

క్రింద బోర్జెల్ పంపులు నిర్వహించుటకుగాను 73 మంది మెకానిక్కు ఉద్యోగములకు 1949 ఫిబ్రవరి 28-వ తేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. మిలిటరీ పరిశ్రమలలో పనిచేసిన మెకానిక్కులు ఉద్యోగములలో కనీసము III-వ పారంపరకైనను చదివియుండవలెను.

2. బయట పనిచేయుటకు శారీరకముగా లిగియుండవలెను.

వయసు 1-7-49 లేదీన 20 యేండ్లకు తక్కువ యుండరు దడు జీతము స్కేలు, నెలకు 40-1-60.

సెలెక్టుచేసికొనబడిన అభ్యర్థులు. మధురలో రెండు నెలలు శిక్షణ యివ్వబడుదురు. ఈ కాలములో వారికి నెలకు రు 125-లు స్టయిపెండ్ యివ్వబడును 5 ఏళ్ళ వరకు గవర్నమెంటులో ఉద్యోగము చేయుదుమనియు, ఈలోపుగా డిశ్చార్జి కోరియెడల స్టయిపెండ్ వాపసుచేయుదుమనియు వారు ఒక బాండు వ్రాసియివ్వవలెను

రిజిస్ట్రేజరీలో గాని, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ యిండియాలో గాని XXXII ఇండస్ట్రీస్-మిస్ లేనియస్ రసీదులు" అను హెడ్డు క్రింద రు 5/-లు కట్టి పదరు పలాను ప్రతి వరి ఖాస్తుతో జతచేసి పంపవలెను. వారి నవతిన పరించి టెండు యోగ్యతాపత్రములు పూడ పంపవలెను. మిలిటరీ పర్యవసగల అభ్యర్థులు, హరిజనులు యీ రుసుము చెల్లింపనవసరము లేదు

పి. గోవిందనూనాక్,
జాయింట్ డైరక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు.



బస్సు కార్మికుల సమ్మె

పరిస్థితిపై ప్రభుత్వ ప్రకటన

మదరాసు, ఫిబ్రవరి 8. గవర్నమెంటు ట్రాన్సుపోర్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్ల యూనియనును సమ్మెకట్టి నగరబస్సు సర్వీసును స్తంభింపచేయుదుమని పలుమారులు బెదిరిస్తూవచ్చారు. ఇటీవలి సమ్మెలోకూడ ఇంతవరకు 8 సార్లు బస్సు కార్మికులు సమ్మెచేసెదరని సమ్మెజరిగినతరువాత పరిస్థితులను వివరిస్తూ ప్రభుత్వము నిన్న ఒక ప్రకటన చేసెను.

కార్మికులు కోరిన డిమాండులను ప్రభుత్వము పరిశీలించి న్యాయమైనవానిని అంగీకరించుచూ ఒక ప్రకటన చేసింది నగర మేలోని బస్సు సర్వీసువారు తలపెట్టిన సమ్మె ప్రజారక్షణచట్టముక్రింద తప్పదమనుచు కూడా కార్మికులకు హెచ్చరిక ఇవ్వబడినది. అందుమీదట కార్మికులు 11-7-48 న ఇచ్చిన సమ్మెనోటీసును ఉపసంహరించుకొనిరి. మరల 13-9-48 న 19 కోర్కెలను తెలుపుతూ అక్టోబరు 9 నుండి సమ్మెచేయుదుమని బెదిరించిరి. డిప్యూటీ ట్రాన్సుపోర్టు కమిషనరుతో జరిగినచర్చల తరువాత 16-10-48 న సమ్మెను ఉపసంహరించుకుంటున్నామని కార్మికులు కోరిన 5 కోర్కెలను మన్నించిన ప్రభుత్వముతో సమ్మెం బెదమని ట్రాన్సుపోర్టు మంత్రిగారి కొక వుత్తరము వ్రాసిరి ప్రభుత్వము కార్మికులు కోరిన 5 కోర్కెలనే గాక వారు కోరని మరొకకోర్కెను కూడా మన్నించినది. యూనియను తప్పితి బెందకురల వాటి పాత్రకోర్కెలను తెలుపుతూ జనవరి 20 న అకస్మాత్తుగా నూతనకంగా ఒక గంట సమ్మెచేయుదుమని బెదిరించిరి ప్రభుత్వమువారు హెచ్చరికచేసినతరువాత గూడ కార్మికులు 20 తేదీన బస్సు కార్మికులు ఉదయం 9-30 నుండి 10-30 వరకు బస్సులను నిలిపివేసి ప్రజలకు అసౌకర్యము కలిగించిరి

ఈ పరిస్థితులలో ప్రభుత్వము సమ్మె చేయుచున్నవారిపైన, సమ్మెను ప్రోత్సహించుచున్నవారిపైన చర్య తీసుకొనవలసిందిగ పోలీసులకు ఆదేశమిచ్చినది. తత్ఫలితంగా ముగ్గురు కార్మికులు, ముగ్గురు యూనియను ఉద్యోగులు అరెస్టుచేయబడిరి. 24 తేదీ సాయంత్రం 5 గంటలకు కార్మికులు ఆకస్మాత్తుగ సమ్మె ప్రారంభించిరి

తేబరు కమిషనరు 24 వ తేదీ సమ్మె పారిశ్రామిక తగాదాలచట్టముక్రింద లాక్రీయముగ ప్రకటించిరి ఖాళీలను భర్తీ చేయుటకు ఎంప్లాయిమెంటు ఎక్చేంజి వారిని కార్మికులను పంపవలసిందిగ కోరితిమి. అనేకమంది విద్యార్థులు సహాయము చేస్తామని ముందుకువచ్చిరి. పోలీసుడ్రయివర్లను, విడుదలచేసి ఇతరసిబ్బందిని భర్తీ చేయుటకు కావలసినపనులు పూర్తి అయినవి ఇంతలో సమ్మెచేయుచున్న కార్మికులలోనూలమంది పనిచేయుదుమనివచ్చిరి ప్రభుత్వము కార్మికులపట్ల కఠినంగావుండవలచదేదు పూర్వప్రవర్తనను పరిశీలించిముందు ఇటువంటి చర్యలకు గడంగమని హామీ ఇచ్చిన కార్మికులను తిరిగి ఉద్యోగములోనికి తీసుకొనవలసిందిగ ఆర్డరుచేయబడింది

సమ్మెకాలంలో సహాయపడిన పోలీసులకు, ట్రాన్సుపోర్టు ఉద్యోగులకు కాలేజి విద్యార్థులకు ప్రకటనద్వారా అభినందనలు తెలిపినది.

ట్రాన్సుపోర్టు యూనియన్ నాయకులపై కేసులు

మదరాసు, ఫిబ్రవరి 2 గవర్నమెంటు ట్రాన్సుపోర్టు కార్మికుల యూనియను జనరలు శెక్రటరీ శ్రీ యం సీ తారాం నాయుడు, జాయంటు కార్యదర్శి టి శంకరన్ ప్రెసిడెంటు, పి రంగనాథం ట్రాన్సుపోర్టు ప్రయివర్లు, లోకనాథ మొదలియార్, ఎలుమలై, జాతాకృష్ణన్ గార్లపై సిటీపోలీసులు జనవరి 20 తే సమ్మె చేసినందుకు చీఫ్ ప్రెసిడెన్సి మాజిస్ట్రేటు యోగుట కేసు నమోదుచేసిరి

• ప్రజారక్షణచట్టము శిక్షను 8 క్లాజు 3 (ఎ) (బి) క్రింద కేసులు నమోదు చేయబడినవి

బెయిలుమీద విడుదల చేయవలసిందిగ నిందితుల తరఫున శ్రీ ఎ యస్ వీర్రి రాఘవన్‌గారు అర్జీ దాఖలు చేసిరి బెయిలు మీద నిందితుల విడుదలకు మా జస్ట్రేటు వుత్తర్వు చేసిరి

రాష్ట్రంలో ఆహార పరిస్థితి

మదరాసు, ఫిబ్రవరి 2 మదరాసు ప్రభుత్వము విలయినంత హెచ్చుగ ఆహార ధాన్యములను కోటాయించి పరఫరా చేయవలసినదని ఇండియాప్రభుత్వమును కోరుచుచేయుచున్నదని ఈ సాయంత్రము విలేఖరులతో ఆహారమంత్రి డా॥ రాజన్ గారు చెప్పిరి

మనము కోరినదంతా పంపుటకు అంగీకరించకపోయిననూ పంపుతామన్నది సరిగా ఫిబ్రవరి నెలలో పంపుదరని ఆశించుచున్నామని అనిరి గత సంవత్సరములలో కోటాయించిన కోటాలు ఇంకా చేరనందుకు విచారమును డా॥ రాజన్ గారు వెలిబుచ్చిరి. వరసగ గత రెండు సంవత్సరములనుండి వర్షాభావముల్ల రాష్ట్రము లోని ఆహారపరిస్థితి క్లిష్టమగుచుంది ఏదో విధంగా గట్టు దినములు దాటించగలమనే భావము నిలిబుచ్చారు డా॥ రాజన్ గారు

రాష్ట్ర ఆహార సలహా సంఘ సభ్యులు

మదరాసు, ఫిబ్రవరి 2 శ్రీ రంగల్లు కోదండరామాచార్లు (నెల్లూరు) శ్రీ వి సి పళనిసామి గౌండరు యం. యల్. ఎ చెన్నరాష్ట్ర ఆహార సలహా సంఘసభ్యులుగ నియమించబడిరి

విజ్ఞాన సముపార్జనా ప్రచారముల ఆవశ్యకత

అడివి బాపిరాజు ప్రభృతుల ఉపన్యాసములు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 1. స్థానిక విజ్ఞాన సమితి తృతీయ వార్షికోత్సవం మొన్నను జరిగెను. కృష్ణాజిల్లా పెంకట్రావుగారు ప్రారంభోపన్యాసము చేసిరి. కార్యదర్శి యద్దనపూడి సూర్యనారాయణమూర్తిగారు హాజరుకాని నిమిత్తము జదివిరి. అధ్యక్షత వహింపవలసిన అడివి బాపిరాజుగారు రానందున వారి ఉపన్యాసమును కార్యదర్శి చదివిరి. అధ్యక్షస్థానమును పసల సూర్యచంద్రరావుగారు వహించిరి.

ప్రతివ్యక్తియు, జ్ఞానాభివృద్ధి గావించుకుని, తాను తరించి, యితరుల తరింపచేయుట కట్టి సమితులు ముఖ్య సాధనములని ప్రతివ్యక్తి తనయెడ, యితరులయెడ, సంఘముయెడల, జీవకోటియెడల, దేవునియెడల నిర్వర్తింపవలసిన ధర్మములు నేర్చుకొనుటకు పాఠశాలలవలెనే ఇట్టి సమితి కార్యక్రమము లెంతయో సహాయకారులని, ఇట్టిసంస్థ లానర్చుసేవను, సద్వినియోగపరచుకొనుట ప్రజాబాహుళ్యము యొక్క విధిఅని, కలిగిన సందర్భత్తో ప్రజాసేవ చేయుచున్నామను ఆత్మసంతోషమే సమితికి ప్రతిఫలము, ఈ సమితి దినదినాభివృద్ధినొంది ఎక్కువ ప్రజోపకారయగునాని అని ప్రారంభకు లుపన్యసించిరి

అధ్యక్షోపన్యాసం

శ్రీ బాపిరాజుగారు అధ్యక్షోపన్యాసంలో ఇట్లు నుడివిరి విజ్ఞాన సమితి సభ్యులు తాము విజ్ఞానం సంపాదించుకోవడమూ, ఇతరులకు విజ్ఞానం నేర్పడం ప్రాథమిక విధులు. ప్రజ్ఞానమంటే, విజ్ఞానాన్ని ఆచరణలోకి పెట్టడము. మీరు ఆరోగ్య సూత్రములు కొన్ని నేర్చుకొన్నారనుకోండి నేర్చుకోవడంమాత్రం విజ్ఞానం ఆ సూత్రాల ప్రకారం దినచర్య నడుపుకోవడం ప్రజ్ఞానం.

మన మాతృభూమి, ఈ భారతదేశము అతిప్రాచీనకాలంనుంచీ విజ్ఞానంలో సర్వదేశాలకూ దేశకర్తృత్వం వహించింది ఈనాడు భౌతికమైన విజ్ఞానంలో కొంత వెనకబడివున్న మాట నిశ్చయం. ప్రజ్ఞానంలో మరి వెనకబడియున్నది ఆధ్యాత్మిక జ్ఞానంలో ఆరితేరిన దేశమైనప్పటికి, భౌతిక విజ్ఞానము జ్ఞానముతో శృతి కలియకపోవటం చేత జ్ఞానం చిందరవందర అయి, ఆధ్యాత్మికము పిచ్చితలలు వేసింది. పండితులు జ్ఞానదుర్విదగ్ధులయ్యారు పాశ్చాత్య విజ్ఞాన కేంద్రులు జ్ఞానదూరదురహంకారులయ్యారు. సాధారణ మానవులు ఈ రెంటా తెలియక పసుప్రాయులయ్యారు ఈ నాటి భారతదేశస్థితి యిది ఈ స్థితికి కారణం పన్నెండు శతాబ్దంనుంచీ దేశం ఆక్రమించుకున్న మహమ్మదీయ సంస్కృతి, ఆ. పనకు 15 వ శతాబ్దంనుంచీ దేశం వాలించిన ఆంగ్ల నీతీ, ఆ రెండు సంస్కృతులకు లోబడిన మన జీవనత్వివనూ—వెదకాలంబుషులకున్న సమ్యక్ స్థితి, తిరువాలి వారికి తిక్కువైనవి. అంతేకన్న తిరువాతి వారికి ఎరి తిక్కువై అర్థపరులపుల స్థితి సంతరించి, పొరుమదురహంకారాలూ అజాత్యాలూ ఎక్కువై, కులం, మతం, తేడాలూ, కుటుంబగర్వాలు యెక్కువై, వక్తిగతిలేక పరాయి సంస్కృతులకూ, భౌతిక శక్తులకూ, లోబడిపోయి నారు భారతీయులు-ఎప్పుడు ధర్మగ్లాని సంభవించినదో, అప్పుడల్లా, భగవంతుడు అవతరించినాడు — కృష్ణుడుగా, బుద్ధుడుగా, ఈనాటికి ఒక పరమబ్రహ్మణ్యుడు, పరమబ్రహ్మర్షి జగద్గురువు, భగవంతుడు మహాత్మాగాంధీ ఉద్భవించి జ్ఞాన విజ్ఞాన ప్రజ్ఞాన సమన్వయంచేసి కార్యవిధానం భారతదేశానికి నేర్పి, తన దేశాన్ని పునరుద్ధరించడమేకాక సర్వ ప్రపంచజాతులకూ, జ్ఞాన, విజ్ఞాన, ప్రజ్ఞాన దివ్యసమన్వయతా స్వరూపమైన ఉత్తమసంస్కార స్థితినిచ్చివెళ్ళినాడు.

నేడు మన రాజ్యము మనకు లభించినదికాగా, మన విద్యావిధానం ప్రజాసంస్కృతికోద్యమములు, ప్రజాప్రభుత్వ దీక్షలు, మన ప్రాచీన మహర్షుల విధానములు, గమనించి యీ నాటికి తగిన రీతులలో సర్వమానవులకు విజ్ఞానబోధగావించవలసియున్నది.

బొజ్జమ్మ హత్య కేసులో తీర్పు

ఏందితునికి ఉరిశిక్ష

ఏలూరు, ఫిబ్రవరి 1 అనుకొన్న ప్రకారంతనతో చేచివచ్చుటకు నిరాకరించిందనే కారణంపైని, బొజ్జమ్మ అనే ఆమెనూ, ఆమె తల్లి కామమ్మనూ, సోదరుడు వీరన్ననూ, హత్యచేసి, యింకొక సోదరుడు పోతరాజును బలంగా గాయపరిచాడని పాలకొల్లు వాస్తవ్యుడు బైకా పల్లి సాహెబుమీద మోపబడిన కేసులో మన గోదావరిజిల్లా సెషన్సుజడ్జీ శ్రీ చలపాని సత్యనారాయణబహదూరుగారు నిందితునికి ఉరిశిక్ష నిధిస్తూ మొన్న గురువారం తీర్పు చెప్పిరి

ప్రాసిక్యూషను కథ

నిందితుడు పాలకొల్లులో బొజ్జమ్మ పొరుగున నివసిస్తుండేవాడు. బొజ్జమ్మ భర్త రంగూనువెళ్లి 8 సంవత్సరాలైంది నిందితునికి బొజ్జమ్మతో సంబంధం ఏర్పడింది. ఇంతలో బొజ్జమ్మ గర్భవతి అయింది. ఊళ్ళోఉంటే అవమానం భరింపలేననీ, ఎక్కడికైనా లేచిపోదామని సాహెబుకు సూచించింది. సాహెబు పరేవన్నాడు పైకం కోసం ఉన్న యిల్లు కాస్తా అమ్మి, వచ్చిన మొత్తం బొజ్జమ్మ చేతిలోపోసి లేచిపోయే ముహూర్తం కూడా నిశ్చయించుకున్నారు. ఇంతలో బొజ్జమ్మతల్లి కామమ్మతో పరిస్థితులన్నీ చెప్పి తాము చేసికొన్న నిశ్చయం సంగతి కూడా చెప్పింది కామమ్మ పసేమి, బొజ్జమ్మ ఊరువదలి వెళ్లిపోరాదని, అలా అమెలేచిపోతే తాను ఆత్మహత్య చేసుకుంటాననీ అంది. దానిమీద బొజ్జమ్మ మర్నాడు సాహెబును కలుసుకున్నప్పుడు, తనతల్లి చెప్పిన ఆటంకం వివరించి, అనుకొన్న ప్రకారం లేచిరాలేననని చెప్పింది. దానితో సాహెబుకు కోపం రెచ్చిపోయింది. 3 వ నాడు ఉదయం బొజ్జమ్మ కాలకృత్యాలు తీర్చుకొని ఇంటికివస్తూండగా ఎదురొచ్చి కత్తితో ఆమెను పొడిచాడు. ఆమె అరవు విని కామమ్మ పరుగెత్తివెళ్ళగా ఆమెను, తరువాత కేకలు విని అక్కడికు పరుగిడివచ్చిన వీరన్నను, పోతరాజునూకూడా అకత్తితోనే పొడిచాడు. బొజ్జమ్మ, కామమ్మ, వీరన్న, పోట్లవల్ల చనిపోయారు. వీరన్న ఏలాగో బ్రతికాడు ఇది అయిన వెంటనే సాహెబు పోలీసుస్టేషనుకు పరుగెత్తికొని వెళ్లి, కత్తి ఒప్పగించి, తానూ అరెస్టయ్యాడు ప్రాసిక్యూషన్‌వారి కథయిది

సాహెబు తాను క్రిందికోర్టులో నేరం చేయలేదనిమాత్రం అన్నాడు. సెషన్సులో తనకీ బొజ్జమ్మకి సంబంధం ఉంటేవదిలుధార్థమని, ఈ సంగతి తల్లికిమాత్రమే తెలియునని, ఈ సంఘటన జరిగిననాడు బొజ్జమ్మ అన్న వీరన్నకు ఈసంగతి తెలిసిందనీ అతడు ఉగ్రుడై, తాను బొజ్జమ్మ గదిలో ఉండగా పట్టుకొని, బొజ్జమ్మను, తనను తల్లిని పొడవబోగా, తాను తప్పించుకున్నాననీ, పోట్లవల్ల బొజ్జమ్మ, కామమ్మ మరణించారనీ, తరువాత వీరన్న తన్నితానే పొడుచుకొని ఆత్మహత్య చేసికొన్నాడనీ, అన్నాడు

జడ్జీగారు తమతీర్పులో ప్రాసిక్యూషన్ సాక్ష్యం నమ్మకపోవడానికి కారణం కన్పించదనీ, నిందితుడు క్రిందికోర్టులో ఏమీ చెప్పక ఊరికోర్టులోమాత్రమే జరిగిన సంఘటన తెలియక తన కథ చెప్పడం, అతడు ఈ కథ అంతా తర్వాత అల్లినట్టు స్పష్టంగా కన్పడుతోందనీ అనిరి,

నిందితుడు చేసినది మహాక్రూరమైన హత్యలనీ, అతనిపై జాలిగన్పగుటకు ఏ విధమైన పరిస్థితులూ కన్పడవనీ అభిప్రాయపడుచూ నిందితునికి మరణశిక్ష విధించామనిరి

కేసులో ప్రాసిక్యూషన్ తరఫున బ్లీడ్ ప్రాసిక్యూటరు శ్రీఅడివి రామారావుగారు, నిందితుని తరఫున శ్రీ పి సుబ్బారావుగారు పనిచేసిరి (స్వ వి)

స్వతంత్ర భారతంలో పత్రికల బాధ్యత

అసఫాలీ ప్రసంగము

బరంపురం, జనవరి 30 స్వతంత్ర భారతదేశములో పత్రికల, రచయితల బాధ్యతలగురించి 25 వ తేదీన బరిస్సా గవర్నరు అసఫాలీగారు పత్రికా రచయితలసమావేశంలో ప్రసంగించిరి ముప్పయి నలభై సంవత్సరాలక్రిందట తాముకూడా పత్రికలలో పనిచేసిరని, బొంబాయి క్రానికల్, సి ఇండిపెండెంటు (అలహాబాద్) ట్రిబ్యూన్ (లాహోరు) పత్రికలలో పనిచేసిరని, ఆనాటి పత్రికా రచనకు, యీనాటికిభేదమున్నదని, ఆరోజులలో కాంగ్రెసుసంస్థవలె స్వాతంత్ర్యంకోసం ఆందోళనచేయుటే ఆశయముగ నుండెడిది, యీనాడు పత్రికల ఆశయం, దేశపునర్నిర్మాణానికి తోడ్పడుటే ఆశయముగా వుండవలెననిరి ప్రపంచములో అన్ని దేశాలలోనూ, ముఖ్యంగా ఆసియాదేశాలలో ఒక కొత్త మానసిక విప్లవం జరిగిందని, వ్యక్తిహక్కులకోసం పోరాటం బయలుదేరిందని చెప్పుచు ఈనాడు యీ దేశాలలో ఇండియా అగ్రస్థానం వహించిందనిరి. ఇండియాలోనున్న జనాభా, ఇండియాలోనున్న ఖనిజసంపత్తి ఏదేశంలోనూ లేదు. అయినా ఇండియా దరిద్రం అనుభవిస్తుంది ఈ దరిద్రాన్ని పోగొట్టాలి పోగొట్టాలంటే వుత్పత్తి ఎక్కువకావాలి. ప్రజలలో ప్రబోధం కావాలి ఇది చేయగలిగింది పత్రికా భవితలే అందుచేత వారి బాధ్యత అధికం. దైవవశాత్తు అనేక కష్టాలు గడిచి గట్టెక్కాము. ఇంకా ఎన్నో వున్నాయి ఎంతో పరిపాలనా భవంకలిగిన దేశాలుకూడా, యిలాంటి కష్టాలక్రిందపడి నలిగిపోవచ్చునేంటే. గత సంవత్సరాంతంలో అనేక కష్టాలు తొలగినవి కాశ్మీరం విషయంలోకూడా, ఒక కొత్త అధ్యాయం ఆరంభమయింది. ప్రాచ్య దేశాలు ఇండియావైపు చూస్తున్నాయి. మొన్న జరిగిన ఆసియా సదస్సుతో ఒక కొత్తశకం ప్రారంభమయింది. అనివారనిరి.

ఒరిస్సా ఇతరరాష్ట్రాలకన్న అదృష్టవంతమైనది ఇక్కడ యితరరాష్ట్రాలలో నున్న యిబ్బందులు లేవనీ, సహజమైన సంపత్తి, ఖనిజసంపత్తి అపరిమితమని, సూచ్‌కండీ, హీరాకుడ్ స్కీములవల్ల విద్యుచ్ఛక్తి అపరిమితంగా తయారవుతుందనీ, ఈ శక్తిని వినియోగించడానికి పెద్ద పరిశ్రమలు కావాలని వీటిని నెలకొల్పడానికి ధనం కావాలని, చురుకయిన మనుష్యులు కావాలని, ఒరిస్సా ప్రజలను పరిశ్రమలవైపు తిప్పే బాధ్యత పత్రికల వారిదని, ఒరిస్సా ప్రజలుముందుకు రాకపోతే, బయటవారిచేత పరిశ్రమలు నెలకొల్పచేయాలనికూడ అసఫాలీగారనిరి

వేదుల సత్యనారాయణశాస్త్రి గారికి సన్మానము

పూనా, జనవరి 30. స్థానిక ఆంధ్ర సంఘం, అనంతశేషమాంబ తెనుగు గ్రంథాలయముల 6-వ వార్షికోత్సవ సందర్భమున ఈ నెల 28 వ శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రిగారికి సన్మానము చేయబడెను పలువురు పెద్దలు పంపిన ఆశీఃపద్యములు, ప్రశంసా పత్రికలు చదువబడెను అనంతరము భమిడిపాటి కామేశ్వరరావుగారి 'పద్దంచేపెళ్లి' ప్రహసనం ప్రదర్శితమయ్యెను

ఆంధ్రరాష్ట్ర సోషలిస్టుపార్టీ ఆడ్‌హాక్ కమిటీ

చెన్నపట్నం, ఫిబ్రవరి 1 ఆంధ్రరాష్ట్రసోషలిస్టుపార్టీ ఆడ్‌హాక్ కమిటీని ఈ దిగువవారితో ఏర్పాటు చేయవలెనదని కె. బి. మీనన్‌గారు ప్రకటించిరి

బి. యస్ మల్లిఖార్జునరావు, కె ఎస్. తిలక్, గోకరాజు శ్రీరామరాజు, నుత్తా రాజారావు, ఆర్ దేవదానము, యం. వెంకటసుబ్బారెడ్డి, టి కె ఆర్ శర్మ, డా॥ శ్రీనివాసరాఘవాచార, చుండి జగన్నాథం, మునూరి బాలకృష్ణ, నన్నపనేని వెంకటరావు (కోశాధికారి) అయినవారు ఆడి చక్రధర్ (కార్యదర్శి)

తూర్పుగోదావరిజిల్లా పార్టీకార్యకర్తల సమావేశమై ఆమోదించినవారిని, ఈకమిటీలోనికి సభ్యులుగా తీసుకొంటారు.

టి. వి. రాఘవయ్యగారి ధర్మము

విజయనగరం, జనవరి 31 శ్రీ తంగిరాల వీరరాఘవయ్యగారు (సేమనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ) గవర్నరుపేట 6 శెంటురోడులో గల తమ డాబాకు 'టి వి రాఘవయ్య కల్యాణ మందిరమని' నామకరణముచేసి, అందరికి వివాహములు చేసుకొనుటకు ఇచ్చుటకు మొన్న సంక్రాంతిపండుగనాడు పెద్దలు ముందు ప్రకటించిరి కావలసినవారు వారంరోజులకు ముందుగా వారి అనుమతి పొందవచ్చును

కీ॥ శే॥ చిరువోలు రాధాకృష్ణమూర్తిగారు

• మచిలీపట్నం, జనవరి 31 అవనిగడ్డ వాస్తవ్యుడు 'ఆంధ్రపత్రిక' విశేషకాంగ్రెసువాది, లోగడ చాలా పర్యాయములు జైలుకువెళ్లినట్టి శ్రీ చిరువోలు రాధాకృష్ణమూర్తిగారు మహోదరముచల్ల యీ 27 వ తేదీన స్వగ్రామములో మరణించిరని తెల్పుటకు విచారపడుచున్నాను.

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి యేలేశ్వరపు కృష్ణమూర్తిగారు శ్రీ రాధాకృష్ణమూర్తిగారి మరణమునకు విచారము వారి కుటుంబమునకు సానుభూతి వెల్లడించుచు ఒక ప్రకటన చేసిరి.

కీ॥ శే॥ శ్రీమతి దిగుమర్తి శివకాంతమ్మగారు

విజయనగరం, ఫిబ్రవరి 1 స్త్రీల చర్చామండలి కార్యదర్శిని, పట్టణ కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి దిగుమర్తి శివకాంతమ్మగారు కొద్ది అస్వస్థత విమ్మట మొన్న విశాఖపట్నం ఆస్పత్రిలో దివంగతులైరి మరణించు నప్పటికి యీమె వయస్సు 34 సం॥ లు ఈమె గాంధీజీ నిర్మాణ కార్యక్రమంలో అత్యంత శ్రద్ధతో పని చేయుచుండెడివారు. ఈమెకు భర్త, పిల్లలు గలరు.

ఇవుడు మద్రాసులో క్రౌన్, స్టార్ టాకీసులందును, తమిళనాడు ఆంధ్రదేశము లందంతటను అనేక యితర ముఖ్యకేంద్రములలోను ప్రదర్శింపబడుచున్నది.

క్వాటలాగు ఉచితము! క్వాటలాగు ఉచితము!!

రంగూన్ ఒరిజినల్ వెంకటేశ డైమండ్లు అండ్ బేబీ స్పెషల్ డైమండ్లు

కాంతికి ప్రసిద్ధమైనవి

అందరు మరాఫ్ వర్తకులవద్ద దొరకును.

ప్రొప్రయిటరు:—పి. నంబినాయుడు,
మరాఫ్ మ్యాంటు, పెద్ద బజారు - తిరుచినాపల్లి.

N B — జాబులు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయవలయును

టెండరు నోటీసు

పశువుల ఘేష సప్లయిచేయుటకు టెండరు

చెంగల్పట్టు జిల్లా, పూన్నేరి తాలూకా, కంబాకం రిజర్వు ఫారెస్టు నెం 40 కంపాలో వున్న ఎంతు ఆవులనిమిత్తము, శాల్వేజ్ ఫారమునకు 1949-50 ఆఫీషియల్ సాలుకు పశువుల మేత సప్లయి చేయుటకుగాను, 1949-వ సం॥ ఫిబ్రవరి 26-వ తేది శనివారము మధ్యాహ్నము 3 గంటలవరకు దిగువ సంతకముదారుచే సీలు చేసిన టెండర్లు తీసికొనబడును. టెండరు ఫారీళ్లు, మరకుము గల టెండరు నోటీసు, అవసరమైన వస్తువుల షెడ్యూలుతో సహా, టెండరు ఫారము, రు 1/- (ఒక రూపాయ మాత్రమే) వెల్లించి, దిగువ సంతకముదారునుండి పొందవచ్చును ఈ సామ్రు ఏ పరిస్థితులోనూ వాపసు చేయబడదు.

(Sd) P M. Thillanayagam,
District Veterinary Officer, Madras

ఉజ్జ్వలమగు ఆరోగ్యము జీవశక్తి

ముఖ్యమైన వైద్యవిమర్శనము

ఈ మధ్య జరిగిన శోధనలలో, బాక్టీరియాలు బైల్‌బీన్సు గురించి ముఖ్య విషయములను తెలిసినవి అవి సేవించినవారికి మంచి ఆరోగ్యము కలుగుటకు కనుగొనిరి

బైల్‌బీన్సు—పని విడుదలగల ద్రవ్యములు కలిగివున్నవి — ఆపాయకరమగు మలినమును శరీరమునుండి పారద్రోలునని వారు కనుగొనిరి అవి లివరును, ప్రేగులను బలముచేసి రక్తము శుభ్రపరచును శరీర నిర్మాణము సంపూర్ణమైన బైల్‌బీన్సు, అజీర్ణము, కడుపునొప్పులు పైత్య రోగము తలనొప్పులు, బ్లడ్ మలబద్ధము నివారణము. ఇతర సాధారణ వ్యాధులనుండి మిమ్మల విముక్తులజేయును.

ఈరాత్రే బైల్‌బీన్సు వేసికొనుడి ప్రారంభించండి.

మందులవర్తకులందరివద్దను దొరకును

ఏజంట్లు: దాదా అండ్ కో.,
నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు

అలెన్‌బరీస్ వారి సుప్రసిద్ధమగు ఔషధములు ఇచ్చుట గలవు—



కాని

అనియంకా లభించుటలేదు

మా కాకారవారులకు సౌకర్యమైనంత త్వరలో విరివిగా సప్లయిచేయుటకు బాగా ప్రయత్నించుచున్నాము అంతవరకు, అలెంబరీస్ ఔషధములను అవసరము అవసరమున లభించునో, అందరికి విరివిగా కొనుకునంతవరకు జాగ్రత్తగా వాడుకొనుడు

Allenburys

అలెన్‌బరీస్ పిడక్సు, లిక్విడ్ హారిలిక్సు, బైబిగా ఆహారాలు ఇప్పటికి - అనుకుడు.

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.
(ఇంగ్లండులో స్థాపింపబడినది.)
క్లయివ్ బిల్డింగ్సు, కలకత్తా.
ధర్ నూర్ బిల్డింగ్సు,
నరీపోలీసా మెహతారోడ్, బొంబాయి.

శ్రీమద్భగవద్గీత

పంచమముద్రణము! బెల్ రూ (స్యాకింగు పోస్టేజి రూ 1) సంస్కృతమూలము. శ్రీ నాగేశ్వరరావుగారు వ్రాసిన తాత్పర్యవిశేషార్థ వివరణ 400 పుటల గ్రంథము. చేయువారికి మిక్కిలి తగ్గింపు.

మేనేజరు, ఆంధ్ర
7, తంబు చెట్టి వీధి.

కడుపు నొప్పి

లోజనానంతరం మీకు కడుపునొప్పితో విలవిల లాడిపోతారాంటే మీ ఉదరంలో ప్రమాదకరమైన ఆమ్లాధిక్యత వనిచేస్తున్నదనీ తీర్చుకొని ఆహారాన్ని పులియబెట్టి వాయువు పుట్టించి నొప్పి కలిగించి ఉదరకోశపు పొరలనే చెరుపుచేస్తున్నదనీ అర్థం ఈ హంగామా అంతకూ కారణమైన ఆమ్లాధిక్యతను విమర్శించి మిదాదను సమూలంగా అరికట్టండి. మీకు కావలసినది 'బిస్మాగ్' (బైస్యురేటెడ్ మెగ్నీషియా) ఉదరకోశంలోని ఆమ్లాధిక్యతను తక్షణమే అరికట్ట గలిగిన జగత్ప్రసిద్ధమైన ఔషధం ఇది ఇంకొకమారు మీకు అశీర్ణం చేసినప్పుడు కొంచెం 'బిస్మాగ్'ను నీళ్లతో సేవించండి మూడు విముసాలలో బాధ అస్వస్థత యావత్తూ అదృశ్యమౌతుంది నేటి నుంచి మీరు ఏదేనుంటే అది, నివ్వడవలసుంటే అప్పుడు అపైన బాధగాని అస్వస్థత గాని కలుగుతుందనే భయంలేకుండా తినగలరు.

మీ కావలసినది బిస్మాగ్ కొడుగోను, నిల్లలు

BISMAG

ప్రజంట్లు

ఫీమానర్సు & కంపెనీ లిమిటెడ్,

బొంబాయి - కలకత్తా - మద్రాసు - లాహోరు

అన్ని వారిలు స్విస్‌మేడ్. పరిగా మైంచూపును గట్టిమెషినరీ మన్నికగల పొన్ని రకైన ప్రతీది 7 ఏళ్ళు గ్యారంటీ. క్రోమియం కేస్ రు. 16/ మేలిరకం రు 18/8- లేడీస్ సైజు రు 20/ రోల్డ్‌గోల్డు రు 28/- ప్లాటినేపు 5 రాళ్ళు మేలిరకము రు 22/- శ్రేష్ఠమైనది 15 రాళ్ళు రు 35/- రెక్టాంగ్యులర్ క్రైస్ట్ క్రోమియం కేస్ 7 రాళ్ళు రు. 30/ 8 రాళ్ళు రు 34/- రోల్డ్ గోల్డ్ 10 ఏళ్ళు గ్యారంటీ 7 రాళ్ళు రు 40/- మేలి రకం రు 48/- 15 రాళ్ళు రోల్డు గోల్డు రు 75/ మేలిరకం రు 80/- పోస్టేజి 14 అణాలు ఒకేసారి 3 గడియారాలకు 1 యు. ఎస్ ఏ కొంటెన్ కలము ఉచితము

ఆర్డరు అవర్చిన లివర్ వాచీలు

JUBILEE WATCH CO (A. 29, Post Box No 12213, Calcutta 5

అంతరధినివేశ ఒడంబడిక

అధినివేశ శాసనసభలో ప్రశ్నలు

మంత్రి గోపాలస్వామిఅయ్యంగార్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 భారత అధినివేశ శాసనసభలో నేడు ఇండియా-పాకిస్థానుల ఒడంబడిక, శరణార్థులసమస్య, భారతదేశములోని ఫ్రెంచి వలస భూభాగముల భవిష్యత్తు, చైనా అంతర్యుద్ధము, ఇండోనీసియా సమస్య, ఆజాద్ కాశ్మీర్ సేనలరద్దు, ఉపసంహారము పరమాణుశక్తి అభివృద్ధి మొదలైన అనేక విషయములపై ప్రధాన ప్రశ్నలు వేయబడినవి

ఆజాద్ కాశ్మీర్ సేనల రద్దు, ఉపసంహారము సమస్యపై ఆర్ కే షణ్ముఖశెట్టిగారు వేసిన ప్రశ్నకు సమాధాన మిచ్చుచు ప్రధానామాత్యుడు నెహ్రూ ఇట్లు చెప్పెను "ఆగస్టు 20-వ తేదీన నేను వ్రాసినలేఖ, తర్వాత వెలువడిన రెండు వివరణీకరణ ప్రకటనలు 8 ఇవే కాశ్మీర్ మధ్యవర్తి సంఘము చేసిన తీర్మానమును, జనవాక్యనిర్ధారణ ప్రతిపాదనలను భారత ప్రభుత్వము ఆమోదించుటకు ప్రాతిపదికలు ఈ విషయము కాశ్మీర్ మధ్యవర్తి సంఘమునకు తెలుసును

మధ్యవర్తి సంఘము ఇక కొన్నిరోజుల లోనే న్యూఢిల్లీకి రానున్నది కమిషన్ పక్షులతో ముచ్చటించిన పిమ్మట శాసనసభలో కాశ్మీర్ సమస్యపై మరొక ప్రకటన చేయవలెనని ఆశించుచున్నాను"

అంతరదినివేశ ఒడంబడిక

ఢిల్లీలో గత డిసెంబరుమాసంలో జరిగిన అంతరధినివేశ ఒడంబడికలోని అంశములు అమలుజరుగకపోతే తీసుకోవలసిన చర్య లేమిటి? అని సిద్ధ్వాగారడిగిన ప్రశ్నకు సమాధానంగా గోపాలస్వామి అయ్యంగారు ఇట్లా అన్నారు

"తూర్పుగా చర్చలు జరిగినమీదటే ఉభయపక్ష ప్రతినిధులు ఒడంబడికపై సంతకములు పెట్టిరి ఉభయప్రభుత్వములు వానిని అమలులో పెట్టేటందు కే అంశాలు ప్రయోగింపవలెననే నిబంధన ఏమీలేదు కాని అంశములు ఉల్లంఘింపబడినప్పుడు, అసలే అమలుజరుగనప్పుడు, అమలుజరుగుటలో ఏమైనా వాస్తవిక కష్టములు వచ్చినప్పుడు, వానిని మాసవారీగా ఒకసెల ఢిల్లీలోను మరొకసెల కరాచీలోను మంత్రిస్థాయిలో సమావేశములు జరిపి, చర్చించవలసిన ఒక ప్రత్యేక నిబంధనమాత్ర మున్నది

ప్రశ్న ప్రధాన వివాదములన్నీ పరిష్కరింపబడినవా?

జవాబు: లేదు చాల సమస్యలింకా అట్లే యున్నవి

ప్రశ్న ఈ విషయములలో ప్రభుత్వమునకు సలహా ఇచ్చుటకై శాసనసభలో నుండి యొక స్థాయీసంఘమును ప్రభుత్వము నిర్మింప నెంచుచున్నదా?

జవాబు అట్టి అవసరములేదని ప్రభుత్వము భావించుచున్నది

ప్రశ్న అంతరధినివేశ ఒడంబడిక తూర్పు బెంగాల్ రక్షణార్థులపై ఏమైనా పనిచేసినదా?

జవాబు తూర్పు బెంగాల్ రక్షణార్థులు తమను ఇండియాకు మరలిపోవుచున్నట్లు కన్పించుచుండియున్నది

ప్రశ్న వ్యాపారసాయక అస్తిపై ఒడంబడిక జరుగలేదేమి?

జవాబు ముందు జరుగబోయే సమావేశములలో ఆసంగతి చర్చింపబడును

"పన్నులేకవేసి ఇండియానుండి పాకిస్థాన్‌కు వెళ్ళినవారిని అరెస్టుచేయకుండా వదలివేయు విషయమును భారతప్రభుత్వం ఇంకా ఆలోచించలేదనీ, ఒడంబడికపై జనవరి 15 వ సంతకాలు జరిగిన తర్వాత పాకిస్థాన్ ప్రభుత్వం "పన్నుల బాకీ ఏమీ లేదని నిరూపణపత్రం చూపించితేగాని ఎవ్వరూ పాకిస్థాన్‌నుండి బయటికి పోరాదని ప్రకటించిన సంగతి భారత ప్రభుత్వానికి తెలుసునని, ఈ విషయమై పాకిస్థాన్‌తో భారతప్రభుత్వం ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుచున్నదని గోపాలస్వామి అయ్యంగార్ అన్నారు

తిరుమలరావు —పాకిస్థాన్ ముస్లింలు ఇండియాకు వచ్చినంత నిబ్బరంగా భారత హిందువులు పాకిస్థాన్‌కు పోగలరా?

జవాబు - అది వారి మనస్సులకే తెలియదగిన విషయం

మహబీర్ త్యాగి - వదలివేయబడినఆస్తులను పరస్పరం మార్చుకొనే అధికారం ఆయా ఆస్తిదారులకే ఇవ్వబడినదా? లేక ప్రభుత్వమే ఆపని చేయునా?

జవాబు - పట్టణాలలోని ఆస్తిని ఆస్తిదారులు తమ తరతమే మార్చుకోవచ్చును, లేక అమ్ముకోవచ్చునని అనుమతింపబడినది

రక్షణార్థుల సమస్య

పశ్చిమ పాకిస్థాన్‌నుండి వచ్చివేసిన రక్షణార్థుల సంఖ్య 55 లక్షలనీ, తూర్పు పాకిస్థాన్‌నుండి వచ్చినవారిసంఖ్య సరిగా తెలియదు కాని 15 లక్షలు ఉండవచ్చునని రక్షణార్థిశాఖ స్టేట్ మంత్రి మోహన్‌లాల్ సక్సేనా విశ్వనాథదాసుగారి ప్రశ్నకు సమాధాన మిచ్చెను

సింధునుండి 12 లక్షలు, బలూచిస్థాన్ 10 వేలు, పశ్చిమపంజాబు, సరిహద్దు రాష్ట్రాలనుండి 41 లక్షలు, తూర్పుబెంగాల్‌నుండి 18 లక్షలు, బహవల్పూర్‌నుండి 2 లక్షల 88 వేలు రక్షణార్థులు ఇండియాకు వచ్చిరని శక్సేనా చెప్పెను

తూర్పుపడమర పాకిస్థాన్ రక్షణార్థులను తిరిగి వెళ్లిపొమ్మని చెప్పి ప్రభుత్వ మేమైనా ప్రయత్నములు చేసినదాయని ఒకరడుగగా ప్రధాని పండిట్ నెహ్రూ కలుగజేసికొని, తూర్పు పాకిస్థాన్‌కు సంబంధించినంతవరకు రక్షణార్థులతో వెనుకకు పొమ్మనే ప్రభుత్వం చెప్పుచున్నదనీ, తమ రక్షణార్థులను స్వీకరించెదమని తూర్పు పాకిస్థాన్ ప్రభుత్వముకూడ చెప్పుచున్నదనీ అన్నారు అయితే పశ్చిమ పాకిస్థాన్ రక్షణార్థులు బహుళసంఖ్యాకులగుటవే వారిని వెనుకకు పంపించుట చాల కష్టసాధ్యమనీ, కనుక అది జరుగకపోవచ్చుననీకూడా పండిట్ నెహ్రూ చెప్పెను

ఫ్రెంచి భూభాగాలు

ఏనాటికైనా భారత దేశంలో చేరకతప్పదు

ప్రధానమంత్రి నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 అనుకోని కొన్ని కొత్తసంఘటనలు సంభవించి, పరిస్థితి ఖర్తిగా మారిపోవుటచేత, భారతదేశంలోని ఫ్రెంచిభూభాగములలో, 'జనవాక్య నిర్ధారణ' విషయం, మొదటినుంచీ మళ్లీ కొత్తగా ఆలోచించవలసినదే జనవాక్య నిర్ధారణను తప్పించుకోవలెనని మన ఉద్దేశ్యంగాదు కాని ఈసమస్యా (జనవాక్యనిర్ధారణ) ఫ్రెంచిప్రభుత్వం మళ్ళీ మొదటినుంచీ సమగ్రంగా యిప్పుడు పరిశీలించవలెనని మన అభిప్రాయం" అని భారతప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, నేడు అధినివేశ శాసనసభలో ఫ్రెంచిభూభాగముల విషయమై హెచ్చి కామత్ అడిగిన ప్రశ్నకు సమాధానముగా ప్రకటించెను భారతదేశంలో ఫ్రెంచిభూభాగముల భవిష్యత్తుపై, పండిట్ నెహ్రూతో చర్చించితిని, సంతృప్తికరమైన నిర్ణయమునకు రాగలిగితిమని, ఫ్రెంచి విదేశాంగమంత్రి చేసిన ప్రకటనను, సిద్ధ్వా, పండిట్ నెహ్రూ దృష్టికి తేగా, ఫ్రెంచి విదేశాంగమంత్రి ప్రకటనను తాను చూడలేదని నెహ్రూ జవాబిచ్చెను

'కాని తాను పారిస్‌లో ఉన్నప్పుడు ఫ్రెంచి భూభాగముల సమస్యను గురించి మామూలుగా చర్చించితినని, ఆ సమయంలోనే ఫ్రెంచి భూభాగములలో మునిసిపల్ ఎన్నికలు జరిగినవని, పండిట్ నెహ్రూ తెలిపెను

"భారతప్రభుత్వం నియోగించునట్టి, పరిశీలకులను, మునిసిపల్ ఎన్నికల సందర్భమున ఫ్రెంచి భూభాగములకు రానీయవలసినదిగా ఫ్రెంచి విదేశాంగమంత్రిని అడిగియుంటిని ఈ విషయంలో తనకేమీ అభ్యంతరములేదని, అయినా తన మంత్రిమండలితో సమాలోచించి చెప్పెదనని ఫ్రెంచి విదేశాంగమంత్రితో అనెను పిమ్మట, భారత పరిశీలకులను ఎన్నికల సందర్భము లో రానిచ్చుటలో కొన్ని యిబ్బందులున్నవని, అందుచేత, ఆ సూచనకు ఫ్రెంచి ప్రభుత్వం అంగీకరించలేకుండెనని, ఆయన చెప్పెను ఆచార్యరంగా అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకముగా సమాధానమొసంగుమా మునిసిపల్ ఎన్నికల విషయమై పూర్తి నివేదికను, భారత ప్రభుత్వమునకు అందచేసెదమని ఇక్కడి ఫ్రెంచి రాయబారి వర్గము వాగ్దానము చేసెనని పండిట్‌జీ చెప్పెను

భారతదేశమ్లోని విదేశ భూభాగముల భవిష్యత్తుమగురించి జయపుర కాంగ్రెస్ మహాసభలో ఆమోదింపబడిన తీర్మానములను ప్రభుత్వం గమనించినదా? అని అడుగగా, జైపూర్ మహాసభలో కాంగ్రెస్ నిర్దేశించిన విధానములతో ప్రభుత్వం పూర్తిగా ఏకీభవించుచున్నది;

"సైద్ధాంతికముగా, రాజకీయముగా, ఆర్థికముగా, రక్షణ దృష్ట్యా, విదేశ భూభాగములు భారతీయూనియన్‌తో చేరిపోవుట సహజముగా జరుగవలసిఉన్నది ఈ పరివర్తన శాంతియుతముగా జరుగుటకు భారత ప్రభుత్వం కాయశక్తులా కృషి చేయుచున్నది అని పండిట్ నెహ్రూ చెప్పెను

"ఫ్రెంచి భూభాగములలో యింతక్రితం జరిగిన మునిసిపల్ ఎన్నికలు, వాటి భవిష్యత్తును ఎంతో తేల్చునట్టివిగా భావింపబడవు వీటి భవిష్యత్తు విషయమై పునః సంప్రతింపులు జరుగవలసి యున్నదని సిద్ధ్వా ప్రశ్నకు పండిట్ నెహ్రూ సమాధానమిచ్చెను

ఫ్రెంచి ఇండియాలో ఎన్నికలు

పండిత హృదయనాథ కుంజ్రూగారు - ఫ్రెంచి ఇండియాలోని వివిధ ప్రాంతములందు ఇటీవల జరిగిన ఎన్నికలు అంత్య నిర్ణయములుగానే పరిగణింపబడవలెనా? లేదా ఫ్రెంచియిండియాలోని అన్ని పార్టీలవారిని ఇండియా గవర్నమెంటు పన్నూ సంతృప్తికరముగా తిరిగి ఎన్నికలను జరిపించుటకు ఫ్రెంచి ప్రభుత్వము తగు చర్యలను అమలు జరుపగలదని ఆశించవచ్చునా?

డా॥ కేస్కారుగారి జవాబు - ఫ్రెంచి యిండియాలో జరిగిన ఎన్నికలు ప్రశాంత పద్ధతులవనుసరించి జరుగలేదనియు, ఇండియా ప్రభుత్వముయొక్కయు ఫ్రెంచి ప్రభుత్వముయొక్కయు పరస్పర స్నేహ సహకారములతో జరుగలేదనియు ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధులతో మాట్లాడినప్పుడు వారికరుకపరచితిమి విదేశీయులు పరిపాలనక్రింద అనేక సంవత్సరాలనుంచి పడియుండుటవల్ల ఫ్రెంచి యిండియాలో ఏర్పడియున్న పరిపాలన సంస్థలన్నియు ప్రస్తుతము యిరుగుపొరుగునఉన్న భారత ప్రభుత్వ సంస్థలకు విరుద్ధమైనవి కనుక ఫ్రెంచి యిండియా ప్రాంతంలోని ప్రజలు తమకు ప్రక్కనున్న భారతయూనియను ప్రభుత్వ ప్రాంతముల పరిపాలనాపద్ధతితో పొత్తు కలిసియుండుటకు అసాధ్యమగుచున్నది పరస్పరముగా ప్రజలు సమన్వయముపొంది సహకరింపగల్గుటకు ఇంకా కొంతకాలము పట్టును ఫ్రెంచియిండియా ప్రాంతము వెంటనే భారత యూనియనుప్రభుత్వ ప్రాంతములో చేరవలెనని శాసింపకోరుటలేదు కాని, ఉభయప్రాంతముల పరిపాలనలోను ఒక సమష్టి వ్యవహారధోరణిని అవలంబించుట అవసరము ఆ విషయమై ఉభయ ప్రభుత్వములును ఒక ఒడంబడిక వ్రాసికొని ఒడంబడిక ననుసరించుట అవసరము అంతేగాక, ఫ్రెంచియిండియా ప్రాంత ప్రజలతో సంప్రతించి వారి కోరికల కనుగుణముగా వ్యవహరించవలెను పండిట్ నెహ్రూగారు - జయపూరు కాంగ్రెసులో చేయబడిన తీర్మానము భారతదేశంలోను ఇతరదేశాలలోని బాగా పెల్లడియైనది కనుక, ఆ తీర్మానమును గమనించవలసినదని ఫ్రెంచి ప్రభుత్వమును పోర్చుగీసు ప్రభుత్వమును ఇండియా గవర్నమెంటువారు కోరవలసిన అగత్యం కన్పించలేదు

ఎన్నికలు - జనాభా లెక్కల అవసరం

అధినివేశ శాసనసభలో అనధికార తీర్మానం

వోటర్ల జాబితా సవ్యంగా ఉండగలదని పటేల్ హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3 ప్రశ్నోత్తరముల అనంతరం నేడు అధినివేశ శాసనసభలో రోహిణీ కుమారచౌదరీగారు అస్సాం, పశ్చిమ బెంగాల్, తూర్పు పంజాబులలో కొత్త జనాభాలెక్కలు తయారు చేయించుట అవసరమని ప్రతిపాదించిన అనధికార తీర్మానము చర్చకు వచ్చెను నూతన రాజ్యాంగము క్రింద ఎన్నికలకు నియోజకస్థానముల నిర్ణయమునకు వీలుగా యీలెక్కలు అవసరమని రిని యోజకస్థానముల విభజనమ సాధారణ, ప్రత్యేక నియోజకవర్గముల ఏర్పాటు న్యాయమైన పద్ధతిలో వివరములన్నిటిని ఆధారముగ పెట్టుకొనే జరుపుటకు భారత ప్రభుత్వము అర్హత చెందుచున్నదని భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయిపటేల్‌గారు సమాధాన మిచ్చిన మీదట చౌదరిగారు తమ తీర్మానమును ఉపసంహరించుకొనిరి

సాధారణ ఎన్నికలకు అవసరమైన వోటర్ల జాబితాలను తయారుచేయవలసిన దని అడివరకే రాష్ట్ర ప్రభుత్వములకు హెచ్చరికలు జరిగెననియు, కొన్నిరాష్ట్రములలో జాబితాలు తయారై యున్నవనియు, ఈపని సాగించుటలో గల కనిష్ఠరములను పరిశీలించ గలెనుగాని స్థిరపడి వివిధ నిర్ణయములకు రారాదనియు ఉపప్రధాని చెప్పెను

పూర్తిఅయిన పట్టికలనుబట్టి ఈనాటి నియోజనల సంఖ్య 1941 లో లెక్కించబడిన జనాభాలో దాదాపు సగమున్నట్లు ప్రభుత్వమువారు గమనించిరి ఈ లెక్క ప్రకారము మొత్తము జనాభాలో ఏయే జాతులవారు ఎన్నిపాళ్లున్నారో గుణించవచ్చును, లేదా వోటర్ల జాబితాలలోని పాళ్లనుబట్టి ప్రత్యేక వర్గములకు ప్రత్యేక స్థానముల ఏర్పాటు చేయవచ్చును.

ఇంకను అనేక మార్గములున్నవి ఈ రాష్ట్రములలో జనాభాలెక్కలు తీసికొనవలెనని ఈ తీర్మానములోగల సూచన అట్టి మార్గములలో ఒకటి, అయితే జనాభాలెక్కలు తీసికొనుటకు, ఎన్యూమరేటర్లను నియమించుటకు సంవత్సరము పైచిల్లర కాలము పట్టునని ప్రభుత్వమువారి అంచనా

ఈ మూడు రాష్ట్రముల ప్రభుత్వములును జేకవిధ జనవలన ఏర్పడిన సమస్యలను పరిష్కరించుటలో నిమగ్నములై యున్నవి ఇప్పుడు వీరిని జనాభాలెక్కలు చూడమన్నచో వారిపని పూర్తి చేయుపరికి 1951 రానే రావచ్చును అప్పటికి కొత్త జనాభాలెక్కలు తీసికొనతరుణము రానేవచ్చును ఇందువలన పని స్వగుణితమగును కనుక సభవారు జనాభాలెక్కలు కట్టు సూచనను తోసివేయవలెను ఇంకను, "నగూనా" పద్ధతి ఒకటి యున్నది కాని ఈ పద్ధతికూడా సమ్మతమైనది కాదు గ్రామములను బట్టి కూడ వివిధవర్గముల పాళ్లు అంచనా కట్టవచ్చును ప్రతి జిల్లాలోనూ, తహశీలులోనూ గల గ్రామముల వివరములు సంపాదించమని రాష్ట్ర ప్రభుత్వములను కేంద్ర ప్రభుత్వము కోరి యున్నది ఇదికూడా "నగూనా" పద్ధతిలోనే చేరును ఇవే వియు సరిఅయిన పద్ధతులు కావు వోటర్ల జాబితాలపై ఆధారపడుటే ఉత్తమ మార్గము లేమను కాగ్దులపై ఆధారపడుట కూడ క్రమమైనది కాదు అందులోనూ లోపములు కలవు అన్ని పద్ధతులను విచారించి అవధరపైన పద్ధతిని అవలంబించుటకు తాను సంసిద్ధుడై యున్నట్లు పటేలు చెప్పెను

తన తీర్మానమును ప్రతిపాదించునపుడు రోహిణీకుమార చౌధరీ ఇట్లు చెప్పెను "సాధారణ ఎన్నికలు జరుగుటకు పూర్వము, విభజింపబడిన రాష్ట్రములలోని వివిధవర్గముల జనసంఖ్యలు తెలిసికొనవలసినదిగా ప్రభుత్వమునకు సలహా ఇవ్వగలవని రాజ్యాంగపరిషత్తులో డా॥ అంబేద్కరు మాట ఇచ్చెను ఇప్పటి తీర్మానములో అసాముకూడ విభజింపబడిన రాష్ట్రములపంట చేర్చబడుచున్నది నేను సూచించు జనాభాలెక్కలు తెలిసికొనుటకు విశేష శాలము పట్టదు ఇతర వివరములు అవసరములేదు. వివిధజాతుల జనసంఖ్యలు మాత్రము తెలిసిన చాలును అసాము పరిస్థితిని ఏమరలాదు. 1941 లో తీసికొనబడిన అసాము జనాభాలెక్కలు అసంతృప్తికరముగా నుండెను అదియేకాక, విభజనానంతరము ఇటీవల తూర్పు బెంగాలునుండి అసంఖ్యాకులైన కొందరు అసాములో చేరిరి"

ఢిల్లీలోకూడా అనేకమంది శరణార్థులు చేరినసంగతి ఉపప్రధాని గుర్తించవలెనని దేశబంధు గుప్తా చెప్పెను పంజాబు, బెంగాలు శరణార్థులు కన్నట్లుగా, సింధునుంచి వచ్చిన నాలుగున్నర లక్షల సింధీలకు నివాసస్థానము లేదనునది గుర్తించవలెనని సిద్ధ్వా సూచించెను ఉపప్రధాని సిద్ధ్వా సూచనకు తన హృదయపూర్వక అనుభూతి తెలుపుచు, ఇప్పుడు ఇండియాలో సింధు రాష్ట్రము లేదని చెప్పుగా సభికులు నవ్విరి

చౌధరి తన తీర్మానము ఉపసంహరించుకొనెను

ఆంధ్రరాష్ట్ర అర్థిక కాంగ్రెస్ కార్యకర్తల సమావేశము ఫిబ్రవరి 5-వ విజయవాడ రామమోహన గ్రంథాలయమునందు జరుగును

బిర్లా బ్రదర్స్

న్యూఢిల్లీ, ఢిల్లీ

BB

పెయిడప్ కేపిటల్ రు 2,01,37,175

రిసర్వ ఫండ్ రు 40,00,000

ఖాతాలు ప్రైవేటుగా అప్పీసులు పేళ్లమీదుగా

అన్ని విధములైన బేంకు వ్యవహారములు ఎర్రపరిచి జరుగును

IAS

బెంగాల్ నాగపూర్ రైల్వే

1949-వ సంవత్సరము ఫిబ్రవరి 1-వ తేదినుండి ముఖ్యమైన త్రూ లైయినులయొక్క క్లాసు II లో పరిమితమైన పడక వసతులు.

1949-వ సంవత్సరము ఫిబ్రవరి 1-వ తేదినుండి, దిగువ తెలిపినప్రకారము ముఖ్యమైన త్రూ లైయినులయొక్క క్లాసు II ప్రయాణీకులకు పరిమితమైన పడక వసతులు ఏర్పాటుచేయబడును 1949-వ సం॥ జనవరి 1-వ తేదినుండి, మూడు తరగతులు జనరల్ I, II, III క్లాసులు ప్రవేశపెట్టబడినప్పుడు, దూరప్రయాణపు ప్రయాణీకులకు ప్రత్యేకముగా కేటాయించిన ప్రత్యేకపెట్టెలకుతోడుగా పైన తెలిపినవసతి ఏర్పాటుచేయబడును

అప్ బాంబే మెయిల్

(a) బొంబాయి పోవు ప్రయాణీకులకు 1 పెట్టె,

(b) నాగపూరు పోవు ప్రయాణీకులకు హౌరా - నాగపూర్ కోచిలో 1 పెట్టె

డౌన్ బాంబే మెయిల్

హౌరా పోవు ప్రయాణీకులకు నాగపూర్ - హౌరా కోచిలో 1 పెట్టె

అప్ పూరి ఎక్స్‌ప్రెస్

(a) పూరికి పోవు ప్రయాణీకులకు 1 పెట్టె

(b) కటక్ పోవు ప్రయాణీకులకు హౌరా-కటక్ కోచిలో 1 పెట్టె

డౌన్ పూరి ఎక్స్‌ప్రెస్

(a) హౌరా పోవు ప్రయాణీకులకు 1 పెట్టె

(b) హౌరా పోవు ప్రయాణీకులకు కటక్-హౌరా కోచిలో 1 పెట్టె

అప్ మద్రాసు మెయిల్

(a) మద్రాసు పోవు ప్రయాణీకులకు 1 పెట్టె,

(b) బరంపురం, వాల్తేరు పోవు ప్రయాణీకులకు హౌరా-బరంపురం, హౌరా-వాల్తేరు కోచిలో 1 పెట్టె

(c) వాల్తేరు పోవు ప్రయాణీకులకు కటక్-వాల్తేరు కోచిలో 1 పెట్టె

డౌన్ మద్రాసు మెయిల్

(a) వాల్తేరు, బరంపురం నుండి హౌరా పోవు ప్రయాణీకులకు వాల్తేరు - హౌరా, బరంపురం - హౌరా కోచిలలో 1 పెట్టె

(b) కటక్ పోవు ప్రయాణీకులకు వాల్తేరు - కటక్ కోచిలో 1 పెట్టె

అప్ హజారిబాగ్-రాంచి ప్యా॥

రాంచి పోవు ప్రయాణీకులకు హౌరా-మురి కోచిలో 1 పెట్టె

డౌన్ హజారిబాగ్-రాంచి ప్యా॥

(a) రాంచినుండి హౌరా పోవు ప్రయాణీకులకు మురి - హౌరా కోచిలో 1 పెట్టె,

(b) హౌరా పోవు ప్రయాణీకులకు కాతా-హౌరా కోచిలో 1 పెట్టె

14 అప్ నాగపూరు ప్యాసెంజరు

కాతానగర్ పోవు ప్రయాణీకులకు—హౌరా - కాతానగర్ కోచిలో 1 పెట్టె

పడక వసతుల రిజర్వేషన్

(a) మెయిల్ బండ్లలో గాని ఎక్స్‌ప్రెస్ బండ్లలో గాని అనగా అప్ అండ్ డౌన్ బాంబే అండ్ మద్రాసు మెయిల్ త్రూ లైయినులలోను అప్ అండ్ డౌన్ పూరి ఎక్స్‌ప్రెస్ త్రూ లైయినులలోను, క్లాసు II లో పడక వసతికిగాను రాత్రి అంతకు గాని రాత్రిలో కొంతభాగమునకు గాని పడకకు రు 10/-ల వంతున సర్చార్జి వసూలుచేయబడును

(b) అప్ అండ్ డౌన్ హజారిబాగ్ - రాంచి ప్యాసెంజరు త్రూ లైయినులలోను 14 అప్ నాగపూర్ ప్యాసెంజరు (కాతానగరుకు మాత్రమే ప్రయాణముచేయు ప్రయాణీకులకు) లోను క్లాసు II లో పడక వసతికిగాను రాత్రి అంతకు గాని రాత్రిలో కొంతభాగమునకు గాని పడకకు రు 10/-ల వంతున సర్చార్జి వసూలుచేయబడును

(c) ప్రతి సందర్భములోను పడక 1-కి రు 0-8-0 రిజర్వేషన్ చార్జికూడ వసూలు చేయబడును పగటివేళలలో అనగా ఉదయము 6-30 గంటలనుండి రాత్రి 8 గంటలవరకు పడకలను యితర ప్రయాణీకులు స్వాధీనపరుచుకొనుట కెట్టి ఆటంకము ఉండనూడదను విషయము తెలిసికొనవలసియున్నది.

(d) పడకలకు టిక్కెట్లను హౌరానుండి ఒయలుదేరు త్రూ లైయినులకు ఎస్ప్లనేడ్ బుకింగు ఆఫీసులోను, కటక్ - వాల్తేరు కోచి విషయములో, మద్రాసు త్రూ లైయినులకు కటక్‌వద్దను, డౌన్ ప్రయాణమునకు ఆ యా బయలుదేరు స్టేషనులవద్దను రెండురోజుల ముందుగా కొనుక్కొనవలెను.

కోటు పైన తెలిపిన గమ్యస్థానపు స్టేషనులకు పోవు ప్రయాణీకులకు మొదట ప్రాధాన్యమొసంగబడును అయినప్పటికీనీ, తావున్నయెడల, ఇతర స్టేషనులకు పోవు ప్రయాణీకులకు రిజర్వేషన్ యివ్వబడును ఇందుకుగాను, ప్రయాణము చేయదలచినవారు, హౌరానుండి బయలుదేరు త్రూ లైయినులకు హౌరాలోని త్రూ లైయిన్ యిన్‌స్పెక్టరును కలుసుకొనవలసినదిగా కోరబడుచున్నారు. అతడు అవసరమైన చార్జీలను వసూలుచేసి రిజర్వేషన్ యేర్పాటు చేయును దిగువ ప్రయాణములకు వాల్తేరు, బరంపురం, పూరి, కటక్, కాతానగర్, నాగపూర్, గంచి స్టేషను మాస్టర్లను కలుసుకొని, వారిద్వారా రిజర్వేషన్ యేర్పాటుచేయించుకొనవలెను మధ్య స్టేషనులలో ఎక్కు ప్రయాణీకులు తావున్నచో ఈ పడక వసతులు వుపయోగించుకొనవలసినయెడల, ఆయా త్రూ లైయినుల కండక్టరునుగాని త్రూ లైయిన్ గార్డులనుగాని కలుసుకొనవలెను అవసరమైన చార్జీలువసూలుచేసి, మూపెట్టెలలో ఖాళీగా పడకవసతులున్నయెడల వాటిని యిచ్చుటకు వారికి అధికారమొసంగబడినది.

31 1-1949 ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజరు.

మలేరియా, ఇన్ఫ్లూయంజా, తదితర జ్వరము లన్నిటికిని

బాట్లివాలా ఏగ్ మిక్‌శ్చర్

మరియు మాత్రలు

వాడుడు ఐ ఎం ఎస్ డాక్టర్లచే సిఫార్సుచేయబడినది కెమిస్టులవద్దను, నరుసులదుకాణములలోను దొరకును హోల్ సెల్లింగ్ ఏజంట్లు

P M PATNI & CO PRINCESS STREET, BOMBAY 5.

Tel Add, Licature.





మద్రాసు స్టాకిస్టులు - ఎం పి దలాల్ 100 నైనియప్పనాయక్ వీధి. జి టి మద్రాసు కార్ అండ్ కో, 2 తంబుచెట్టివీధి, మద్రాసు 1.

వృద్ధాప్యము యొక్క మాంద్యతను పోగొట్టుకొనుటకు

"ఓపోటోన్"

వాడండి ఇది బలమును తిరిగి చేకూర్చి, నరముల బలహీనతను పోగొట్టు బలప్రవర్ధ కౌషధము

దీనియందు

తగిన పాళ్లలో ప్రధానమైన గ్రంథి ద్రవ్యసారములు చేరియున్నవి. వెంటనే గుణ మొసంగును

బెంగాల్ కెమికల్

కలకత్తా బొంబాయి

ఏజంట్లు ఎక్ జేకాయ్‌గాంజర్ & కంపెనీ, 41, బందరువీధి, మద్రాసు

ed, Printed & Published by S Sambhu Prasad at the ndhra Patrika Preas, No 7, Thambu Chetty Street, G T Mad s